ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం
వార్త
శుక్రవారం 23, జూన్ 2023 16 పేజీలు



# భట్టి విక్రమార్కను పరామర్శించిన పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి


2లో...

కేతేపల్లి, జూన్22, ప్రభాతవార్త: పీపుల్స్ మార్చ్ పాదయాత్రలో సిఎల్పీ నేత భట్టి విక్రమార్క అస్వస్థకు గురి కావడంతో తాత్కాలిక విరామాన్ని ప్రకటించారు. కాగా ఇవాళ భట్టితో మాజీ ఎంపి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి పాదయాత్ర శిబిరంలో భేటి అయ్యారు. ఈ సందర్భంగా భట్టి విక్రమార్క ఆరోగ్య పరిస్థితిని పొంగులేటి

# జయ్‌కే.. జై

## ఖమ్మం పార్లమెంట్ అభ్యర్థిగా తాళ్లూరి జయ్?

### పరిశీలిస్తున్న బీఆర్ఎస్ అధిష్టానం
### వ్యూహాత్మకంగా వ్యవహరిస్తున్న బీఆర్ఎస్
### ఉమ్మడి ఖమ్మం జిల్లాపై ప్రభావం ఉండేలా అడుగులు

అగ్రరాజ్యం అమెరికాలో ప్రవాసాంధ్రులకు సంబంధించిన ప్రముఖ సంఘం తెలుగు అసోసియేషన్ ఆఫ్ నార్త్ అమెరికా(తానా) అధ్యక్షుడిగా పనిచేసిన తాళ్లూరి జయ్ శేఖర్ రాజకీయ ఆరంగేట్రం చేయబోతున్నారు. భద్రాచలంకు చెందిన జయ్ తానా అధ్యక్షుడి వరకు ఎదిగి ఉమ్మడి ఖమ్మం జిల్లాలో తాళ్లూరి పంచాక్షరయ్య చారిటబుల్ ట్రస్ట్ ద్వారా అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న విషయం విధితమే. శరవేగంగా మారుతున్న రాజకీయ పరిణామాల నేపథ్యంలో జయ్‌ను ఇప్పటి నుండే రాజకీయాల్లో క్రియాశీలకం చేయడం ద్వారా అసెంబ్లీ ఎన్నికల్లోనూ ఆయన సేవలను వినియోగించుకునే యోచనలో ఉన్న బీఆర్ఎస్ అధిష్టానం అతనిని ఖమ్మం బీఆర్ఎస్ పార్లమెంట్ అభ్యర్థిగా నియమించడానికి సన్నద్ధమవుతున్నట్లు సమాచారం. పలు స్వచ్ఛంద సంస్థల సేవా కార్యక్రమాల్లో జయ్ పాత్ర పెరుగుతుండడం కూడా ఇందుకు ఊతమిస్తున్నాయి. ప్రభాతవార్త ప్రతినిధి, ఖమ్మం








# అమర వీరులకు.. జోహార్లు

## ఘనంగా అమర వీరుల సంస్మరణ దినోత్సవం
## నివాళ్లర్పించిన మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ ఎమ్మెల్సీతాతా మధుసూదన్

ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త: రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్‌తో కలిసి ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో అమర వీరుల సంస్మరణ దినోత్సవం కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్సీ తాతా మధుసూదన్ కౌన్సిల్ హాల్ నందు జరిగిన స్మారక సభలో వారు మాట్లాడారు. ఈ సందర్భంగా అమరుల ఆత్మకు శాంతి చేకూరాలని కోరుతూ రెండు నిమిషాల పాటు మౌనం పాటించారు. అలాగే జిల్లా కేంద్రంలో వివిధ ప్రాంతాల్లో జరిగిన కార్యక్రమాల్లో మంత్రి పాల్గొన్నారు.




2లో...

తెలంగాణ రాష్ట్రం సాధించిన ప్రగతిని, అభివృద్ధిని ప్రజా సంక్షేమ పాలన అందిస్తున్న ముఖ్యమంత్రి కేసీఆర్ ఔన్నన్యత్యాన్ని ప్రజలందరికీ చాటి చెప్పే బాధ్యత ప్రతి ప్రజా ప్రతినిధిపై ఉందని మంత్రి తెలియజేశారు. జడ్పి హాల్ నందు జెడ్పి చైర్మన్ కమల్‌రాజ్, జిల్లా కలెక్టర్ పి.వి.గౌతమ్, ఇరత ప్రభుత్వ అధికారులతో కలిసి అమర వీరుల సంస్మరణ దినోత్సవంలో పాల్గొని అమరవీరులకు ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది. అనంతరం జడ్పి హాల్ నందు జరిగిన స్మారక సభలో వారు అధికారులను, అమరవీరుల కుటుంబ సభ్యులను ఉద్దేశించి మాట్లాడుతూ.. ఈ సందర్భంగా అమరుల ఆత్మకు శాంతి చేకూరాలని కోరుతూ మౌనం పాటించారు.


2లో...

# క్రీడలు ఐక్యతను చాటుతాయి

## జిల్లా కలెక్టర్ వీపి.గౌతమ్
## ఒలింపిక్ డే రన్‌కు విశేష స్పందన

ఖమ్మం, జూన్ 22, ప్రభాతవార్త: క్రీడలు ఐక్యతను చాటుతాయని జిల్లా కలెక్టర్ వీపి.గౌతమ్ అన్నారు. గురువారం జిల్లా ఒలింపిక్ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన ఒలింపిక్ డే రన్‌ను కలెక్టర్ వి.పి గౌతమ్

# ఉత్సవాల పేరుతో పార్టీ ప్రచార కార్యక్రమాలు

-వేల కోట్ల ప్రజా ధనం వృథా
-మాజీ పార్లమెంటు సభ్యులు వి.హనుమంత్‌రావు


9లో...

## అమర వీరులకు..జోహార్లు

(మొదటి పేజీ తరువాయి..)

అమరవీరుల చేసిన త్యాగాలు చిరస్థాయిగా నిలిచిపోతాయని, వారు చేసిన త్యాగాన్ని తెలంగాణ ప్రజలు ఎప్పటికి మరిచిపోరాదని తెలిపారు. జడ్పీ చైర్మన్ కమల్‌రాజ్, జిల్లా కలెక్టర్ వి.వి.గౌతమ్, పోలీస్ కమిషనర్ విష్ణు ఎస్. వారియర్, ఇతర అధికారులతో కలిసి అమరవీరుల కుటుంబ సభ్యులను వారు ఘనంగా సత్కరించడమైనది. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ స్నేహలత, మున్సిపల్ కమిషనర్ ఆదర్శ్ సురభి, జెసి మధుసూదన్, మేయర్ నీరజ, సుడా చైర్మన్ విజయ్‌కుమార్, వివిధ ప్రజా ప్రతినిధులు, ఎంపీటీసీలు, జడ్పీటీసీలు, కార్పొరేటర్లు, జడ్పీ సీఈ అప్పారావు, ఉద్యమకారులు, జడ్పీ అండ్ మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## భట్టి విక్రమార్కను పరామర్శించిన పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి

(మొదటి పేజీ తరువాయి..)

అడిగి తెలుసుకున్నారు. భట్టి విక్రమార్క అస్వస్థ నుంచి త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. భేటీలో రాష్ట్ర రాజకీయ పరిస్థితులు కాంగ్రెస్‌లో జరుగుతున్న రాజకీయ సమీకరణాలపై ఇద్దరి మధ్య ఏకాంతంగా చర్చలు సాగినట్లు తెలుస్తున్నది. ఖమ్మంలో జరగబోయే భట్టి పాదయాత్ర ముగింపు సభ పార్టీలో చేరికల అంశం పైన చర్చించినట్లు తెలిపారు. పరామర్శించిన వారిలో మాజీ మంత్రివర్యులు రామ్‌రెడ్డి దామోదర్‌రెడ్డి, ఎంపి హనుమంతరావు భట్టి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. తొందరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. భట్టి, దామోదర్‌రెడ్డి, హనుమంతరావు, పొంగులేటిని కాంగ్రెస్ పార్టీలో సాధరంగా ఆహ్వానం పలికారు. 1150 కిలో మీటర్ల పాదయాత్ర జరిగినది. పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ పదవుల కొరకు కాదు అధికారం కొరకు కాదు కెసిఆర్‌ని బిఆర్ఎస్ పార్టీని ఇంటికి పంపించడం కొరకు నేను నాలుగు మెట్లు దిగుతాను అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ శాసన సభ్యులు



వేదాస్ వెంకయ్య, సింగిల్ విండో చైర్మన్ బోళ్ళ వెంకటరెడ్డి, ఎంపిపి పేరుమాళ్ళ శేఖర్, రాష్ట్ర నాయకులు పిడమర్తి రవి, బోలా మల్లయ్య, దైద రవీందర్, వేదాస్ శ్రీధర్ కుమార్, టిపిసిసి ముస్లిం మైనార్టీ సెల్ రాష్ట్ర కార్యదర్శి ఎండి యూసుఫ్ జానీ, గాజుల సుకన్య, జటంగి వెంకట నర్సయ్య, గుండా జలంధర్‌రెడ్డి, గుణగంటి రాజు, భయ్యా ముత్తయ్య, తదితరులు పాల్గొన్నారు.



## క్రీడలు ఐక్యతను చాటుతాయి

(మొదటి పేజీ తరువాయి..)

క్రీడలను దేశాల మధ్య వైషమ్యాలను తగ్గిస్తాయన్నారు. మతాలు, భాషలు వేరైనప్పటికీ దేశాలను ఏకం చేయడానికి క్రీడలు ఒక సాధనగా ఉపయోగపడతాయన్నారు. క్రీడలను ఒక వృత్తిగా తీసుకొని సక్సెస్ అయితే అదే జీవనాధారం అవుతుందన్నారు. ఒలింపిక్స్‌లో అథ్లెటిక్స్, జిమ్నాస్టిక్ వంటి ఆటలు తీసుకుంటే వ్యక్తిగతంకగా ఒకే ఆటగాడు 5 నుండి 6 మెడల్స్ సాధించవచ్చన్నారు. ఈ ఒలింపిక్ రన్‌ను ప్రతి ఒక్కరు స్ఫూర్తిగా తీసుకొని అంతర్జాతీయంగా క్రీడాకారులు రాణించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అభివృద్ధి అధికారి యం. పరంధామరెడ్డి,ఒలింపిక్ అసోసియేషన్ సభ్యులు కిస్టఫర్, రఘునందన్, ఎండి. మతీన్, సాంబమూర్తి, ఉప్పల్‌రెడ్డి, జె. శ్రీనివాస్; ఆదర్శ్ కుమార్, కోచ్‌లు, పీఈటీలు తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయులకు ట్యాబ్‌లు పంపిణీ



**దుమ్ముగూడెం, ప్రభాతవార్త :**

దుమ్ముగూడెం మండలంలో పనిచేస్తున్న ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయులకు ట్యాబ్‌ల పంపిణీ కార్యక్రమం గురువారం జరిగింది. మండల విద్యవనరుల కేంద్రం వద్ద ఎంపీపీ రేసులక్ష్మీ, జడ్పీటీసీ తెల్లం సీతమ్మ, ఇంచార్జ్ ఎంఈవో కే.వీ.కాంతారావు చేతులమీదుగా 73 ప్రభుత్వ పాఠశాలలకు చెందిన ఉపాధ్యాయులకు 73 ట్యాబ్‌లను పంపిణీ చేశారు. విద్యార్థుల హాజరు నమోదు, ఉపాధ్యాయుల వివరాలు, హాజరు, ఉచిత పాఠ్యపుస్తకాల వివరాలు, మధ్యాహ్న భోజన పథకం, ఉచిత దుస్తుల పంపిణీ తదితర అంశాలను ఆ ట్యాబ్‌లో పొందుపరచాలని, సమగ్ర శిక్ష హైద్రాబాద్ వారు ఈ ట్యాబ్‌లను అందించారని, ఒక్కొక్క ట్యాబ్ యొక్క ధర రూ.30వేలు ఉంటుందని ఇంచార్జ్ ఎంఈవో కాంతారావు తెలిపారు. ఈ ట్యాబ్‌లను సద్వినియోగం చేసుకుని పాఠశాలలోని సమగ్ర సమాచారాన్ని పొందుపరచాలని ఉపాధ్యాయులకు ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో పలువురు ఉపాధ్యాయులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# కళాశాలను ఆకస్మి తనిఖీ చేసిన లాయర్ల బృందం



**భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :**

భద్రాచలం, బూర్గంపహాడ్ పరిధిలో ఉన్న గవర్నమెంట్ జూనియర్ కళాశాలలను లాయర్స్ బృందం గురువారం ఆకస్మిక తనిఖీ చేశారు. స్టేట్ లీగల్ సర్వీసెస్ అథారిటీ, హైద్రాబాద్ హై కోర్టు వారి ఆదేశాల మేరకు భద్రాచలం ఇంచార్జ్ జడ్జీ వెంకటేష్ లాయర్స్‌ని కమిటీ వేశారు. కమిటీ సభ్యులు ఇండిలో విద్యార్థులకు ఉన్నటువంటి అన్ని సౌకర్యాల ఏర్పాటు చేయడంలో కళాశాల యాజమాన్యాలు పూనుకోవాలని ముఖ్యఉద్దేశ్యంతో సందర్శించడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదుల బృందం అవులూరి సత్యనారాయణ, మహేశ్వరరావు, నాగరాజు, కోర్టు సిబ్బంది, రామచంద్రరావు, సూపరింటెండెర్, బూర్గంపహాడ్ కాలేజీ ప్రిన్సిపల్ చిన్యా, సిబ్బంది, భద్రాచలం కళాశాల ప్రిన్సిపల్ కృష్ణవేణి, సిబ్బందితో పాటు తదితరులు పాల్గొన్నారు.

## ఫిజియో తెరఫీ సెంటర్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే

**హసన్‌పర్తి జూన్22 ప్రభాతవార్త:**

మండల కేంద్రంలోని కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన ఫిజియో తెరఫీ సెంటర్‌ను, మానసిక ఆరోగ్య చికిత్సాలయంను వరంగల్ జిల్లా బిఆర్ఎస్ అధ్యక్షులు వర్ధన్నపేట ఎమ్మెల్యే ఆరూరి రమేష్ ప్రారంభించారు. తెలంగాణ దశాబ్ది ఉత్సవాల సందర్భంగా ఉత్తమ సేవలు అందించిన ఎఎన్ఎంలకు బిపి కిట్‌లను అందజేసి శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి సవిత, జట్పిటిసి సునీత ప్రసాద్, మండల బిఆర్ఎస్ నాయకులు పావుశెట్టి శ్రీధర్, అంచూరి విజయ్, 66వ డివిజన్ యూత్ అధ్యక్షులు వల్లాల శ్రీకాంత్, కందుకూరి చంద్రమోహన్, పెద్దమ్మ నర్సింహారావు, పిట్టల కుమారస్వామి, వీసం సురేందర్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు రజిని కుమార్ తదితరులు పాల్గొన్నారు.



## ప్రైవేట్ ఎలక్ట్రీషియన్ల సంక్షేమమే ధ్యేయం

### యూనియన్ రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు జడల అంజయ్య

### జిల్లా నూతన అధ్యక్షులుగా ధర్నాసి బాలరాజు ఏకగ్రీవం

**ఖమ్మం,జూన్ 22, ప్రభాతవార్త:**

రెక్కాడితే కాని డొక్కాడని ప్రైవేటు ఎలక్ట్రీషియన్‌ల ఐక్యమంత్యం, సంక్షేమమే ధ్యేయంగా గత 45 సంవత్సరాలుగా రాష్ట్ర వ్యాప్తంగా 3.5 లక్షల మందిలో గ్రామస్థాయి నుండి జిల్లా స్థాయి వరకు పటిష్టమైన అన్ని జిల్లాల కమిటీలను ఏర్పాటు చేస్తున్నామని ప్రైవేటు ఎలక్ట్రీషియన్‌ల టెక్నీషియన్స్ ట్రేడ్ యూనిన్ రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు జడల అంజయ్య అన్నారు. ఖమ్మం నగరంలోని కావేరి రెస్టారెంట్‌లో గురువారం అన్ని మండలాల కమిటీ సభ్యులతో సమీక్ష సమావేశం ఏర్పాటు చేయడంజరిగింది. ఈ సమావేశంలో జడల అంజయ్య మాట్లాడుతూ జిల్లాలో దాదాపు 15 వేల మంది ఎలక్ట్రీషియన్ సభ్యులు ఉన్నారు, వారి సంక్షేమమే ధ్యేయంగా జిల్లా కేంద్రంలో యూనియన్ కార్యాలయాల ఏర్పాటుకు స్థలం కేటాయించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.



ఎలక్ట్రీషియన్‌లు ప్రమాద వశాత్తు రూ. 10 లక్షల ఇన్సూరెన్స్ ఇవ్వాలని, ఈఎస్ఐ వైద్య సౌకర్యం కల్పించాలని, డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల ఇవ్వాలని కోరారు. అర్హత కలిగిన ఎలక్ట్రీషియన్‌లకు పూర్తి సబ్సిడీతో రూ. 1లక్ష రుణ సౌకర్యం కల్పించాలన్నారు.

**నూతన జిల్లా కమిటీ ఎన్నిక :**

జిల్లా అధ్యక్షుడిగా ధర్నాసి బాలరాజు, ప్రధాన కార్యదర్శిగా ఎస్‌కె.హసీం షరీఫ్, ఉపాధ్యక్షులుగా ధార వీరబాబు,కోశాధికారిగా ఐలూరి వెంకటేశ్వర్‌రెడ్డి, సహాయ కార్యదర్శిగా బూతం ఉమా మహేశ్వరరావుతోపాటు మరి కొంత మంది కార్యవర్గ సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు ఎస్‌కె. షరీఫ్, నాగటి గిరి, రామకృష్ణచారి, సోమయ్య, లింగమూర్తి, జూపుడి జయరాజు,కె. వెంకటేశ్వర్లు, శ్రీనివాసరావు,భాస్కర్, వలసాల సురేష్, ధర్నాసి కురుణాకర్, హరి, రవి, అన్ని మండలాల అధ్యక్ష, కార్యదర్శులు పాల్గొన్నారు.

# ఓటమి భయంతోనే తెలంగాణ దశాబ్ది ఉత్సవాలు

## మాజీ మంత్రి సంభాని

సత్తుపల్లి, జూన్ 22, ప్రభాతవార్త:

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రానున్న ఎన్నికలలో ఓడిపోతామనే భయంతో రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల పేరుతో ప్రజా ధనాన్ని దుర్వినియోగం చేస్తుందని టీపీసీసీ ఉపాధ్యక్షులు, మాజి మంత్రి సంభాని చంద్రశేఖర్ ప్రభుత్వ తీరుపై తీవ్రంగా దుయ్యబట్టారు.రాష్ట్రంలో జరుగుతున్న ప్రభుత్వ వైఫల్యాలకు నిరసనగా కాంగ్రెస్

పార్టీ అధిష్టానం ఆదేశాల మేరకు నియోజకవర్గ కేంద్రమైన సత్తుపల్లిలో గురువారం పెద్ద ఎత్తున మాజీ మంత్రి సంభాని ఆధ్వర్యంలో నిరసన ర్యాలీ నిర్వహించారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో మాజీ మంత్రి సంభాని మాట్లాడుతూ కేసీఆర్ ప్రభుత్వం ఏర్పడక ముందు చేసిన వాగ్దానాలు నెరవేర్చకుండా ప్రజలను మోసం చేస్తూ ప్రజా ధనాన్ని దుర్వినియోగం చేస్తుందని ఈ దిగువ తెలిపిన ప్రభుత్వ వైఫల్యాలను ఆయన వివరించారు. కేజీ టూ పీజి నిర్భంద విద్య, ఇంటికో ఉద్యోగం,



నిరుద్యోగ బృతి, పేదలకు డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు, దళితులకు 3 ఎకరాల భూమి, పోడు భూములకు పట్టాలు, రైతు రుణ మాఫీ, తదితర వాగ్దానాలు నెరవేర్చకుండా కేసీఆర్ ప్రజలను మోసం చేస్తున్నారని దుయ్యబట్టారు. బీఆర్ఎస్ ప్రభుత్వానిక నిరసనగా పట్టణంలో పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో సత్తుపల్లి పట్టణ మరియు మండల అధ్యక్షులు కొరపాటి సాల్మన్‌రాజు, శివ వేణు, టీపీసీసీ సభ్యులు భైరెడ్డి మనోహర్‌రెడ్డి, అయోధ్య రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గోళ్ల అప్పారావు, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు తోట రాజేష్, సత్తుపల్లి టౌన్ కాంంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కాలం కృష్ణ, మహిళా కాంగ్రెస్ నాయకురాలు కృష్ణ కుమారి, కుమారి, జిల్లా కాంగ్రెస్ నాయకులు పుచ్చకాయల సోమిరెడ్డి, వేంసూరు, పెనుబల్లి, తల్లాడ, కల్లూరు మండల కాంగ్రెస్ అధ్యక్షులు కాసర చంద్రశేఖర్‌రెడ్డి, చెలికాని రాజబాబు, పెద్దబోయిన దుర్గా ప్రసాద్, కాపా సుధాకర్, నియెజకవర్గంలోని అనుబంధ సంఘాలు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ర్యాలీలో పాల్గొన్నారు.

# శ్రీసాయి అశ్విత్ తెలంగాణ రాష్ట్రానికి గర్వకారణం: ఏసిపి

వైరా,జూన్22,ప్రభాతవార్త:

వైరా పోలీస్ సబ్ డివిజన్ కార్యాలయంలో ఇటీవల సివిల్స్ పలితాల్లో 40వ ర్యాంకు సాధించిన వరంగల్ జిల్లా హనుమకొండకు చెందిన శాఖమూరి శ్రీసాయి అశ్విత్‌ను ఏసిపి రెహమాన్ ఘనంగా సన్మానించారు. వరంగల్ జిల్లా హనుమకొండకు చెందిన శ్రీసాయి అశ్విత్ జాతీయస్థాయిలో సివిల్స్ ఫలితాల్లో 40వ ర్యాంకు సాధించడం అభినందనీయమని ఏసిపి రెహమాన్ అన్నారు. విద్యార్థులు ఉన్నత చదువులు చదివి దేశాభివృద్ధికి పాటుపడాలని కోరారు. తన స్నేహితుడు శాఖమూరి అమర్



కుమారుడు శ్రీసాయి అశ్విత్ జాతీయస్థాయిలో సివిల్స్ ఫలితాల్లో 4వ ర్యాంకు సాధించడం తెలంగాణ రాస్త్రానికి గర్వకారణం అన్నారు. సివిల్స్ ర్యాంకర్ అశ్విత్ శాఖమూరి మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడి చదివితే సివిల్స్ ర్యాంక్ సాధించవచ్చని అన్నారు. సమాజంలో మంచి సేవ చేసే అవకాశం రావడం ఆనందంగా ఉందని అన్నారు. విద్యార్థులు చిన్నతనం నుండే తన ఎదుగుదలకు గ్రౌండ్ ఏర్పాటు చేసుకొని కష్టపడి చదవాలని కోరారు. సివిల్స్ చదవడం అనేది పెద్ద కష్టమేమి కాదని విద్యార్థులు భయాందోళన లేకుండా పోటీ పరీక్షలకు ప్రిపేర్ కావాలని కోరారు. తన చిన్నతనం నుండే పోలీస్ ఆఫీసర్ కావాలని పట్టుదల ఉండేదని పోటీ పరీక్షల్లో కలెక్టర్‌గా ఎంపికకావడం ఆనందంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో అశ్విత్ తండ్రి శాఖమూరి అమర్ చింతకాని ఎస్సై పొదిలి వెంకన్న, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# విద్యుదాఘాతంతో ఆర్ఎంపీ వైద్యుడు మృతి

టేకులపల్లి, ప్రభాతవార్త :

టేకులపల్లి మండలం బోడు గ్రామానికి చెందిన ఆర్ఎంపీ వైద్యుడు మిట్టపల్లి బలరాముడు గురువారం మధ్యాహ్నాం విద్యుధాఘాతంతో మృతి చెందారు. ఆర్ఎంపీ వైద్యుడుగా పనిచేస్తూ ప్రముఖ అర్చకునిగా పేరు ప్రఖ్యాతలు పొందారు. అఖిల భారత అయ్యప్ప సేవా సమితి మండల అధ్యక్షునిగా, గ్రామీణ వైద్యుల సహాయ సంఘం నాయకునిగా పనిచేస్తూ బోడు ప్రాంతంలోనే కాకుండా మండల వ్యాప్తంగా పేరు ప్రఖ్యాతలు పొందారు. బలరాముడు గురుస్వామిగా పేరున్న ఆయన అయ్యప్ప మాలధారణలో 25 సంవత్సరాలకు పైగా వేసి అయ్యప్ప భక్తునిగా మంచి పేరుంది. బోడులోని తన సొంతింట్లో విద్యుత్తు షాక్‌కు



గురయ్యాక గుర్తించిన కుటుంబ సభ్యులు గ్రామస్తుల సహకారంతో వెంటనే సులానగర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తరలించారు. ఆయన అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు తెలపడంతో గ్రామస్తులు శోఖసముద్రంలో మునిగి పోయారు. బలరాముడు మృతి వార్త తెలియగానే తండోపతండాలుగా బోడు పరిసర గ్రామాల ప్రజలు వచ్చి ఆయన మృత దేహాన్ని చూసి కన్నీరు పెట్టారు. బోడు పోలీసులు కేసు నమోదు చేసి శవ పరీక్ష నిమిత్తం ఇల్లెందు ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. మృతునికి భార్య, కుమారుడు, కూతురు ఉన్నారు. వరంగల్ ప్రాంతానికి చెందిన ఆయన పాతికేళ్లకు క్రితం వైద్య వృత్తిని ఎన్నుకొని బోడుకు వచ్చి స్థిరపడ్డారు. ఏడాది క్రితమే కూతురు వివాహం చేశారు. కుమారుడు పంజాబ్ రాష్ట్రంలోని నోయిడాలో ఓ ప్రవేటు కంపెనీలో ఉద్యోగం చేస్తున్నట్లు తెలిసింది. బలరాముడు మరణ వార్త తెలియగానే రాజకీయ నాయకులు, మండల ప్రజలు వెళ్లి కుటుంబ సభ్యులను ఓదార్చి సంతాపం వ్యక్తం చేశారు.

## 'రైతుబంధు' కు దరఖాస్తుల ఆహ్వానం

అన్నపురెడ్డిపల్లి, జూన్ 22, ప్రభాతవార్త

తెలంగాణా ప్రభుత్వం రైతులకు అందించే "రైతుబంధు" సాయం కొరకు అర్హులైన రైతులు ధరఖాస్తు చేసుకోవాలని గురువారం మండల వ్యవసాయాధికారిణి అనూష కోరారు. ఈ నెల 16 నాటికి రిజిస్ట్రేషన్ పూర్తయి,పట్టాదారు పాసుపుస్తకాలు పొందిన వారు కొత్తగా "రైతుబంధు" కు అర్హులని, అన్నపురెడ్డిపల్లి, పెద్దిరెడ్డిగూడెంరైతువేదికలలో వ్యవసాయ విస్తరణాధికారులకు పట్టాదారు పాసుపుస్తకం, ఆధార్‌కార్డు, బ్యాంకు అకౌంటు జీరాక్సులతోపాటు ధరఖాస్తులను అందజేయాలన్నారు. మండలంలోని రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## ప్రాణత్యాగం చేసిన అమరులకు ఘన నివాళులు

కామేపల్లి,: తెలంగాణ రాష్ట్ర సాధన పోరాటంలో ప్రాణ త్యాగం చేసిన అమరులకు ఎంపీపీ బానోత్ సునీత, ఎంపీడీవో కుడుముల విజయభాస్కర్‌రెడ్డి, తహాశీల్దార్ కోట రవికుమార్, ఎంపీవో జీవీఎస్ ఘనంగా నివాళులర్పించారు ప్రజా పరిషత్ కార్యాలయంలో గురువారం అమరులకు నివాళులర్పించి వారి త్యాగాలను కొనియాడారు. అమరుల సంస్మరణ తీర్మానం చేశారు.మౌనం కూడా పాటించారు.ఈ కార్యక్రవంలో ఎంపీటీసీలు గబ్రునాయక్, సునీత, ఏవో బి.తారాదేవి,ట్రాన్స్‌కోఏఈ ఎన్.శ్రీనివాసులు, ఏపీవో అద్దంకి శ్రీరాణి, డాక్టర్ నెల్లూరి చందన, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ వి.లలితమ్మ, సీహెచ్‌వో సుధారాణి,హెచ్‌ఈవో బి.దూప్‌సింగ్, పీఆర్ ఏఈ వాసు, మండల పరిషత్‌కు చెందిన ఉద్యోగులు మైలవరపు సాంబశివరావు, రాజు, అయిల వెంకట సత్యనారాయణచారి,బానోత్ రాందాస్‌నాయక్, లక్ష్మీనారాయణ, ఎంఐసి కో ఆర్డినేటర్ బాలాజీ, కెప్టెన్ బంజర సర్పంచ్ అనంతరాములు పాల్గొన్నారు.




## నవోదయ ఫలితాలలో బాలభారతి ప్రతిభ

తల్లాడ, జూన్ 22, ప్రభాతవార్త





గురువారం వెలువడిన నవోదయ ప్రవేశ పరీక్షా ఫలితాలలో తల్లాడ బాలభారతి విద్యాలయం విద్యార్థులు ఏ. ఉజ్వల్, వి. కీర్తనలు అర్హత సాధించారు. వీరిని స్కూల్ కరస్పాండెంట్ కోటగిరి ప్రవీణ్‌కుమార్, కెఎస్ఎం కళాశాల ప్రిన్సిపాల్ టి. రామారావు, ఉపాధ్యాయులు అభినందించారు.

## ఏఐసిసి అధ్యక్షుడిని కలిసిన డా. మట్టా



సత్తుపల్లి, జూన్ 22, ప్రభాతవార్త:

ఆల్ ఇండియా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు మల్లిఖార్జున్ కర్గేను గురువారం న్యూఢిల్లీలోని ఆయన నివాసంలో కేంద్ర మాజీ మంత్రి రేణుకా చౌదరి ఆధ్వర్యంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు డా. మట్టా దయానంద్, మాజీ ఆత్మ కమిటీ చైర్మన్ నున్నా రామకృష్ణలు మర్యాధ పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో సన్మానించారు. అనంతరం వారు కర్గేతో మాట్లాడుతూ సత్తుపల్లి నియోజకవర్గ వ్యాప్తంగా ప్రజలలో కాంగ్రెస్ పట్ల మంచి జోష్ ఉందని, ఇందిరమ్మ రాజ్యాన్ని ప్రజలు కోరుకుంటున్నారని, నియోజకవర్గం వ్యాప్తంగా ప్రతి మండలంలో లీడర్ షిఫ్ డవలప్మెంట్ మిషన్ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని వారు వివరించారు. రాజీవ్ గాంధీ యూత్ ఆన్‌లైన్ క్విజ్ కాంపిటేషన్‌లో పాల్గొనేందుకు యువత ఆసిక్తి చూపుతున్నారని, హైదరాబాబు కేంద్రంగా ప్రియాంక గాంధీ ప్రకటించిన యూత్ డిక్లరేషన్ యువతలో మంచి ఉత్సాహాన్ని నింపుతుందని వారు వివరించారు. అదే విధంగా సత్తుపల్లి నియోజకవర్గంలోని రాజకీయ పరిణామాలను ఏఐసీసీ అధ్యక్షులు కార్గే కు వివరించారు. వారిని కలిసిన వారిలో ఖమ్మంజిల్లా కాంగ్రెస్ నాయకులు ఇమ్మినేని ప్రసాద్, ముస్తాఫ, రాంమ్మూర్తి నాయక్ తదితరులు ఉన్నారు.

## రోడ్డు ప్రమాదంలో ముగ్గురికి గాయాలు

### మెరుగైన వైద్యం కోసం ఖమ్మం తరలింపు

సత్తుపల్లి, జూన్ 22, ప్రభాతవార్త:

రోడ్డు ప్రమాదంలో ముగ్గిరికి తీవ్ర గాయాలైన సంఘటన సత్తుపల్లి





ఆర్టీఏ కార్యాలయ సమీపంలో గురువారం చోటుచేసుకుంది. సత్తుపల్లి రింగ్ సెంటర్ నుంచి ఎన్టీఆర్ కాలనీ వైపు అతివేగంగా వెళ్తూ ఆర్టీఏ కార్యాలయం ఎదురుగా రోడ్డు దాటుతున్న బుగ్గపాడుకు చెందిన పానుగంటి చెన్నారావు అనే ఇన్సూరెన్స్ ఏజెంట్‌ను ఢీ కొన్నారు. ఈ ప్రమాదంలో మోటార్ సైకిళ్‌పై బేతుపల్లికి చెందిన మల్లవరపు కార్తీక్, శివ రామ్ అనే డిగ్రీ విద్యార్థులు ఇన్సూరెన్స్ ఏజెంట్‌ను ఢీ కొట్టడంతో ముగ్గురికి తీవ్ర గాయాలైయ్యాయి. వీరిని స్థానికి ప్రభుత్వ ఆస్పత్రికి చికిత్స నిమిత్తం తరలించగా, పరిస్థితి విషమించడంతో ఈ ముగ్గురిని మెరుగైన వైద్యం కోసం ఖమ్మం హాస్పిటల్‌కు తరలించడం జరిగింది.

## పేకాల స్థావరంపై పోలీసుల దాడులు

వైరా,జూన్22,ప్రభాతవార్త:

వైరా మున్సిపాలిటీ బిసి కాలనీ సమీపంలో పేకాట స్థావరంపై పోలీసులు దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో ముగ్గురు వ్యక్తులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. పేకాట రాయుళ్ళ నుంచి వైరా ఎస్సై మేడా ప్రసాద్ రూ.3050లు నగదు స్వాధీనం చేసుకున్నారు.




## శ్రీనృసింహా సేవా వాహిని ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరం

భద్రాచలంఅర్బన్, ప్రభాతవార్త :



పట్టణంలోని అహోబిలమఠంలో శ్రీనృసింహా సేవా వాహిని ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిభిరాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు సంస్థ వ్యవస్థాపకులు డా.కృష్ణచైతన్య స్వామి తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ .. శుక్రవారం ఉదయం 9 గంటలకు సంస్థ ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిభిరాన్ని ఏర్పాటు చేస్తున్నామని దేశంలో ఎంతోమంది తలసేమియా వ్యాధితో బాధపడుతూ సకాలంలో రక్తం అందక అనేక ఇబ్బందులు పడుతున్నారని, అట్టి వారి కొరకు గత కొన్ని సంవత్సరాలుగా అత్యవసర సమయాలలో ఉభయ తెలుగు రాష్ట్రాలలోని అనేక ప్రాంతాలలో రక్తదాన శిభిరాలను ఏర్పాటు చేసి ఎంతోమందికి రక్తదానం చేసామని, అన్నారు. యువత ఎవరైనా స్వచ్ఛందంగా ముందుకు వచ్చి రక్తదానం చేసినట్లు అయితే ఎంతోమందికి మనం ప్రాణాపాయ స్థితిలో ఆదుకున్న వాళ్లం అవుతామని, ఆపద కాలంలో ఆదుకున్నవాడే నిజమైన దేవుడని, మనమందరం ఇంత గొప్ప కార్యక్రమంలో పాల్గొని సమాజ సేవలో తరలించాలని సంస్థ సభ్యులకు, యువకులకు పిలుపునిచ్చారు. అదేవిధంగా మధ్యాహ్నం అన్నదాన కార్యక్రమం కూడా ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సంస్థ వ్యవస్థాపకులు డా.కృష్ణచైతన్యస్వామి, ట్రస్టీ శ్రీధర్‌స్వామి, నృసింహా సేవా సభ్యులు, భక్తులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రైవేటు పాఠశాలల దోపిడిని అరికట్టాలి -ఏఐఎస్‌ఎఫ్

భద్రాచలంక్రైం, ప్రభాతవార్త :

భద్రాచలం పట్టణంలో కార్పొరేట్ ముసుగులో ఉన్న ప్రైవేటు పాఠశాలలు, తల్లిదండ్రులు విద్యార్థుల నుండి బహిరంగ దోపిడీ చేస్తున్నారని ప్రైవేటు పాఠశాలలు పాఠ్యపుస్తకాలు, దుస్తులు, అమ్మకాలు పెట్టి తల్లిదండ్రుల జేబులకు చిల్లు పెడుతున్నారని ఏఐఎస్‌ఎఫ్ నియోజకవర్గ నాయకులు మారెడ్డి గణేష్ ఆరోపించారు. అదేవిదంగా విద్యాశాఖ నిబందనలకు వ్యతిరేకంగా అడ్మిషన్ ఫీజు వివిధ కారణాలతో అధిక ఫీజులు చేస్తున్న కార్పొరేట్ ప్రైవేటు విద్యాసంస్థలపై విద్యాశాఖ అదికారి చర్యలు తీసుకోవాలని ఫిట్నెస్ లేకుండా బస్సులు నడుపుతూ నిరంతరం భయం గుప్పెట్లో తల్లిదండ్రులను ఉంచుతున్న కార్పొరేట్ స్కూల్‌పై చర్యలు తీసుకోవాలని విద్యాశాఖ అధికారులను కోరారు. ఈ ప్రకటన విడుదల చేసిన వారిలో నానిపల్లి ప్రమోద్, తిరుమలరావు, భానుప్రకాష్, రమేష్, తదితరులు ఉన్నారు.

## ఆటల పోటీల్లో గెలిచిన వారికి బహుమతుల ప్రధానం

భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :

తెలంగాణ రాష్ట్ర దశాబ్ధి ఉత్సవాలలో భాగంగా దేవాదాయ శాఖ కమీషనర్ ఆదేశాల మేరకు గురువారం ముగింపు ఉత్సవాల్లో భాగంగా



ఆటల పోటీల్లో గెలిచిన వారికి దేవస్థాన కార్యనిర్వహణాధికారి ఎల్.రమాదేవి చేతులమీదుగా బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో దేవస్థాన అర్చకులు, వేదపండితులు, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

## రామాలయం ఆధ్వర్యంలో నిర్వహించే నిత్యాన్నదాన పథకానికి విరాళం

భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :



భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానం ఆధ్వర్యంలో నిర్వహించే నిత్యాన్నదాన పథకానికి భద్రాచలం వాస్తవ్యులు గట్టు వెంకటాచారి వైదేహీ దంపతులు స్వామి వారి అన్నదాన నిమిత్తం రూ.51,116లను శ్రీత్రిదండి దేవనద రామానుజ చిన్నజీయర్ స్వామి వారి చేతులమీదుగా దేవస్థాన కార్యనిర్వహణాధికారి ఎల్.రమాదేవి అందజేశారు. ఈ సందర్భంగా వేదపండితులు దేవస్థానం ఆవరణంలోని అనుబంద ఆలయమైన శ్రీలక్ష్మీతాయారమ్మ వారి సన్నిధిలో వేదాశీర్వచనం అందజేసి తీర్థప్రసాద వితరణ గావించారు.

## విస్తృతంగా ఇంటింటికి బిజేపీ కార్యక్రమం

భద్రాచలంఅర్బన్, ప్రభాతవార్త :



భారతీయ జనతా పార్టీ భద్రాచలం మండల కమిటీ ఆధ్వర్యంలో ఇంటింటికి బిజేపీ కార్యక్రమాన్ని గురువారం నుండి ఈ నెల 30వ తేదీ వరకు భద్రాచలంలోని అన్ని పోలింగ్ బూత్‌లలో కార్యక్రమాన్ని ప్రారంభించారు. రాష్ట్ర పార్టీ పిలుపుమేరకు సబ్ సే మజ్ పోలింగ్ బూత్ కార్యక్రమాలను ప్రారంభించి, భారత ప్రధాని నరేంద్ర మోడీ తొమ్మిది సంవత్సరాల పరిపాలనలో ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను, విజయాలు, అభివృద్ధిపిఐ కరపత్రాలను ్రతి ఇంటికి చేరవేసి స్టిక్కర్లు అందించి ఇంటిలోనే ప్రతి వ్యక్తికి చెప్పారు. మోడీ పాలనపై 9090902024 నెంబర్‌కు మిస్డ్ కాల్ ఇవ్వడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి మాజీ ఎమ్మెల్య కుంజా సత్యవతి, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎర్రం రాజు బెహరా, జిల్లా కార్యదర్శి నిడదవోలు నాగబాబు, మండల అధ్యక్షులు ములిశెట్టి రామ్మోహన్‌రావు, నియోజకవర్గ కో.కన్వీనర్ బిట్రగుంట క్రాంతికుమార్, మండల ప్రధాన కార్యదర్శి చెల్లుబోయిన వెంకన్న, ఉపాధ్యక్షులు ముత్యాలశ్రీనివాస్, సూరత్ సుదర్శన్, కొంజర్ల ముక్తేశ్వరరావు, ఓబీసీ మోర్చా జిల్లా కార్యదర్శి పీసీ కేశవ్, భారతీయ జనతా పార్టీ యువ మోర్చా ఉపాధ్యక్షులు ములిశెట్టి నిఖిల్, మండల అధ్యక్షులు అన్నం హరీష్, ఓ.సాయి, అన్నం సాయిలక్ష్మణ్, కిసాన్ మోర్చా మండల అధ్యక్షులు గొర్రుముచ్చు జయరాజు, నియోజకవర్గ ఫుల్ టైమర్ నరసింహారావు, పాండురంగాచారి, వనమా వెంకన్న, శేషగిరిరావు, మహేష్, తదితరులు పాల్గొన్నారు.

## అమర వీరులకు శ్రద్ధాంజలి

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :



తెలంగాణ దశాబ్ధి ఉత్సవాల్లో భాగంగా దుమ్ముగూడెం మండల పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో ఎంపీపీ రేసులక్ష్మీ అధ్యక్షతన అమరవీరులకు గురువారం శ్రద్ధంజలి ఘటించారు. ఈ సందర్భంగా అమరవీరుల స్థూపం చిత్రపటానికి నివాళులు అర్పించి రెండు నిమిషాల పాటు మౌనం పాటించారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం అమరవీరుల త్యాగాలు మరువలేనివని ప్రజాప్రతినిధులు అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో జీ.ముత్యాలరావు, పలువురు సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, ప్రజాప్రతినిదులు, అధికారులు పాల్గొన్నారు.

## ఆదివాసీ సంక్షేమ పరిషత్ గ్రామ కమిటీ ఎన్నిక

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :



దుమ్ముగూడెం మండలంలోని పైడిగూడెం గ్రామానికి చెందిన ఆదివాసీ సంక్షేమ పరిషత్ గ్రామకమిటీని గురువారం ఎన్నుకున్నారు. కంగాల భాస్కర్ ఆధ్వర్యంలో జరిగిన ఆదివాసీ సంక్షేమ పరిషత్ సమావేశంలో ఆ సంఘం డివిజన్ అధ్యక్షుడు సోందె మల్లుదొర పాల్గొని మాట్లాడుతూ .. ఆదివాసీల హక్కుల కోసం, చట్టాల కోసం గ్రామకమిటీ పనిచేయాలని, ఆదివాసీలకు చెందాల్సిన ఫలాల కోసం పోరాడాలని ఆయన పిలుపునిచ్చారు. అనంతరం నడిగూడెం గ్రామ కమిటీ అధ్యక్షుడిగా కంగాల భాస్కర్, ప్రధాన కార్యదర్శిగా కుర్సం రాంబాబు, ఉపాధ్యక్షుడు కంగాల వీరేశ్, గ్రామ కార్యదర్శులుగా పాయం వెంకట్, కంగాల శంకర్, బాలకృష్ణ, కుర్సం శ్రీరాం, ముక్తేష్, తదితరులను ఎన్నుకున్నారు.

## కాంగ్రెస్ రైతు డిక్లరేషన్‌పై ఉపాధి కూలీలకు అవగాహన

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :



కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే రైతులకు రూ.2లక్షల వరకు రుణమాఫీ చేస్తుందని దుమ్ముగూడెం మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు పిలకా వెంకటరమణారెడ్డి అన్నారు. దుమ్ముగూడెం మండలం అచ్యుతాపురం గ్రామం వద్ద ఉపాధి హామీ పథకంలో పనిచేస్తున్న కూలీలతో ఆయన మాట్లాడుతూ .. కాంగ్రెస్ పార్టీ రైతు డిక్లరేషన్ గురించి వారికి వివరించారు. వచ్చే ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే రైతులకు, పేదలకు ఎంతో మేలు జరుగుతుందని ఆయన వివరించారు.

## బహుజన సమాజ్ పార్టీ అభివృద్ధికి కృషి చేయాలి

### -బీఎస్పీ భద్రాద్రి జిల్లా అధ్యక్షులు ఇర్పరవికుమార్‌దొర

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :

దుమ్ముగూడెం మండలంలోని బహుజన సమాజ్ పార్టీ అభివృద్ధికి కార్యకర్తలంతా కృషి చేయాలని ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు ఇర్ప రవికుమార్ దొర కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఆ పార్టీ మండల కమిటీ సమావేశం శ్రీనగర్ కాలనీ గ్రామంలో ఆ పార్టీ మండల అధ్యక్షుడు కంచర్ల సింహాద్రి అధ్యక్షతన గురువారం జరిగింది. ఈ సందర్భంగా ఇర్పా రవికుమార్ పాల్గొని మాట్లాడుతూ .. రాబోయే రోజుల్లో బహుజన సమాజ్ పార్టీ గెలుపే లక్ష్యంగా అన్ని వర్గాల ప్రజలకు మమేకం చేస్తూ కార్యకర్తలు పనిచేయాలని అన్ని కమిటీలు నిర్మాణాలు చేసి బహుజన సమాజ్ పార్టీ గెలుపుకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. తెలంగాణ రాష్ట్రంలో పాలకులు చేస్తున్న అన్యాయాలను, మోసాలను ప్రజలకు వివరించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి గాడిద దామోదర్, జిల్లా కార్యదర్శి ఇల్లందుల శేషావతారం, భద్రాచలం నియోజకవర్గ కోశాధికారి కొప్పుల రాంబాబు, దుమ్ముగూడెం మండల నాయకులు సోందె వెంకటరాజు, కొప్పుల నారాయణ, కనుకు సాగర్, కొడుతూరి రవీంద్రప్రసాద్, తదితర నాయకులు పాల్గొన్నారు.



# ఆ హెచ్‌ఎం తీరే సపరేటు...- దళిత విద్యార్థుల పట్ల వివక్ష

- విద్యార్థులను బడికి రావద్దంటూ హుకూం- తీరుమారని పంతులుపై చర్యలు తీసుకోవాలంటున్న తల్లిదండ్రులు

***పిల్లలకు విద్యాబుద్ధులు నేర్పించి వారి ఉజ్వలభవిష్యత్‌కు మార్గదర్శకునిగా నిలవాల్సిన ప్రధానోపాధ్యాయుడు ప్రస్తుత ఆధునిక సమాజంలో కూడా వర్ణవివక్షతను చూపుతూ గురువు అనే పదానికి కళంకంగా మారాడు... ఏడాదికాలంగా ఈయన తో పాటు పాఠశాలలో మరో ఇరువురు ఉపాధ్యాయులు కూడా ఈయనకు వంతపాడేవిధంగా వ్యవహరిస్తున్న తీరు ప్రశ్నించేవారే లేకుండా పోయారని వాపోయారు తల్లితండ్రులు...గ్రామానికి ప్రధమపౌరునిగా ఉన్న సర్పంచ్‌తో పాటు పాఠశాల అభివృద్ధికమిటి ఛైర్మన్‌కు కూడా ప్రొటోకాల్ ఇవ్వకుండా అనుసరిస్తున్న విధానం పలుమార్లు ఉన్నతాధికారుల దృష్టికి వెళ్ళినా చర్యలు మాత్రంశూన్యం...వర్ణ,కుల వివక్షతకు దూరంగా ఆధునిక సమాజాన్ని నిర్మించే సంకల్పంతో ముందుకు సాగుతున్న ప్రభుత్వ విద్యాలక్ష్యాలకు తూట్లు పొడుస్తూ ఒకరిద్దరు పంతుళ్ళు చేస్తున్న దుర్మార్గపు వ్యవహారతీరు అటు మొత్తం విద్యావ్యవస్థకు,ఇటు ప్రభుత్వానికి కళంకంగా మారుతుందనడంలో సందేహం లేదంటే అతిశయోక్తికాదేమో.వివరాలలోకి వెళితే,***

మధిర మండల పరిధిలోని దెందుకూరు గ్రామానికి చెందిన ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నతపాఠశాలలో ప్రస్తుతం పదోవతరగతి చదవాల్సిన గ్రామానికి చెందిన దోర్నాలనాగచందు, పగిడిపల్లిరవిచంద్ర అనే ఇరువురు విద్యార్థులు ఈనెల 12న పాఠశాల పునఃప్రారంభం సందర్భంగా బడికి వెళ్ళారు. అయితే ఆరోజు విధులకు హాజరైన హెచ్‌ఎం నారాయణదాసు ఈ ఇరువురు విద్యార్థులను బడికి రావద్దంటూ తరగతి గదులకు రాకుండా బయటకు పంపించివేసాడు. ఇదే తీరు





మూడురోజుల పాటు కొనసాగింది. అయినప్పటికీ విద్యార్థులు రోజు బడికి వెళ్ళడం హెచ్‌ఎం 'మీకు చదువు అవసరం లేదు.. ఏదైనా పనిచేసుకుని బతకండి...అవసరమైతే ఏదైనా కూలిపనులకు పోండి' కాని బడికి మాత్రం రాకండిఅంటూ వీరిపట్ల చులకన భావంతో కూడిన పదాలతో వారిని పంపించి వేయడంతో మానసిక వేధనకు గురైన విద్యార్థులు తాము బడికిపోమంటూ భీష్మించుకున్నారు. దీంతో ఆందోళనకు గురైన తల్లితండ్రులు గురువారం పాఠశాలకు వెళ్ళి అడిగేందుకు వెళ్ళగా, వారి పట్టకూడా అదే విధానాన్ని ప్రదర్శిస్తూ గంటకు పైగా ఆయన గదికి బయటే నిలబెట్టడం, ఈవిషయాన్ని తెలుసుకున్న పాఠశాలలో ఉన్న ఇతర విద్యార్థుల తల్లితండ్రులు అక్కడికి చేరుకుని హెచ్‌ఎం నారాయణదాసును ప్రశ్నించినప్పటికీ ఆయన తీరుమారకపోగా, వీరితో కూడా సదరు విద్యార్థుల పట్ల చులకనగా మాట్లాడుతూ, మీరుకాని మీపిల్లలు కాని బడికి రావద్దు, టిసి ఇస్తాను వేరు స్కూల్‌లో చదివించుకోండి అంటూ పేర్కొన్నట్లు విద్యార్థి తల్లి త్రివేణి ఆవేదన వ్యక్తంచేసింది. తాము దళితులమనే చులకనతో గతేడాది కూడా తమ పిల్లలపట్ల హెచ్‌ఎంతో పాటు మరో ఇరువురు ఉపాధ్యాయులు వివక్షతను చూపారని, అకారణంగా ఇప్పుడు అసలు బడికే రావద్దంటూ వెళ్ళగొట్టడం జరుగుతున్నదని ఆవేదన వ్యక్తంచేసింది. ఇదే విషయమై అక్కడికి చేరుకున్న ఎమ్మార్పిఎస్ జిల్లా అధ్యక్షుడు కనకపూడిసునీల్ హెచ్‌ఎంను ప్రశ్నించగా సరైన సమాధానం చెప్పకపోగా, సదరు విద్యార్థులను బడికి పంపమనికూడా చెప్పకుండా కనీస మర్యాదకూడా లేకుండా వ్యవహరించారని పేర్కొనడం గమనార్హం. రెగ్యూలర్ హెచ్‌ఎం కానున్నా ఇతనిపై అనేక ఫిర్యాదులున్నా అధికారులు చర్యలు తీసుకోకపోవడం, దళితులైన విద్యార్థుల పట్ల ఆయన,మరో ఇరువురు ఉపాధ్యాయులు వ్యవహరిస్తున్న తీరును ఆక్షేపించాడు. తక్షణమే ఇతనితో పాటు పాఠశాలలోని ఇతర ఉపాధ్యాయులపై శాఖాపరమైన పారదర్శక చర్యలతో పాటు చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని లేకుండా న్యాయపోరాటానికి సిద్ధంగా ఉన్నట్లు తల్లితండ్రులు,సునీల్ పేర్కొనడం గమనార్హం. ఇదిలా ఉండగా, గ్రామంలో రాజకీయాలతో సంబంధం లేకుండా వ్యవహరించాల్సిన హెచ్‌ఎం గ్రామసర్పంచ్,ఎస్ఎంసి ఛైర్మన్‌లకు కూడా కనీస మర్యాద ఇవ్వకపోవడంపై కూడా తీవ్ర విమర్శలున్నాయి.

***శాఖాపరమైన విచారణాచర్యలు తీసుకుంటాం -డిఇవో :***

దెందుకూరు హైస్కూల్‌లో గురువారం చోటుచేసుకున్న సంఘటనపై జిల్లా విద్యాశాఖాధికారి సోమశేఖరశర్మ శాఖాపరమైన విచారణకు ఆదేశించినట్లు 'ప్రభాతవార్త'కు తెలిపారు. పలు ఆరోపనలు ఉన్న విషయాన్ని పరిగణలోకి తీసుకోవడంతో పాటు ప్రస్తుత సంఘటనపై నివేదిక మేరకు చర్యలు చేపడతామని తెలిపారు.

# తొమ్మిదేళ్ళకే దశాబ్ది పేరుతో ప్రజాధనం దుర్వినియోగం

***- ఓటమిభయంతోనే ఉత్సవాలు 'కాంగ్రెస్'నాయకులు***

***మధిర,జూన్22ప్రభాతవార్త***

తెలంగాణ రాష్ట్రం ఏర్పడి తొమ్మిదేళ్ళు పూర్తయితే పదేళ్ళ పండగపేరుతో కెసిఆర్ ప్రభుత్వం ముందుగానే ఓటమిని ఊహించి ప్రచారాలతో ప్రభుత్వ ధనాన్ని దుర్వినియోగం చేసిందని కాంగ్రెస్‌పార్టీ నాయకులు తీవ్రంగా ఆరోపించారు. గురువారం పిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి, సిఎల్‌పినేత మల్లుభట్టివిక్రమార్కల ఆదేశాల మేరకు ప్రభుత్వతీరును నిరసిస్తూ సిఎం కెసిఆర్ దిష్టిబొమ్మను దహనం చేసేకార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం ర్యాలీగా తహశీల్దార్ కార్యాలయానికి చేరుకుని అమలుకాని హామీలను ప్లకార్డులపై చూపుతూ ధర్నాను నిర్వహించి తహశీల్దార్ జి.కృష్ణకు వినతిపత్రాన్ని అందచేసారు. ఈసందర్భంగా నాయకులు నూరంశెట్టి కిశోర్, చావావేణు, మిర్యాలరమణ తదితరులు మాట్లాడుతూ నామమాత్రపు



హామీలను కూడా అమలుచేయని కెసిఆర్ ప్రభుత్వం తొమ్మిదేళ్ళుగా తెలంగాణ ప్రజల ఆకాంక్షను నెరవేర్చకపోగా, మాయమాటలతో అబద్ధపు వాగ్ధానాలతో ప్రజలను మోసం చేస్తూ వస్తూనే ఉన్నారన్నారు. ఉచితవిద్యహామీ అమలు ఆదిలోనే ఆగిపోగా,ఫీజ్‌రీయంబర్స్‌మెంట్ రాక విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నా రన్నారు. నిరుద్యోగులకు ఉద్యోగాల కల్పన నోటిఫికేషన్లకే పరిమితం అయిందని, పరిక్షల పేపర్లు లీకులతో టిఎస్‌పిఎస్సీ కేంద్రంగా పాలకుల అవినీతి వ్యవహారాలకు కేరాఫ్‌గా మారిందన్నారు. రైతుల సంక్షేమం పేరుతో ప్రచారాలు చేసిన ప్రభుత్వం రైతురుణమాఫీ చేయకపోగా, రైతుబంధు పేరుతో రైతుకు దక్కాల్సిన ప్రోత్సాహకాలను, తోడ్పాటును, పరిహారాలను దూరంచేసిందని, కౌలురైతుల పరిస్థితి దయనీయంగా మారిందన్నారు. ధరణితో ప్రయోజనాల కంటే నష్టమే ఎక్కువన్నారు. ఎంతో మంది విద్యార్థులు, యువకులు ఆత్మబలిదానాలు చేసుకుంటే వచ్చిన కాంగ్రెస్‌పార్టీ తెలంగాణప్రజల ఆకాంక్షల మేరకు ఇచ్చిన రాష్ట్రాన్ని కల్వకుంట్ల కుటుంబం దోచుకోవడానికే తొమ్మిదేళ్ళకాలం ఉపయోగించుకున్నారని తీవ్రంగా విమర్శించారు. రాష్ట్రంలో కాంగ్రెస్‌పార్టీ అధికారంలోకి వస్తేనే ప్రజల ఆకాంక్షలు నెరవేర్చేదిశగా పాలనసాగిస్తామని, తొమ్మిదేళ్ళ కాలంలో జరిగిన అవినీతిపై విచారణ చేయిస్తామని నాయకులు పేర్కొన్నారు. ఈకార్యక్రమాలలో పార్టీ మండల,పట్టణకమిటీల నాయకులు, ఎన్ఎస్‌యూఐ,ఇతర అనుబంధ కమిటీల నాయకులు పాల్గొన్నారు.

## వచ్చేది ఇందిరమ్మ రాజ్యమే

***ఎర్రుపాలెం ప్రభాతవార్త:***

హత్ సే హాత్ జోడో యాత్రలో గురువారం భీమవరం గ్రామంలో మండల కాంగ్రెస్ కమిటీ జోడో యాత్ర ప్రారంభించారు. ఇంటింటికి తిరుగుతూ రాహుల్ గాంధీ కన్యాకుమారి నుండి కాశ్మీర్ వరకు చేపట్టిన జోడో యాత్ర గురించి వివరిస్తూ కాంగ్రెస్ అధికారంలోకి రాగానే అమలు చేసే పథకాలు ప్రజలకు తెలియజేస్తూ, ప్రతి సంక్షేమ పథకాన్ని కాంగ్రెస్ నిర్వర్తిస్తుందని తెలియజేస్తూ ప్రతి ఇంటికి వెళ్లి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు వేమిరెడ్డి సుధాకర్‌రెడ్డి, నాయకులు బండారు నరసింహారావు, శీలం శ్రీనివాస్‌రెడ్డి, శ్రీనివాసరెడ్డి, అనుమోలు వెంకటకృష్ణారావు, కంచర్ల వెంకట నర్సయ్య, కోటపాటి పాండు, రంగరావు, యొన్నం పిచ్చిరెడ్డి, పిల్లి బోస్‌బాబు పాల్గొన్నారు.

## ఎమ్మార్వో ఆఫీస్ వద్ద సీపీఎం నిరసన

***బోనకల్ ప్రభాతవార్త:***

మండలంలోని వివిధ గ్రామాలలో ఉన్నటువంటి ప్రజా సమస్యలైన ఇళ్లు, ఇళ్ల స్థలాలు, రేషన్ కార్డులు, పెన్షన్లు, ఉపాధి హామీ కూలీలు సమస్యలపై ఎమ్మార్వోఆఫీస్‌వద్దనిరసనజరిపారు.పొన్నం వెంకటేశ్వరరావు ఉపాధి హామీ కూలీలు పడుతున్న ఇబ్బందులను, అలాగే ఇతర ప్రజా సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని, లేకుంటే ఈ ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని తెలియజేవారు. ఈ కార్యక్రమంలో పాలడుగు భాస్కర్ రావు, మాదినేని రమేష్, చింతలచెరువు కోటేశ్వరావు, ఎంపీపీ కంకణాల సౌభాగ్యం, దొండపాటి నాగేశ్వరావు, సోమన్న, పార్టీ పిలల్ల మర్రి అప్పారావు, కూచిపూడి మురళి, కిలారు సురేష్, తెల్లాకుల శ్రీనివాస్, గుగులోతు పంతు, గుగులోతు నరేష్, బంధం శ్రీనివాస్ పాల్గొన్నారు.




## అమరుల త్యాగాలు మరువలేనివి



***మధిరటౌన్,జూన్22ప్రభాతవార్త***

తెలంగాణ రాష్ట్ర సాధన కోసం జరిగిన ఉద్యమపోరాటంలో ఆత్మబలిదానాలు చేసిన విద్యార్థులు,యువకుల త్యాగాలు వెలకట్టలేనివని పలువురు నివాళులర్పించారు. గురువారం దశాబ్ది ఉత్సవాలలో బాగంగా అమరవీరుల సంస్మరణదినాన్ని నిర్వహించారు. పట్టణంలోని అమరవీరుల స్థూపం వద్ద తెలంగాణరాష్ట్ర సాధనకోసం ఉద్యమపోరాటంలో పాలుపంచుకున్న జెఎసి,వివిధరాజకీయపార్టీలకు చెందిన నాయకులు, ఇతరులు, బిఆర్ఎస్‌పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, అధికారులు ఘననివాళులర్పించారు. ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలలలో అమరవీరులను స్మరిస్తూ మౌనంపాటించి నివాళులర్పించారు. మధిర మున్సిపాలిటీ ఛైర్‌పర్సన్ మొండితోకలత ఆధ్వర్యంలో కార్యాలయ అధికారులు,సబ్బంది, కౌన్సిలర్‌లు అమరుల త్యాగాలను స్మరిస్తూ నివాలుర్పించారు.

## ఫ్లోరెన్స్ నైటింగైల్ అవార్డు అందుకున్న ఏయన్‌యం

***అన్నపురెడ్డిపల్లి, జూన్ 22 , ప్రభాతవార్త***



అంతర్జాతీయ నర్సుల దినోత్సవం సందర్భంగా ఉత్తమసేవలందించిన నర్సులకు అందజేసే ప్రతిష్ఠాత్మక ఫ్లోరెన్స్ నైటింగైల్ అవార్డు మండల పరిధిలోని యర్రగుంట ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో విధులు నిర్వహిస్తున్న తేజావత్ సుశీలను వరించింది. ఈ సందర్భంగా గురువారం ఢిల్లీలోని రాష్ట్రపతి భవన్‌లో రాష్ట్రపతి ద్రౌపధిముర్ము చేతుల మీదుగా ఫ్లోరెన్స్ నైటింగైల్ అవార్డును ఆమె అందుకున్నారు. గత 26 సంవత్సరాలుగాఏజన్సీ ప్రాంతంలో నిస్వార్థంగా సేవలందించినందుకు ఆమెకు అవార్డు రావటంతో మండల ప్రజలు హర్షం వ్యక్తంచేశారు.

## ఘనంగా అమరవీరుల సంస్మరణా దినోత్సవం

***అన్నపురెడ్డిపల్లి, జూన్ 22 , ప్రభాతవార్త***



గురువారం అమరవీరుల సంస్మరణా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. యంపిడిఓ కార్యాలయంలో యంపిపి సున్నం లలిత అధ్యక్షతన ప్రత్యేక సమావేశం నిర్వహించి అమరవీరులకు2 నిమిషాలు మౌనం పాటించి, శ్రద్ధాంజలి ఘటించారు. యంపిపి మాట్లాడుతూ అమరవీరులత్యాగ ఫలితంగానే తెలంగాణాను సాధించటం జరిగిందని, ప్రజాస్వామిక పోరాటాలకు తలమానికం తెలంగాణాఉద్యమమన్నారు. అమరుల ఆశయాలకు స్ఫూర్తిగా, ప్రజల ఆత్మగౌరవానికి ప్రతీకగా తెలంగాణా నిలిచిందని, వారిఆశయాలకు నిదర్శనంగా దేశంలోనే తెలంగాణా రాష్ట్రం రోల్‌మోడల్‌గా నిలిచిందని కొనియాడారు. ఈ కార్యక్రమంలోతహశీల్దార్ భద్రకాళి, యంపిడిఓ అన్నపూర్ణ, వైస్ యంపిపి మామిళ్ళపల్లి రామారావు, సర్పంచ్‌లు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## అమరవీరులకు ఘననివాళులు

***బోనకల్ ప్రభాతవార్త:***

దశాబ్ది ఉత్సవాలలో గురువారం ఉదయం 11 గంటలకు అమరవీరుల సంస్మరణను పురస్కరించుకుని ప్రజా పరిషత్ కార్యాలయం నందు ప్రత్యేక సర్వసభ్య సమావేశం నిర్వహించడం జరిగింది. ఎంపీటీసీలు, ఇతర మండల స్థాయి అధికారులు, ఇతర ప్రభుత్వ విభాగాల సిబ్బంది, కార్యాలయ సిబ్బంది తెలంగాణ రాష్ట్ర సాధనలో తొలి, మలి, దశ ఉద్యమాలలో అసువులు బాసిన అమరవీరులకు రెండు నిమిషాలు మౌనం పాటించి నివాళులు అర్పించారు. అమరవీరుల సంస్మరణ తీర్మానం ఏకగ్రీవంగా ఆమోదించుట జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కంకణాల సౌభాగ్యం, తహసిల్దార్ రమణి, ఎంపీడీఓ వేణుమాధవ్, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.




# మధ్యాహ్న భోజన వర్కర్ల వేతనం పెంపై హామీ అమలు చేయాలి

**- సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు**



కొత్తగూడెం, జూన్ 22 - ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు మధ్యాహ్న భోజనం అందించే వర్కర్ల సమస్యలు పరిష్కారం కోసం కలెక్టరేట్ ఎదుట మధ్యాహ్న భోజన వర్కర్ల యూనియన్ ఏఐటీయూసీ జిల్లా సమితి ఆధ్వర్యంలో 36 గంటల నిరసన దీక్షను సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు ప్రారంభించారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు సొంత డబ్బులు పెట్టి అన్నం పెడుతున్న వంట కార్మికులకు గత ఏడాది కాలంగా బిల్స్ ఇవ్వకుండా ఇబ్బందులు పాలు చేయడం వల్ల ఆర్థికంగా తీవ్రంగా నష్టపోతు అప్పులు తీర్చలేక అవమానాలకు గురవుతున్నారని అన్నారు. ధనిక రాష్ట్రంలో పాఠశాల పిల్లలకు అన్నం పెట్టిన ఆడబిడ్డలకు డబ్బులు ఇవ్వలేని దుస్థితిలో ప్రభుత్వం ఉందా అని ప్రశ్నించారు. సీఎం కేసీఆర్ వంట కార్మికులకు రూ.2 వేలు వేతనం పెంచినట్లు హామీ ఇచ్చి నేటికీ అమలు చేయడం లేదని, ఇది దురదృష్టకరమని అన్నారు. కేరళ ప్రభుత్వం ఇస్తున్న రోజుకు రూ.600 వేతనంలా తెలంగాణలో కూడా అమలు చేయాలని కోరారు. సాబీర్‌పాషా, నరాటి ప్రసాద్, గుత్తుల సత్యనారాయణ, మున్నా లక్ష్మీకుమారి, విజయలక్ష్మి, దాసుల పుష్పావతి, అక్కి నర్సింహారావు, ధనలక్ష్మి, నిర్మల, మంగ, ఆకుల పద్మ తదితరులు పాల్గొన్నారు.

## ఒలంపిక్ రన్‌ని విజయవంతం చేయండి

కొత్తగూడెం స్పోర్ట్స్, జూన్ 22 - ప్రభాతవార్త:



రాష్ట్ర క్రీడా ప్రాధికార సంస్థ కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లా యువజన, క్రీడల కార్యాలయంలో తెలంగాణ స్టేట్ ఒలంపిక్ అసోసియేషన్ సంయుక్త ఆధ్వర్యంలో ఈ నెల 23వ తేదీన 37వ ఒలంపిక్ డే రన్ 2023 సందర్భంగా ఉదయం 6 గంటలకు ప్రకాశం స్టేడియం నుంచి రైల్వే స్టేషన్ వరకు ఒలంపిక్ రన్‌ని నిర్వహించడం జరుగుతుంది. దీని సందర్భంగా జిల్లా యువజన, క్రీడల అధికారి టీ.సీతారాం, తెలంగాణ స్టేట్ ఒలంపిక్ అసోసియేషన్ నుంచి కన్వీనర్‌గా వచ్చిన పుట్టా శంకరయ్య చేతుల మీదుగా ఒలంపిక్ జెండా టీషర్ట్ ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆఫీస్ అసిస్టెంట్ మేనేజర్ ఉదయ్ కుమార్, తిరుమలరావు, లక్ష్మయ్య, స్పోర్ట్స్ అసోసియేషన్ సెక్రటరీలు రమేష్, కాశీ హుస్సేన్, ఇమాం, శ్రీధర్, స్వాతిముత్యం, జాన్సన్ తదితరులు పాల్గొన్నారు.

## దశాబ్ది ఉత్సవాల పేరుతో ప్రజాధనం దుర్వినియోగం

**- టీపీసీసీ జనరల్ సెక్రటరీ ఎడవల్లి కృష్ణ**

కొత్తగూడెం, జూన్ 22 - ప్రభాతవార్త:




తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల పేరుతో బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రజా ధనాన్ని దుర్వినియోగం చేస్తుందని టీపీసీసీ జనరల్ సెక్రటరీ ఎడవల్లి కృష్ణ ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో గురువారం పట్టణంలో భారీ ర్యాలీ నిర్వహించారు. రావణాసురుడి ఆకారంలో ఉన్న సీఎం కేసీఆర్ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఎంజీరోడ్ నుంచి ఆర్డీవో కార్యాలయం వరకు ఈ ర్యాలీ జరిగింది. ఈ కార్యక్రమంలో రాయల శాంతయ్య, మల్లికార్జున్, నూకల రంగారావు, సకినాల వెంకటేశ్వరరావు, ఆంతోటి పాల్, పల్లపు వెంకటేశ్వర్లు, జలీల్, త్యాగరాజన్, ఆల్బర్ట్, కాలం నాగభూషణం, సైమన్, కొండం వెంకన్న, చాంద్‌పాషా, బద్ది కిషోర్, మతిన్ తదితరులు పాల్గొన్నారు.


## ఆశ్రమ పాఠశాలల్లో హాజరుశాతం పెంచాలి

చండ్రుగొండ, జూన్ 22 - ప్రభాతవార్త: గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాలల్లో విద్యార్థుల హాజరుశాతం పెంచాలని ఐటీడీఏ అకాడమిక్ మానిటరింగ్ అధికారి రమణయ్య అన్నారు. గురువారం స్థానిక ఎస్టీ బాలికల ఆశ్రమ పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. విద్యార్థులతో మాట్లాడారు. రోజువారి మెనూ అమలును అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులను పలు ప్రశ్నలు అడిగారు. ఈ కార్యక్రమంలో అలివేలు మంగతాయారు, సీఆర్టీఈ సునీత, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



## బీజేపీ నాయకుల ప్రచారం

జూలూరుపాడు, జూన్ 22 - ప్రభాతవార్త:



కేంద్ర ప్రభుత్వం 9 సంవత్సరాల్లో చేసిన అభివృద్ధి పనులను ఇంటింటికీ తిరుగుతూ ప్రచారంలో భాగంగా బీజేపీ కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యదర్శి చిలుకూరి రమేష్ ఆధ్వర్యంలో జూలూరుపాడు 95వ పోలింగ్ బూత్‌లో ప్రచారం చేశారు. ప్రధాని మోడీ గరీబ్ కల్యాణ్ అన్న యోజన ద్వారా 80 కోట్ల మందికి ఉచిత రేషన్ కేంద్ర ప్రభుత్వం అందజేస్తుందని, ప్రధానమంత్రి ఆవాస్ యోజన ద్వారా 3 కోట్ల పేద కుటుంబాలకు పక్కా ఇళ్లు నిర్మించిందని, 12 కోట్ల మంది రైతులకు ఏడాదికి 6 వేల ఆర్థిక సాయం అందజేస్తుందని అన్నారు. రాబోయే ఎన్నికల్లో బీజేపీ నాయకులను గెలిపించాలని, బీఆర్ఎస్‌కు చరమగీతం పాడాలని అనానరు. ఈ కార్యక్రమంలో చిలుకూరి రమేష్; సిరిపురపు ప్రసాద్, పుల్లారావు, కృష్ణ, కిరణ్, అప్పయ్య, నాగేశ్వరరావు, సత్యనారాయణ పాల్గొన్నారు.




## అమరుల ఆశయాలను నెరవేరుస్తున్న సీఎం

పాల్వంచ, జూన్ 22 - ప్రభాతవార్త: ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం కోసం ప్రాణ త్యాగాలు చేసి అమరులైన వారి ఆశయాలను నెరవేర్చే విధంగా సీఎం కేసీఆర్ పరిపాలన సాగిస్తున్నారని డీసీఎంఎస్ వైస్ ఛైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా చివరి రోజు గురువారం అమరవీరుల సంస్మరణ దినోత్సవం నిర్వహించారు. పాల్వంచ మండల ప్రజా పరిషత్‌కార్యాలయంలో ఎంపీపీ మడివి సరస్వతి అధ్యక్షతన జరిగిన సమావేశంలో అమరవీరులకు నివాళులర్పించారు.తెలంగాణ కోసం 1300 మంది అమరులయ్యారని, వారి త్యాగాల ఫలితంగా ఏర్పడిన తెలంగాణను సీఎం కేసీఆర్ అన్ని రంగాల్లో అభివృద్ధి పరుస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో అప్పారావు, ఎంపీపీ మడివి సరస్వతి, వైస్ ఎంపీపీ మార్గం గురవయ్య, ఎంపీవో నారాయణ, ఏపీఎం రాంబాబు, ఏపీవో రంగా, పలువురు ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, పంచాయతీ కార్యదర్శులుపాల్గొన్నారు.

## ప్రాథమిక ఉన్నత పాఠశాలకు రోటరీ ఆధ్వర్యంలో మౌలిక వసతుల కల్పన

బూర్గంపహాడ్ ప్రభాతవార్త:



ఐటీసీ అనుబంధ సంస్థ అయినా రోటరీ క్లబ్ ఆఫ్ ఇన్ భద్ర సారపాక వారి ఆధ్వర్యంలో రోటరీ గ్రామ వికాస్ కార్యమములో భాగంగా ముసలిమడుగు ప్రాథమిక ఉన్నత పాఠశాలలో దాదాపుగా రూ.49లక్షల వ్యయంతో అభివృద్ధి పనులను పూర్తి చేశారు. ఈ ప్రాజెక్టులో భాగంగా పాఠశాల ప్రహరీ గోడ అభివృద్ధి, గ్రౌండ్ లెవెల్ నుండి ఎత్తు పెంపు, మంచినీటి సదుపాయం కల్పన, డ్రైన్ సిస్టం అభివృద్ధి, పాఠశాల భవనాలకు రంగులు కల్పించటం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఐటీసీ యూనిట్ హెడ్ సిద్ధార్థ మహంతి పాల్గొని శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. రోటరీ అధ్యక్షులు టి.సూర్యభాస్కరరావు, కార్యదర్శి డాక్టర్ విజయ్‌కుమార్ ఆధ్వర్యంలో రోటరీ చేస్తున్న విశిష్ట సేవలను గురించి మండలంలోని పాఠశాలలోని చేసిన అభివృద్ధి గురించి కొనియాడారు. తదుపరి రోటరీ అధ్యక్షులు టి.సూర్యభాస్కరరావు మాట్లాడుతూ.. దాతలు ఐటీసీ పీఎస్‌పిడి యాజమాన్యానికి, యూవి రావుకి, దుర్గప్రసాద్‌కి, వెంకటేశ్వరరావుకి, ఏసోబ్‌కి, ఈ కార్యక్రమానికి సహకరించిన ప్రతి ఒక్కరికి తన కృతజ్ఞతలు తెలియజేశారు. రోటరీ క్లబ్, దాతలు, గ్రామ సర్పంచ్ సహాయ సహకారాలతో పాఠశాలలో నీటి సదుపాయం, పాఠశాల యొక్క గేటు, డ్రైనేజ్ సిస్టం, ప్లే గ్రౌండ్, పాఠశాల భవనాలకు రంగులు వల్ల గ్రామంలోని పాఠశాలకు కొత్త కళ ఏర్పడిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సాయిరాం, మరాదన శ్రీనివాస్, ఎన్.సత్యనారాయణ, పాకాల దుర్గప్రసాద్, సుధాకర్‌రెడ్డి, బసప్ప రమేష్, మహేష్‌రెడ్డి, ప్రసాద్, శ్రీకాంత్‌రెడ్డి, అరుణ్‌సాయి, గ్రామసర్పంచ్ వెంకటరమణ, ఉపసర్పంచ్, మొరంపల్లి బంజార ప్రధానోపాధ్యాయులు వెంకటేశ్వర్లు, ముసలిమడుగు ప్రాథమిక ఉన్నత పాఠశాల హెడ్ మాస్టర్, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు ప్లేట్లు పంపిణీ

దుమ్ముగూడెం, ప్రభాతవార్త : మండల పరిధిలోని చింతగుప్ప గ్రామపంచాయతీ తోగ్గూడెం గ్రామంలో ఉన్న ట్రైబల్ వెల్ఫేర్ జీపీఎస్ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు గురువారం ప్లేట్‌లను పంపిణీ చేశారు. చింతగుప్ప గ్రామపంచాయతీ సర్పంచ్ కట్టం కృష్ణ చేతులమీదుగా విద్యార్థులకు ఈ ప్లేట్‌ల పంపిణీ కార్యక్రమం జరిగింది. మన ఊరు మన బడి ద్వారా పాఠశాల అభివృద్ధి చెందిందని, పాఠశాలలోని మౌళిక సదుపాయాలను, గ్రామస్తుల సహకారంతో అభివృద్ధి చేసుకోవాలని ఆయన అన్నారు. గ్రామంలోని పెద్దల సహకారంతో స్కూల్ పిల్లలకు ప్లేట్‌లు పంపిణీ చేశామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్యదర్శి వెంకట్, హెచ్.ఎం.బీ.రవి, ఉపాధ్యాయులు నరేందర్, బుల్లెమ్మ, ముద్దరాజు, ముత్తయ్య, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారంలో పాలకులు పూర్తిగా విఫలం

**- బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్**

*పాల్వంచ, జూన్ 22 - (ప్రభాతవార్త):*
ప్రజా సమస్యలు పరిష్కరించడంలో పాలకులు పూర్తిగా విఫలమయ్యారని బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్ విమర్శించారు. గురువారం పార్టీ శ్రేణులతో కలిసి బీఎస్పీ జెండా ఎజెండా కార్యక్రమంలో భాగంగా మండల పరిధిలోని రేగులగూడెం గ్రామంలో పాదయాత్ర నిర్వహించి కరపత్రాలు పంపిణీ చేశారు. గ్రామాల్లో రోజుల తరబడి తాగునీరు రాకున్నా పట్టించుకునే నాథుడే కరువయ్యారని, మిషన్ భగీరథ, మిషన్‌కాకతీయ అంటూ ప్రచారం చేసుకుంటున్న ప్రభుత్వం నియోజకవర్గ ప్రజలకు మంచినీటిని అందించడంలో విఫలమైందన్నారు. నేటికీ



గ్రామాల్లో విద్య, వైద్యం అందని ద్రాక్షలాగే మిగిలిందన్నారు. ఎన్నికలు సమీపిస్తున్నాయని తెలిసే దశాబ్ది ఉత్సవాల పేరుతో ప్రజలను మభ్య పెట్టేందుకు బీఆర్ఎస్ సర్కార్ పూనుకుంటుందని అన్నారు. కొత్తగూడెం నియోజకవర్గంలో అభివృద్ధి ఏ మాత్రం జరగడం లేదని ప్రజల కనీస అవసరాలు కూడా తీర్చేందుకు పాలకులకు సమయం సరిపోవడం లేదని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సలహాదారు గంధం మల్లికార్జున్‌రావు, సాయి, ఆలెం సునీల్, ఆకాష్, కల్యాణ్ తదితరులు పాల్గొన్నారు.




## ఇందిరానగర్ కాలనీ ప్రభుత్వ పాఠశాలలో అమరవీరుల కోసం ప్రతిజ్ఞ

*లక్ష్మీదేవిపల్లి, జూన్ 22 - (ప్రభాతవార్త):*



తెలంగాణ దశాబిద ఉత్సవాల్లో భాగంగా అమరవీరుల దినోత్సవం జరిగింది. విద్యాశాఖ ఆదేశాల మేరకు లక్ష్మీదేవిపల్లి మండలం శ్రీనగర్‌కాలనీ గ్రామ పంచాయతీలోని ఇందిరానగర్‌కాలనీ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో అమరవీరుల త్యాగాలను స్మరిస్తూ విద్యార్థులతో ప్రతిజ్ఞ కార్యక్రమాన్ని నిర్వహించి అమరవీరులకు ఘనంగా నివాళులర్పించారు. వారి ఆత్మశాంతి కోసం మౌనం పాటించారు. హెచ్ఎం మేకల జ్యోతిరాణి, శ్రీనగర్‌కాలనీ ఉప సర్పంచ్ లగడపాటి రమేష్‌చంద్, ఎస్ఎంసీ చైర్మన్ చాంద్‌పాషా, టీచర్ శౌరి ఇన్నయ్య, ఎస్ఎంసీ సభ్యులు పాల్గొన్నారు.

## హత్యకేసులో జీవితఖైదు

*కొత్తగూడెం లీగల్, జూన్ 22 - (ప్రభాతవార్త):*
హత్యకేసులో జీవితఖైదు విధిస్తూ జిల్లా ప్రధాన న్యాయమూర్తి వసంత్ పాటిల్ గురువారం తీర్పు చెప్పారు. కేసు వివరాలిలా ఉన్నాయి... పినపాక మండలం ఉల్వచెలకకు చెందిన మలకం రజిత తన భర్త లక్ష్మణ్, తన భర్తకు వరుసకు చెల్లెలు అయిన తోలెం సుమలత ఇంటికి వెళ్లోస్తుండేవాడు. కరకగూడెం మండలం కౌలూరుకు చెందిన పర్షిక అర్జున్‌కు వివాహమై తన భార్య చనిపోయిందని మరో పెళ్లి చేసుకున్నప్పటికీ తన రెండో భార్య వదిలేసిందని, తనకు వరుసకు మరదలైన సుమలత ఇంటికి లక్ష్మణ్ వెళ్లి వస్తుండటం, సుమలతను తనకు దూరం చేస్తారేమోనని రెండుమూడుసార్లు వారి మధ్య గొడవలు కూడా జరిగాయి. 2019 ఆగస్టు 31న రాత్రి 7 గంటలకు తనభర్త లక్ష్మణ్ తోలం విజయకుమార్‌తో కలిసి రాత్రి 10.30 గంటలకు ఇద్దరు కలిసి ఇంటికి వస్తుండగా తనతో తెచ్చుకున్న కత్తితో మలకం లక్ష్మణ్‌ను పక్కటెముకలపై పొడిచాడని అంతలో అడ్డుకోబోయిన విజయకుమార్‌ను వీపు వెనకాల పొడిగి పారిపోయాడు., అని వెంటనే అక్కడున్న మల్కం ప్రసాద్ సమాచారం ఇవ్వగా 108 అంబులెన్స్ ద్వారా భద్రాచలం ఏరియా ఆస్పత్రికి తరలించారు. సెప్టెంబర్ 1న ఉదయం 10 గంటలకు చనిపోయాడని అప్పటి పీఎస్ కరకగూడెం సబ్ ఇన్‌స్పెక్టర్ రాజకుమార్‌కు ఫిర్యాదు చేయగా ప్రథమ సమాచార రిపోర్టు నమోదు చేసుకున్నారు. అప్పటి ఏడూళ్ల బయ్యారం సర్కిల్ ఇన్‌స్పెక్టర్ రమేష్ సదరు అర్జున్‌పై కోర్టులో ఛార్జిషీట్ దాఖలు చేశారు. కోర్టులో 14 మంది సాక్షుల విచారణ అనంతరం ఐపీసీ 302 ప్రకారం జీవిత ఖైదు, వెయ్యి రూపాయలు జరిమానా విధించారు. ఐపీసీ 307 ప్రకారం ఐదు సంవత్సరాలు కఠిన కారాగార శిక్ష విధించారు.

## ముగిసిన పోలీస్ అభ్యర్థుల సర్టిఫికెట్ల పరిశీలన

**- హాజరైన 3390 మంది అభ్యర్థులు**

*కొత్తగూడెం క్రైం, జూన్ 22 - (ప్రభాతవార్త):*
జిల్లా నుంచి ఎస్సై, కానిస్టేబుల్ ఉద్యోగాల కోసం ఎంపికైన 4 వేల మంది అభ్యర్థులకు గాను ఈ నెల 14 నుంచి 22వ తేదీ వరకు సర్టిఫికెట్ల పరిశీలన కార్యక్రమం జరిగింది. 3390 మంది హాజరుకాగా 410 మంది గైర్హాజరైనట్లు ఎస్పీ వినీత్ తెలిపారు. ఇందులో 45 మంది అనర్హులుగా తెలిపారు. జిల్లా కేంద్రంలోని సీఈఆర్ క్లబ్‌లో ఈ ప్రక్రియ అభ్యర్థులకు కేటాయించిన తేదీల ప్రకారం చేపట్టడం జరిగిందన్నారు. అభ్యర్థులు తమ ఒరిజినల్ సర్టిఫికెట్లతో ఈ ప్రక్రియకు హాజరయ్యారు. హాజరైన కొంత మంది అభ్యర్థులు ఉద్యోగాల కోసం అప్లై చేసుకునే సమయంలో చేసిన పొరపాట్లను సరిదిద్దుకోవడానికి కూడా తెలంగాణ స్టేట్ లెవల్ పోలీస్ రిక్రూట్‌మెంట్ బోర్డు వెసలుబాటు కల్పించింది. అభ్యర్థులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా ఈ ప్రక్రియను పూర్తి చేయడం జరిగిందన్నారు.

## జెడ్పీ కార్యాలయంలో అమరుల సంస్మరణ కార్యక్రమం

*కొత్తగూడెం, జూన్ 22 - (ప్రభాతవార్త):*
తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా గురువారం అమరవీరుల సంస్మరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. జెడ్పీ కార్యాలయంలో వైస్ చైర్మన్ కంచర్ల చంద్రశేఖర్‌రావు పాల్గొని అమరవీరుల చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. జెడ్పీ సీఈవో విద్యాలత, ఉప ముఖ్య కార్యనిర్వహణాధికారి నాగలక్ష్మీ, ప్రజా ప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

## బదిలీపై వెళ్తున్న జీఎంకు సన్మానం

*కొత్తగూడెం, జూన్ 22 - (ప్రభాతవార్త):*



బదిలీపై వెళ్తున్న జీఎం జక్కం రమేష్‌ను ఏరియా వర్క్‌షాప్‌లో హెచ్‌వోడీ టి.శ్రీకాంత్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. గజమాలతో సత్కరించారు. పుష్పగుచ్ఛాలు అందించారు. శాలువ కప్పి సన్మానించారు. టీబీజీకేఎస్ ఏరియా ఉపాధ్యక్షుడు ఎండీ రజాక్, ఏజీఎం పర్సనల్ సామ్యూల్ సుధాకర్, ఎస్ఎస్‌వో రమణారెడినడ, ఇంజనీర్లు అనీల్, ఉపేందర్‌బాబు, సత్తార్‌పాషా, పొదిలశ్రీనివాసరావు, వై.రవి, రమేష్‌బాబు, భానుచందర్, వెంకట్రాం, అల్లి విల్సన్, ఎం.అశోక్, ప్రవీణ్‌కుమార్, మధు కృష్ణ, పవన్‌కుమార్, రాంచందర్, బాబుదీన్, శామ్యూల్ సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ కార్యాలయంలో అమరవీరులకు నివాళి



*కొత్తగూడెం మున్సిపాలిటీ, జూన్ 22 - (ప్రభాతవార్త):*
తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలను ముగింపు సందర్భంగా మున్సిపల్ కార్యాలయంలో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. రాష్ట్ర సాధన కోసం వీరోచితంగా పోరాడి అమరులైన వారి త్యాగాలను స్మరించుకొని వారికి శ్రద్ధాంజలి ఘటించి అమరుల స్మృతిలో రెండు నిమిషాలు మౌనం పాటించి అమరులకు సంస్మరణ తీర్మానం చేశారు. వారు చేసిన త్యాగాలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ కాపు సీతాలక్ష్మీ, కమిషనర్ రఘు, మున్సిపల్ మేనేజర్, టీపీఎస్, మున్సిపల్ సిబ్బంది, కౌన్సిలర్లు పాల్గొనారు.

## అమరవీరులకు ఘన నివాళి

*లక్ష్మీదేవిపల్లి, జూన్ 22 - (ప్రభాతవార్త):*



తెలంగాణ రాష్ట్రం కోసం అమరులైన అమరవీరులను స్మరిస్తూ ప్రగతి మైదాన్‌లో అమరవీరుల స్థూపం వద్ద ప్రజాప్రతినిధులు శ్రద్ధాంజలి ఘటించారు. ఎంపీటీసీల సంఘం, బీసీ సంక్షేమ సంఘం శ్రీనగర్ సీనియర్ ఎంపీటీసీ కొల్లు పద్మ మాట్లాడుతూ... అమరవీరుల కుటుంబాలకు సరైన రీతిలో గుర్తింపు సముచిత స్థానం కల్పించిన ఘనత సీఎం కేసీఆర్‌దేనని అన్నారు. తెలంగాణ అమరవీరులను స్మరిస్తూ శ్రీకాంత్ చారి తల్లి శంకరమ్మను ఎమ్మెల్సీ ఇచ్చినందుకు సీఎం కేసీఆర్‌కు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీలు తరాల రాంమూర్తి, భూక్యా స్వాతి, కొల్లు కొండలరావులు పాల్గొన్నారు.


## జూన్ నుంచి కొత్త వేతనాలు అమలు చేయాలని బీఎంఎస్ విజ్ఞప్తి

*కొత్తగూడెం, జూన్ 22 - (ప్రభాతవార్త):*
కేంద్ర బొగ్గుగనుల శాఖ మంత్రివర్యులు ప్రహ్లాద్ జోషి విదేశీ పర్యటన నుంచి వచ్చిన వెంటనే బొగ్గుగని కార్మికులకు 11వ వేతన ఒప్పందం ఆమోదం తెలుపుతూ ఫైల్‌పై సంతకం చేసిన విషయం విధితమే. ఈ రోజు కేంద్ర బొగ్గు మంత్రిత్వ శాఖ కార్యదర్శి జూన్ నెల నుంచి కొతనత జీతాలు అమలు చేయాలని ఆదేశాలు జారీ చేస్తూ ఆ ఫైల్‌ను కోలిండియా చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్‌కు పంపించారు. కోలిండియా యాజమాన్యం ఈ నెల నుంచి కొత్త జీతాలు అమలు చేసేందుకు నిర్ణయం జరుగుతుందని బీఎంఎస్ జాతీయ నాయకులు కే.లక్ష్మారెడ్డి తెలిపారు. కావున సింగరేణి యాజమాన్యం జూన్ నెల నుంచి కొత్త జీతాలు అమలు చేసేందుకు తగిన చర్యలు తీసుకోవాలని బీఎంఎస్ ఏబీకేఎంఎస్ కార్యదర్శి మాధవ్‌నాయక్ విజ్ఞప్తి చేశారు.

# ఆపన్నహస్తం కోసం ఎదురుచూపు

- బోన్ క్యాన్సర్‌తో ఏడాదిగా మంచానికే పరిమితమైన కొడుకు
- ఆటో నడుపుతూ కుటుంబ పోషణ
- మెరుగైన వైద్యం చేయించే స్థోమత లేక ఆర్థిక ఇబ్బందులు
- దాతల కోసం ఎదురుచూస్తున్న కుటుంబం







***చుంచుపల్లి, జూన్ 22 - ప్రభాతవార్త:*** "ఆయనో ఆటో డ్రైవర్... ఆటో నడుపుతూనే కుటుంబాన్ని పోషించారు... ఇద్దరు కుమార్తెలు... ఒక కుమారుడికి విద్యాబుద్ధులు నేర్పించారు... తాను ఆర్థికంగా ఇబ్బందులు పడినా సరే తన పిల్లలకు మంచి భవిష్యత్తు ఇవ్వాలని పరితపించే మధ్యతరగతి తండ్రి... తన స్థోమతకు మించి ఎక్కువగానే పిల్లలను పెంచి పెద్ద చేశారు... వచ్చిన సంపాదనలో కొంచెం కుటుంబ పోషణకు ఖర్చు చేసి మిగిలిన కొంచెం డబ్బులను కూడబెట్టి పిల్లల భవిష్యత్తు కోసం వినియోగించారు... పిల్లలకు చేతికందారు... ఇక తన ఇబ్బందులు తొలగాయి... తాను హాయిగా ఉండొచ్చు... ఇద్దరు ఆడపిల్లలకు ఎలాగోలా పెళ్లిళ్లు చేసి అత్తారిళ్లకు పంపించేశాను... కొడుక్కి కూడా పెళ్లి చేశాను.. ఇక శేష జీవితాన్ని హాయిగా మనవలు, మనువరాళ్లతో గడపాలని ఆశించాడు ఆ తండ్రి... కానీ కొడుక్కి పెళ్లై ఏడాది కాకుండానే చేతికందిన కొడుకు మంచాన పడ్డాడు... అప్పటి వరకు సంతోషాలతో నిండిన ఆ కుటుంబం ఒక్కసారిగా కన్నీటి పర్యంతమైంది... ఎప్పుడు చలాకీగా... ఒక హీరోలా.. ఉండే కొడుకు ఉన్నట్టుండి అనారోగ్యానికి గురికావడంతో ఆ తల్లిదండ్రులు మౌన రోధనలకు అవధుల్లేకుండా పోయాయి... అందినకాడిని అప్పులు తీసుకొచ్చి బాగు చేయించాలని చూశారు... కానీ ఆ పేద కుటుంబానికి పెద్ద జబ్బు వచ్చి పడింది... బహు కొద్ది మందికి వచ్చే బోన్ క్యాన్సర్ ఆ యువడికి ఎటాక్ అయింది... తాను 24 గంటలు ఆటో నడిపినా కుటుంబ పోషణ, చిన్నచిన్న అప్పులు పోను మందుల కోసం కూడా డబ్బులు మిగలడం లేదంటూ వారు విలవిల్లాడుతున్నారు... ఆపన్న హస్తం కోసం ఎదురుచూస్తున్నారు..."

చుంచుపల్లి బాబూక్యాంప్‌నకు చెందిన పెరక రాజేష్, స్వరూప దంపతులకు ముగ్గురు పిల్లలు. వారిలో ఇద్దరు ఆడపిల్లలకు పెళ్లిళ్లు చేశారు. ఉన్న ఒక్కగానొక్క కొడుకు తమకు చేతికందాడు... ఇక ఆర్థిక ఇబ్బందులు ఉండవని అనుకుంటున్న తరుణంలో వారి కుమారుడు పెరక రాహుల్‌కు బోన్ క్యాన్సర్ వచ్చింది. పెళ్లి అయిన ఏడాదిలోనే ఈ జబ్బు బయట పడింది. ఉన్నట్టుండి ఒక కాలు బాగా వాపు రావడంతో వైద్యులకు చూపించగా బోన్ క్యాన్సర్‌గా నిర్ధారించారు. ఇది విన్న ఆ కుటుంబం మొత్తం నిర్ఘాంతపోయారు. ఏం చేయాలో తెలియని స్థితి. తాను ఇన్ని సంవత్సరంలో తన ఆటోపై కుటుంబాన్ని పోషించుకుంటున్నానని, తన కుమారుడికి మెరుగైన వైద్యం చేయించలేని స్థితిలో ఉన్నానని, దాతలు తమ దీన స్థితిని చూసి తమకు సాయం చేయాలంటూ ఆ తల్లిదండ్రులు వేడుకుంటున్నారు. దాతలు ఎవరైనా సాయం చేయాలనుకుంటే 7993595920 నంబర్‌కు ఫోన్ పే, గూగూల్ పే ద్వారా కానీ ఆర్థిక సాయం అందించాలని వారు వేడుకుంటున్నారు.

## రోటరీ క్లబ్ ఆఫ్ ఇన్ భద్ర వారి ఆధ్వర్యంలో రూ.1లక్ష ఆర్థిక సాయం

***సారపాక, ప్రభాతవార్త:***




ఐటీసీ అనుబంధ సంస్థ అయినా రోటరీ క్లబ్ వారి ఆధ్వర్యంలో సారపాక గ్రామానికి చెందిన నరసింహారావు ఐటీసీ గెస్ట్ హౌస్ నందు పూల్ కార్ డ్రైవర్‌గా పని చేస్తూ జీవనం సాగిస్తున్నాడు. గత కొంతకాలంగా వెన్ను పూస నొప్పితో బాధపడుతున్న నరసింహారావు, హైదరాబాద్ హాస్పిటల్ శాస్త్ర చికిత్స చేయించుకోని కుటుంబ పోషణ బాధ్యత భారంగా మారటంతో రోటరీ క్లబ్ ఆఫ్ ఇన్ భద్రను సంప్రదించారు. వెంటనే స్పందించిన రోటరీ అధ్యక్షులు టి.సూర్యభాస్కర రావు, కార్యదర్శి డాక్టర్ విజయ్‌కుమార్‌లు నరసింహారావు కుటుంబ పోషణ, వైద్య ఖర్చులన నిమిత్తం రూ.1లక్ష రోటరీ తరపున ఫండ్స్‌ను రైస్ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఐటీసీ పిఎస్పిడీ యూనిట్ హెడ్ సిదార్థర్థ్ మహంతి పాల్గొని చెక్కును నరసింహారావకు అందజేశారు. తదుపరి రోటరీ చేస్తున్న కార్యక్రమాలను అభినందించారు. ఈ సందర్భంగా రోటరీ అధ్యక్షుడు టిఎస్ భాస్కరరావు మాట్లాడుతూ.. నరసింహ రావు త్వరగా కోలుకోవాలని ఆ దేవుని ప్రార్థిస్తూ, దాతలు ముందుకు వచ్చి వారికి సహాయం చేయవలసిందిగా అభ్యర్థించారు. ఈ కార్యక్రమానికి చెంగల్‌రావు, సాయిరాం, మరదన శ్రీనివాస్, చాంద్ బాషా, సత్యనారాయణ, నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

## అమరుల త్యాగఫలం ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం

- ప్రతీ రంగంలో తెలంగాణ అద్భుత ప్రగతి సాధించింది
- దశాబ్ది ఉత్సవాల ముగింపులో విప్ రేగా కాంతారావు, ఎమ్మెల్యే వనమా
- పాల్గొన్న కలెక్టర్ అనుదీప్, ఎస్పీ వినీత్

***కొత్తగూడెం, జూన్ 22 - ప్రభాతవార్త:***



రాష్ట్ర సాధనలో అమరుల త్యాగాలు మరువలేనివని ప్రభుత్వ విప్ రేగా కాంతారావు అన్నారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా గురువారం ప్రగతి మైదానంలో అమరవీరుల స్థూపం వద్ద ఘన నివాళులర్పించారు. పూలమాలలు వేసి వారి త్యాగాలను మననం చేసుకున్నారు. రెండు నిమిషాలు మౌనం పాటించారు. అనంతరం ఐడీవోసీ కార్యాలయంలో జరిగిన అమరవీరుల సంస్మరణ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. తొలిమలి దశ ఉద్యమాల్లో రాష్ట్ర సాధన కోసం ప్రాణాలను లెక్క చేయకుండా అనేక మంది త్యాగధనుల ఉద్యమంలో పాల్గొన్నారని, వారి త్యాగాల ఫలితంగారాష్ట్రం ఏర్పడిందని అన్నారు. ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు మాట్లాడుతూ... 14 సంవత్సరాల పాటు సీఎం కేసీఆర్ నాయకత్వంలో జరిగిన తెలంగాణ ఉద్యమంలో అన్ని వర్గాల ప్రజలు పాల్గొన్నారని, రాష్ట్ర సాధనలో మహనీయులు అందించిన సహాయసహకారాలు స్ఫూర్తితో సీఎం కేసీఆర్ తెలంగాణ ఉద్యమ వేడిని ఢిల్లీకి తాకే విధంగా పోరాడారని అన్నారు. కలెక్టర్ అనుదీప్, ఎస్పీ వినీత్, జెడ్పీ వైస్ చైర్మన్ కంచర్ల చంద్రశేఖర్‌రావు, మున్సిపల్ చైర్‌పర్సన్ కాపు సీతాలక్ష్మీ పాల్గొన్నారు.

# పంచాయతీ ట్యాంకర్ పరుల కోసమా...?

- హరితహారంలో నాటిన మొక్కల సంరక్షణ గాలికి...
- వేసవిలో నీళ్లు అందక ఎండిపోతున్న హరితహారం మొక్కలు
- రాచన్నగూడెం పంచాయతీ పనితీరు ఇది







***ములకలపల్లి, జూన్ 22 ప్రభాతవార్త :*** తెలంగాణ ప్రభుత్వం పంచాయతీలకు హరితహారం మొక్కలకు నీటిసరఫరా నిమిత్తం ట్రాక్టర్‌తో పాటు ట్యాంకర్ కొనుగోలు చేసి ఇస్తే పంచాయతీ ప్రజాప్రతినిధులు మాత్రం ట్యాంకర్లు పరుల అవసరాల కోసం వినియోగిస్తూ ప్రభుత్వానికి చెడ్డపేరు తెస్తున్నారు. ములకలపల్లి మండలంలోని ఓ పంచాయతీకి సంబంధించిన ట్యాంకర్‌ను అదే పంచాయతీలోని గ్రామంలో నిర్మించే సెల్‌టవర్ నిర్మాణ పనులకు వినియోగిస్తున్న తీరు పలువురిని విస్మయానికి గురిచేసింది. వివరాలిలా ఉన్నాయి. మండల పరిధిలోని రాచన్నగూడెం పంచాయతీలో ప్రభుత్వం కొనుగోలు చేసి ఇచ్చిన వాటర్ ట్యాంకర్‌ను అదే పంచాయతీలోని జిన్నెలగూడెంలో ఓ ప్రదేశంలో నిర్మిస్తున్న బీఎస్ఎన్ఎల్ సెల్‌టవర్ కోసం నీటిని సరఫరా చేసేందుకు గత నాలుగు రోజులుగా అక్కడే ఉంచారు. దీంతో ప్రతిరోజూ హరితహారం కింద నాటిన మొక్కలకు పంచాయతీ ట్రాక్టర్‌కు అనుసంధానంగా ఉన్న ఈ ట్యాంకర్ ద్వారా నీటి సరఫరా చేయాల్సి ఉండగా ఇక్కడ టవర్ నిర్మాణ పనులకు ఉంచడంతో మొక్కలు ఎండిపోయే దశకు చేరుకున్నాయి. కొన్ని చోట్ల హరితహారం మొక్కలు సైతం నీరు సరిగా సరఫరా చేయకపోవడంతో ఎండిపోయిన దాఖలాలు లేకపోలేదు. అసలే వేసవి కావడంతో మానవమాత్రులకే దాహం అందకపోతే చనిపోయే పరిస్థితి ఉండగా నోరులేని మొక్కలకు మాత్రం నరందకపోతే పరిస్థితి ఏమిటని స్థానిక ప్రజలు మండిపడుతున్నారు. పంచాయతీలో అధికారులు, ప్రజాప్రతినిధుల పనితీరు బాగోలేదని, ముఖ్యమంత్రి కేసీఆర్ ఎంతో లక్ష్యంతో చేపట్టిన హరితహారంలో మొక్కలను బతికించాల్సిందిపోయి ఇలా నిర్లక్ష్యంతో వాటి చావుకు కారణమవుతున్న వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ విషయమై 'ప్రభాతవార్త' పంచాయతీ కార్యదర్శి కృష్ణను వివరణ కోరగా ఈ విషయం నా దృష్టికి రాలేదని, పంచాయతీ ట్రాక్టర్‌కు అనుసంధానంగా ఉన్న వాటర్ ట్యాంకర్‌ను నాకు తెలియకుండా సెల్‌టవర్ పనులకు వాడుతున్నారని ఇప్పుడే తెలిసిందని, సంబంధిత వ్యక్తులపై చర్యలు తీసుకుంటామని వివరణ ఇచ్చారు. అదేవిధంగా ఎంపీవో లక్ష్మయ్యను వివరణ కోరగా నాకు తెలియదు...నా దృష్టికి రాలేదు. పంచాయతీ సర్పంచ్, కార్యదర్శిని అడిగి తెలుసుకుని తప్పు జరిగితే వారిపై శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని వివరణ ఇచ్చారు. ఇదిలా ఉండగా ఎవరికి వారే పొంతన లేని సమాధానాలతో పాటు అసలు సంబంధంలేదన్నట్లుగా మాట్లాడటం విడ్డూరంగా ఉంది.

# మెడికల్ కాలేజ్ నిర్మాణ పనుల్లో వేగం పెంచాలి

**జిల్లా కలెక్టర్ వీపి. గౌతమ్**

ఖమ్మం, జూన్ 22, (ప్రభాతవార్త):

ప్రభుత్వ వైద్య కళాశాల నిర్మాణ పనులలో వేగం పెంచాలని జిల్లా కలెక్టర్ వీపి. గౌతమ్ అన్నారు. గురువారం జిల్లా కలెక్టర్, పాతన కలెక్టరేట్‌లో ప్రభుత్వ వైద్యశాల ఏర్పాటుకు చేపడుతున్న పునర్‌నిర్మాణ పనులను క్షేత్ర స్థాయిలో తనిఖీ చేశారు. టీచింగ్ గది, ఫిజియాలజీ ల్యాబ్, హేమటాలజీ ల్యాబ్,బయో కెమిస్ట్రీ, మ్యూజియం లెక్చర్ హాల్, పరిపాలనా కార్యాలయం తదితరాలను పరిశీలించారు. పనుల పురోగతి వివరాలను అడిగి తెలుసుకున్నారు. అధికారులు స్పందిస్తూ ఈ నెలాఖరులోగా వైద్య కళాశాలకు సంబంధించిన పనులు జులై మొదటి వారంలోగా పూర్తి అవుతాయని తెలిపారు. ప్రతి



రోజు పనులు జరగాలని, వర్కర్లను పెంచాలని, అనుకున్న సమయానికి పనులు పూర్తి చేయాలని కలెక్టర్ అన్నారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారులు, పనులు నిర్వహణ కాంట్రాక్టర్ తదితరులు ఉన్నారు.

# ఉత్సవాల పేరుతో పార్టీ ప్రచార కార్యక్రమాలు

**-వేల కోట్ల ప్రజా ధనం వృధా**

**-మాజీ పార్లమెంటు సభ్యులు వి.హనుమంత్‌రావు**

**-నగర కాంగ్రెస్ ఆధ్వర్యంలో ప్రభుత్వ దిష్టి బొమ్మ దహనం**

ఖమ్మం కార్పొరేషన్ (ప్రభాతవార్త):

దశాబ్ది ఉత్సవాల పేరుతో బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రజాధనం వృధా చేస్తుందని మాజీ పార్లమెంటు సభ్యులు వి.హనుమంత్‌రావు ఆరోపించారు. ఏఐసీసీ, టీపీసీసీ ఇచ్చిన పిలుపు మేరకు గురువారం ఖమ్మం నగరంలో చర్చి కాంపౌండ్ సెంటర్లో బీఆర్ఎస్ చేస్తున్న దశాబ్ది ఉత్సవాలను నిరసిస్తూ ప్రభుత్వ దిష్టి బొమ్మ దహనం కార్యక్రమం నిర్వహించారు. నగర కాంగ్రెస్ అధ్యక్షులు, పీసీసీ సభ్యులు మహమ్మద్ జావేద్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, రాష్ట్ర మహిళా కాంగ్రెస్



అధ్యక్షురాలు సునిత రావు పాల్గొని, మాట్లాడుతూ.. తెలంగాణ ప్రజలను దగా చేసిన బీఆర్ఎస్‌కు దశాబ్ది ఉత్సవాలను చేసే అర్హత లేదని, ఇచ్చిన హామీలు అమలు చేయకుండా ఉద్యమ ఆకాంక్షలను తుంగలో తొక్కారని అన్నారు. తెలంగాణలో అన్ని వర్గాల ప్రజలు అభివృద్ధి చెందాలంటే అది కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమవుతుందని తెలిపారు. అనంతరం ప్రభుత్వ దిష్టి బొమ్మ దహనం చేస్తున్న సమయంలో పోలీసులకు కాంగ్రెస్ శ్రేణులకు మధ్య తోపులాట జరిగింది. దిష్టి బొమ్మ దహనం చేయకుండా పోలీసులు భారీగా మోహరించి నిరసన కారులను అడ్డుకున్నారు. పాలేరు నియోజకవర్గ ఇన్చార్జి పీసీసీ మెంబర్ రాయల నాగేశ్వరరావు, కార్పొరేటర్లు, దుద్దుకూరి వెంకటేశ్వర్లు, లాకావత్ సైదులు, జిల్లా మైనార్టీ అధ్యక్షులు మూజహిద్ హుస్సేన్, నగర ఎస్టీ సెల్ అధ్యక్షులు దేవత్ శంకర్ నాయక్, ఎస్సీ సెల్ నగర అధ్యక్షుడు గడ్డికొప్పుల ఆనందరావు, బీసీ సెల్ నగర అధ్యక్షుడు బాణాల లక్ష్మణ్, మైనార్టీ సెల్ నగరల అధ్యక్షుడు అబ్బాస్ బెగ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాధనంతో రాజకీయ ప్రచారాన్ని చేసుకున్న కేసీఆర్

**-ప్రజా పంథా జిల్లా కార్యదర్శి గోకినపల్లి**

ఖమ్మం కార్పొరేషన్ (ప్రభాతవార్త):

ఈనెల 2 నుంచి 22 వరకు మూడు వారాలపాటు తెలంగాణ రాష్ట్రంలో దశాబ్ది ఉత్సవాల పేరిట ప్రజాధనాన్ని ఖర్చు చేసి రాజకీయ ప్రచారం కేసీఆర్ చేసుకున్నారని ఈ దశాబ్ది ఉత్సవం ప్రజల పండుగ కాదని కేవలం ప్రభుత్వ దండగ కార్యక్రమం అని ఆయన అన్నారు. గురువారం స్థానిక రామ నరసయ్య విజ్ఞాన కేంద్రంలో ప్రజాపంధ నగర నాయకురాలు అమరుడు దొరన్న జీవిత భాగస్వామి అయినా కామ్రేడ్ గద్దం వెంకట్ నరసమ్మ మొదటి వర్ధంతి సభ సందర్భంగా జరిగిన సభలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని, మాట్లాడుతూ.. దశ్బా ఉత్సవాల పేరిట కేసీఆర్ రాష్ట్ర బడ్జెట్ మంచినీళ్ల లాగా ఖర్చు పెట్టి తిరిగి రాజకీయ లబ్ది పొందేందుకు రాజకీయ ప్రచారం చేయించుకున్నారని ఆయన ఆరోపించారు. ఏ ఒక్క పథకం కూడా 100% అమలు కాలేదని ఇందుకు కేసీఆర్ ప్రభుత్వం శ్వేతపత్రం విడుదల చేయాలని ఆయన అన్నారు. వెంకట నరసమ్మ




సుదీర్ఘకాలం పాటు రాజ్యం పెట్టిన చిత్రహింసల్ని బరాయిస్తూ, అమరుడు దొరన్నకు అండగా ఉన్నారని, ఎన్ని వేధింపులు, కేసులు, బెదిరింపులు, చేసిన ధైర్యంతో దొరన్న ఉద్యమ జీవితానికి ఆటంకంక మారకుండా వర్గ పోరాటలు ముందుకు తీసుకెళ్లేందుకు తన శక్తి వంచన లేకుండా సహకరించారని ఆయన అన్నారు. కమ్యూనిస్టుల మార్గం అంటే చాలా కఠిన మైనది, ఉన్నతమైనదని నీతి నిజాయితీ నిబద్ధత కష్టాలు కన్నీళ్లు కడగండ్లు ఇవన్నీ ఉంటాయని, వాటిని ఎదుర్కొని, కమ్యూనిస్టు ఆశయంలో ముందుకు నడిచారని ఆయన అన్నారు. అలాంటి త్యాగపూరితమైన జీవితాన్ని కమ్యూనిస్టులు అందరూ ఆదర్శంగా స్వీకరించాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రజాపంధ జిల్లా సీనియర్ నాయకులు గుర్రం అచ్చయ్య, ఆవుల వెంకటేశ్వర్లు, జి.రామయ్య, సివై పుల్లయ్య, ఆవుల అశోక్, మాలీది నాగేశ్వరరావు, ఝాన్సీ మంగతాయి. శిరోమణి, ఆజాద్, కమ్మ కోమటి నాగేశ్వరరావు, కే.శ్రీనివాస్, అరుణోదయ శ్రీను తదితరులు పాల్గొన్నారు.




## నకిలీ విత్తనాల దందా అరికట్టడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలం

ఖమ్మం కార్పొరేషన్ (ప్రభాతవార్త):



కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న రైతు వ్యతిరేక విధానాల వల్లనే రాష్ట్రంలో నకిలీ విత్తనాల దందా విచ్చలవిడిగా కొనసాగుతుందని, దీన్ని అరికట్టడంలో పాలక ప్రభుత్వాలు పూర్తిగా వైఫల్యం చెందాయని, అఖిల భారత ప్రగతి శీల రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు, గుర్రం అచ్చయ్య, ఖమ్మం జిల్లా కార్యదర్శి ఆవుల వెంకటేశ్వర్లు విమర్శించారు. ఏఐకేఎమ్ఎస్ గురువారం ఖమ్మం జెడిఎ కార్యాలయం వద్ద జరిగిన ధర్నాలో వారు పాల్గొని ప్రసంగిస్తూ రాష్ట్ర ప్రభుత్వం రైతులకు అవసరమైన విత్తనాల్ని, ఎరువులను, పురుగు మందులను అందించని పరిస్థితుల్లో ఇదే అవకాశంగా భావించిన ప్రైవేట్ వ్యాపారులు, దళారులే గ్రామాల్లో విత్తనాలు, ఎరువులు, పురుగుమందులు అధిక ధరలకు అంటగట్టి, వడ్డీలతో సహా పంటలు వారికి అప్పగించే ఒప్పందాలు చేసుకుని రైతాంగాన్ని దోచుకుంటున్నారన్నారు. రాష్ట్రంలో నకిలీ విత్తన వ్యాపారం యదేచ్ఛగా కొనసాగుతుందని, అప్పుడప్పుడు దాడులు నిర్వహించినా అవి నామమాత్రమే తప్పిర, శాశ్వత నివారణ చర్యలు చేపట్టుటలో ప్రభుత్వ అధికారులకు చిత్తశుద్ధి లేదని ఫలితంగానే నేటికి కల్తీ వ్యాపారం కొనసాగుతుందని ఆవేదనను వ్యక్తపరిచారు. ఖరీఫ్ సీజన్ సాగుకు రైతాంగం ఎదుర్కొంటున్న డిమాండ్లపై ఏడిఏ సరిత, శ్రీనివాస్ రెడ్డిలకు వినతిపత్రం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏఐకేఎమ్ఎస్ జిల్లా నాయకులు కమ్మ కోమటి నాగేశ్వరరావు, కేశోతు లక్ష్మణ్, ధరావత్ లక్ష్మణ్, పాశం అప్పారావు, నాగిరెడ్డి, లక్ష్మీనారాయణ, బానోత్ శంకర్, పులిగుజ్జు వెంకటస్వామి, కుర్ర ఎంకన్న, మారితి మల్లయ్య, గునగంటి వీరబాబు తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీ ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వ పథకాల విస్తృత ప్రచారం

చర్ల (ప్రభాతవార్త):

చర్ల మండల భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో గురువారం ఇంటింటికి బీజేపీ కార్యక్రమాన్ని చేపట్టుట జరిగింది. ఇందులో భాగంగా 74వ బూతులో ఇంటింటికి తిరుగుతూ పేద ప్రజల కోసం ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ గరీబ్ కళ్యాణ్ యోజన ద్వారా యనబయ్ కోట్ల మందికి ఉచిత రేషన్ కేంద్ర ప్రభుత్వం అందజేస్తుంది. పన్నెండు కోట్ల మంది రైతులకు ఏడాదికి రూ.6వేలు ఆర్థిక సహాయం అందజేస్తుంది. ఎరువులకు పెద్ద ఎత్తున సబ్సిడీ అందజేస్తుంది, గ్రామపంచాయతీలకు నేరుగా గ్రామాల అభివృద్ధికి, గ్రామాల రహదారుల నిర్మాణానికి, కేంద్ర ప్రభుత్వం ఎన్నో నిధులు మంజూరు చేస్తుంది. ఈ తొమ్మిది ఏండ్ల పాలనలో నరేంద్ర మోడీ నాయకత్వంలో భారత దేశం ఎంతో అభివృద్ధి చెందింది అని అన్నారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు నక్క కన్నరావు, భద్రాద్రి జిల్లా కార్యవర్గ సభ్యులు సంతపురి సురేష్, మండల ప్రధాన కార్యదర్శి ఆలం సమ్మయ్య, యూత్ నాయకులు రాచకొండ అనిల్, చిత్తూరు వినోద్‌కుమార్, బూత్ అధ్యక్షులు సంతపురి రఘువంశి తదితరులు పాల్గొన్నారు.






## మణుగూరు ఏరియాలో పర్యటించిన ఏఐజీఎఫ్(సీ) కైలాష్‌భీమ్‌రావు భవర్

మణుగూరు, ప్రభాతవార్త, జూన్ 22:



సింగరేణి కాలరీస్ కంపెనీ మణుగూరు ఏరియాలో గురువారం అసిస్టెంట్ ఇన్స్పెక్టర్ జనరల్ ఆఫ్ ఫారెస్ట్ సెంట్రల్ విభాగం (ఏఐజీఎఫ్(సీ) ) కైలాష్‌భీమ్‌రావు భవర్ పర్యటించారు. ఈ పర్యటనలో భాగంగా కొండాపురం, పీకేఓసీ, మణుగూరు ఓసీ గనులను సందర్శించి ఆయా గనుల వ్యూపాయింట్ ల ద్వారా అక్కడ చేపడుతున్న పర్యావరణ పరిరక్షణ చర్యలను, నిబంధనల అమలును పరిశీలించారు. మణుగూరు ఏరియాకు ఇచ్చిన 13 అటవీ అనుమతులను పర్యవేక్షించి సంబంధిత అధికారులకు అవసరమైన సూచనలు చేశారు. అనంతరం పీకేఓసీ వద్ద మొక్కలు నాటారు. ఏరియా జీఎం దుర్గం రామచందర్, ఏఓడీవో సయ్యద్ మక్సూద్ మొయిఉద్దీన్, జి. నాగేశ్వరరావు, లక్ష్మీపతిగౌడ్, శ్రీనివాసచారి, రాజేశ్వరరావు, రాంబాబు, లింగబాబు, బాబుల్‌రాజ్, ఉషాశ్రీ, శ్రీనివాసరావు, మదార్‌సాహెబ్, శ్రీనివాస్, నబీ, కల్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

## స్కూల్స్‌కు ట్యాబ్‌లు పంపిణీ



మణుగూరు, ప్రభాతవార్త, జూన్ 22:
పినపాక నియోజకవర్గంలోని మణుగూరు, పినపాక, కరకగూడెం, అశ్వాపురం మండలాల్లోని మండల పరిషత్ పాఠశాలలకు 150 ట్యాబ్‌లను స్థానిక ఎంఆర్సీ కార్యాలయంలో గురువారం జిల్లా ఎకడామిక్ మానిటరింగ్ అధికారి నాగరాజ శేఖర్, సతీష్‌కుమార్, ఎంఈవో వీరస్వామిల చేతుల మీదుగా హెచ్ఎంలకు అందజేశారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎంలు రవికుమార్, కోటేశ్వరరావు, జిల్లా ఎంఐఎస్ కోఆర్డినేటర్ మోహన్ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ ఉద్యమంలో అసువులు బాసిన అమరవీరులకు ఘన నివాళి

మణుగూరు ప్రభాతవార్త :
తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో చివరి రోజైన గురువారం తెలంగాణ అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని మణుగూరు మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో ఎంపిడివో చంద్రమౌళి అధ్యక్షతన ప్రజాప్రతినిధులు, నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రం ఎంతోమంది అమరవీరుల త్యాగాలతో ఏర్పడిందన్నారు. తెలంగాణ రాష్ట్రం బాగుండాలని వీరమరణం పొందిన వారికి ఏమి చేసిన తక్కువేనన్నారు. తెలంగాణ ఉద్యమంలో అసువులు బాసిన అమరవీరులను మనం మరచిపోరాదన్నారు. అనతరం 2నిమిషాలు మౌనం పాటించి ఘన నివాళ్ళులర్పించారు. ఈ కార్యక్రమంలో కరివేద వెంకటేశ్వర్లు, ఎంపిటిసి గుడిపూడి కోటేశ్వరరావు, కో- ఆప్షన్ జావిద్‌పాష, ఎంపివో వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

### దశాబ్ది ఉత్సవాల పేరుతో మరోమారు

# దగా చేయాలని చూస్తున్న బిఆర్ఎస్ ప్రభుత్వం

-కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిరసన,కెసిఆర్ దిష్టిబొమ్మ దగ్ధంను అడ్డుకున్న పోలీసులు.

-తగ్గేదేలే అంటున్న... కాంగ్రెస్ శ్రేణులు



మణుగూరు రూరల్,జూన్ 22 ప్రభాతవార్త:
తెలంగాణ ప్రభుత్వం ముఖ్యమంత్రి కెసిఆర్ రాష్ట్ర ప్రజలను మాయమాటలతో మోసం చేసి ఎన్నికలు సమీపిస్తుండటంతో దశాబ్ది ఉత్సవాల పేరుతో మరోమారు దగా చేయాలని విశ్వ ప్రయత్నాలు చేస్తున్నారని పినపాక నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆరోపించారు. టిపిసిసి అధ్యక్షులు రేవంత్‌రెడ్డి, భద్రాచలం ఎమ్మెల్యే పొదెం వీరయ్య ఆదేశాల మేరకు గురువారం తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాల నేపంతో బిఆర్ఎస్ ప్రభుత్వం ప్రజాధనాన్ని దుర్వినియోగం చేస్తున్నారని మణుగూరు అంబేద్కర్ సెంటర్‌లో నిరసన,సిఎం కెసిఆర్ దిష్టిబొమ్మ దగ్ధం చేయడానికి కాంగ్రెస్ శ్రేణులు ప్రయత్నించారు. పోలీసులు అడుకోవడంతో అక్కడి నుండి ర్యాలీగా తహశీల్దార్ కార్యాలయం వద్దకు చేరుకొని తహశీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. అనంతరం నాయకులు మాట్లాడుతూ.. తెలంగాణ ముఖ్యమంత్రి కెసిఆర్ ప్రజా సంక్షేమాన్ని విస్మరించి.. ప్రజల పాలిట రావణాసురిడిగా మారారన్నారు. ఎన్నికల సమయంలో మాటల గారడీతో అమలు చేయలేని హామీలతో అధికారంలోకి వచ్చి ఇచ్చిన హామీలను విస్మరించారన్నారు. దళిత కుటుంబాలకు 3 ఎకరాల భూమి,నిరుద్యోగ భృతి,ఇంటికో ఉద్యోగం కేజీ నుండి పీజీ ఉచిత విద్య తదితర హామీలను మరిచి.. దశాబ్ది ఉత్సవాల పేరుతో ప్రజల డబ్బులను ఆగమాగం చేస్తున్నారన్నారు. తెలంగాణ అవతరణ ఉత్సవాల పేరుతో పార్టీ ప్రచారం చేసుకోవడం దారుణమన్నారు. ప్రజలు అంతా గమనిస్తున్నారని సరిఅయిన సమయంలో తప్పక బుద్ధి చెబుతారన్నారు. రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపు ఖాయమన్నారు. ఈ కార్యక్రమంలో కాటిబోయిన నాగేశ్వరరావు,బట్టా విజయగాంధీ, పిరినాకీ నవీన్,పోలెబోయిన శ్రీవాణి, ఇక్బాల్ హుస్సేన్, మాదవరావు, మధు,శివ తదితరులు పాల్గొన్నారు.

## హత్యకేసులో నిందితుడికి జీవిత ఖైదు

కరకగూడెం,భాతవార్త:
హత్యకేసులో నిందితుడికి జీవితఖైదు,రెండువేల రూపాయల రిమానా విధిస్తూ న్యాయమూర్తి వసంత్ పాటిల్ తీర్పు చెప్పారు.ప్రాసిక్యూషన్ కథనం ప్రకారం కరకగూడెం పోలీస్‌స్టేషన్ పరిధిలోని కౌలూరు గ్రామానికి చెందిన పరిష్క అర్జున్ దీ 31.8.019న మలకం లక్ష్మణ్,విజయ్‌కుమార్ అను వ్యక్తులపై కత్తితో దాడి చేయగా మలకం లక్ష్మణ్ అదేరోజు మృతి చెందాడు.కరకగూడెం పోలీస్ స్టేషన్‌నందు సీఆర్.39.2019 యు.సెక్షన్ 302,307 ఐపిసీ సెక్షన్ల ప్రకారం కేసునమోదు చేయగా అప్పటి కరకగూడెం ఈ రాజ్‌కుమార్ కేసు నమోదు చేయగా అప్పటి ఏడూళ్లబయ్యారం సీఐ డి రమేష్ కేసు దర్యాప్తు చేశారు డిస్ట్రిక్ట్ సెషన్ జడ్జ్ కోర్టునందు వాదోప వాదనల అనంతరం గురువారం ముద్దాయి పరిష్క అర్జున్‌కు జీవిత ఖైదు,మరియూ రూ.2వేలు జరిమానా విధించారు.ప్రాసిక్యూషన్ పీపీ రాధాకృష్ణమూర్తి కేసు వాదించగా ఏడూళ్లబయ్యారం సీఐ రాజగోపాల్ ఆద్వర్యంలో సీడీఓ లాల్‌సాహెబ్ హెచ్‌సి,కె వినోద్.పీసీలు కేసును ముందుకు నడిపించారు.

## భారతీయ జనతాపార్టీ ఇంటింటా ప్రచారం

అశ్వాపురం,జూన్22,ప్రభాతవార్త.



దేశవ్యాప్తంగా భారతీయ జనతా పార్టీ పోలింగ్ బూత్‌లలో నిర్వహిస్తున్న మహజన్ సంపర్క్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా గురువారం మండల బీజేపీ నాయకులు తొమ్మిదేండ్లలో ప్రధాని మోదీ సారధ్యంలో చేపట్టిన అభివృద్ధి,సంక్షేమ పథకాల గురించి తెలియజేసే కరపత్రాలను మొండికుంటలో ఇంటింటికి తిరిగి పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర నాయకులు,అగ్రికల్చర్ రైస్ రీసెర్చ్ మేనేజ్‌మెంట్ కమిటీసభ్యులు ముస్కు శ్రీనివాసరెడ్డి,మండల అధ్యక్షులు తాటిపాముల ఐలయ్య,కిసాన్ మోర్చా మండల అధ్యక్షులు కొల్లు లింగారెడ్డి,పాటి వెంకటరెడ్డి,బూత్ అధ్యక్షులు పసునూరి సురేష్,బలబద్ర రామకృష్ణ,కమటం రంగన్న,గోసుల సంజయ్,పగిళ్ళ వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## శ్రీదత్తశేషసాయిబాబా మందిరంలో ప్రత్యేక పూజలు

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :
దుమ్ముగూడెం మండలం దుమ్ముగూడెం గ్రామంలో వెలసి ఉన్న శ్రీదత్తశేషసాయిబాబా వారి మందిరంలో గురువారం బాబా వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా సుప్రభాత సేవ, కాగడ హరతి, తదితర పూజా కార్యక్రమాలను నిర్వహించారు. చుట్టూ పక్కల గ్రామాలకు చెందిన భక్తులు బాబా వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అధ్యక్షుడు వి.టి.వి.రమణారావు, కెల్లా శేఖర్, బైరెడ్డి జయవెంకటరమణ, బైరెడ్డి సీతారామారావు, పాల్గొన్నారు.

## జూనియర్ కళాశాలను సందర్శించిన న్యాయమూర్తి

అశ్వాపురం,జూన్22,ప్రభాతవార్త.



అశ్వాపురంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలను గురువారం మణుగూరు జ్యుడిషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ మీసాల వెంకటేశ్వర్లు సందర్శించారు. కళాశాలలోని గదులను,టాయ్‌లెట్స్‌ను పరిశీలించి సమస్యలను ప్రిన్స్‌పాల్ సత్యప్రకాష్‌ను అడిగి తెలుసుకున్నారు. 250మంది విద్యార్థులు చదువుకునే కళాశాలలో నీటి సౌకర్యం లేదని, స్కావెంజర్, స్వీపర్,అటెండర్ వంటి పోస్టులు లేవని తెలుసుకొని ఆశ్చర్యపోయారు .కళాశాలలో ఎంసెట్,స్పోకెన్ ఇంగ్లీష్,కంప్యూటర్ క్లాసులు నిర్వహిస్తున్న తీరుచూసి ప్రిన్స్‌పాల్‌ను అభినందించారు. న్యాయమూర్తి కళాశాలను సందర్శించడంపట్ల కళాశాల సిబ్బంది సంతోషం వ్యక్తం చేశారు.

## విద్యార్థులకు నోట్ పుస్తకాలు పంపిణీ

ముదిగొండ ప్రభాతవార్త :



మండల పరిధిలో పెద్ద మండవలో మండల పరిషత్తు పాఠశాలలో గురువారం కోటపర్తి రంగయ్య సంస్మరణార్ధం ఆయన కుమారుడు న్యూకృష్ణ ఆటోకన్సల్టెన్సీ అధినేత కోటపర్తి తిరపతిరావు విద్యార్థులకు నోట్ పుస్తకాలు, పెన్నులు, పెన్సిల్స్‌ను అందజేశారు. ఈ సందర్భంగా తిరపతిరావు మాట్లాడుతూ...బాల్యం నుంచే విద్యార్థులు సేవా గుణం అలవర్చుకోవాలని ప్రతి ఒక్కరూ ఎదుటి వారికి సాయ పడాలని సూచించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు వందనపు సీత మాట్లాడుతూ..విద్యార్థుల అవసరాలను దృష్టిలో ఉంచుకుని వారికి నోట్ పుస్తకాలను అందించిన తిరపతిరావుకు వారి కుటుంబానికి కృతజ్ఞతలు తెలిపారు. తన తండ్రి పేరు మీదుగా పలు సేవా కార్యక్రమాలు చేస్తున్న తిరపతిరావును గ్రామస్తులు అభినందిస్తున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు మురికిపుడి లక్ష్మీపతి, బొడ్డు పుల్లయ్య, అన్నెపాక పుల్లమ్మ, చెట్టిపోగు రామకృష్ణ, జలాది కొండలు చింతా గోపీ, బొడ్డు భాస్కర్ రావు, కోటపర్తి నాగమ్మ, కోటపర్తి ఉషారాణి తదితరులు పాల్గొన్నారు.

# అమరుల త్యాగా ఫలితమే నేటి రాష్ట్ర ప్రగతి :ఎమ్మెల్యే

ఇల్లెందు, ప్రభాతవార్త : తెలంగాణ అమరుల త్యాగాలు వెలకట్టలేనివని, రాష్ట్ర సాధనలో అమరులైన వారిని రాష్ట్ర ప్రభుత్వం ఎప్పుడూ గుర్తుంచుకుంటుందని వారి కుటుంబాలకు అండగా ఉంటుందని ఇల్లెందు ఎమ్మెల్యే బానోత్ హరిప్రియ అన్నారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా గురువారం తెలంగాణ అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని ఇల్లెందులో జరిగింది. స్థానిక జగదాంబ సెంటర్లోని తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాల వేసి, అమరవీరుల స్థూపానికి నివాళులర్పిం చారు. అనంతరం మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో ముందుకు తీసుకెళ్తూ అన్ని వర్గాల ప్రజలకు అనేక సంక్షేమ పథకాలను అందిస్తున్న ముఖ్యమంత్రి కేసీఆర్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఎంతో మంది పోరాటం బలిదానాలతో వచ్చిన తెలంగాణను కంటికి



రెప్పలా కాపాడుకోవాలని, దశాబ్దాల పోరాటం వందలాది మంది యువత బలిదానాలతో ఏర్పడిందన్నారు. ఇల్లెందు నియోజకవర్గంలో కూడా తెలంగాణ ఉద్యమంలో పోరాడిన ఉద్యమకారులకు ఎప్పటికీ మర్చిపోమని, వారిని అన్ని విధాలా ఆదుకుంటామని కేసీఆర్ సంక్షేమ పథకాలను వారికి అందిస్తామని ఉద్యమకారులకు హామీ ఇస్తున్నామని తెలిపారు. అనంతరం తెలంగాణ ఉద్యమంలో అమరులైన వారి కుటుంబ సభ్యులను, తెలంగాణ ఉద్యమకారులను, కళాకారులను శాలువాలతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో జిల్లా



గ్రంథాలయ సంస్థ చైర్మన్ దిండిగాల రాజేందర్, మున్సిపల్ చైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వరరావు, వైస్ చైర్మన్ సయ్యద్ జానీపాషా, కమీషనర్ అంకుషావలి, గుర్తింపు సంఘం ఉపాధ్యక్షుడు ఎస్.రంగనాథ్, ఉద్యమకారులు దేరంగుల పోశం, సిలివేరి సత్యనారాయణ, మేకల శ్యామ్, సుబ్బారావు, బాన్‌సింగ్, దేవీలాల్, పులిగండ్ల మాధవరావు, రవి, రమేష్‌గౌడ్, రాచపల్లి శ్రీను, బీఆర్ఎస్ నాయకులు శీలం రమేష్, వరుచూరి వెంకటేశ్వర్లు, యలమద్ది రవి, చాగర్ల సంతోష్, గిన్నారపు రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## బిటెక్ కోర్సుల్లో ప్రవేశం కొరకు దరఖాస్తుల ఆహ్వానం : జీఎం

ఇల్లెందు, ప్రభాతవార్త : సింగరేణి ఇల్లెందు ఏరియాలోని అధికారులు, ఉద్యోగుల పిల్లలకు యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ మంథనిలో బి.టెక్ కోర్సు చేసేందుకు దరఖాస్తులు చేసుకోవచ్చని ఇల్లెందు ఏరియా జీఎం జాన్ ఆనంద్ తెలిపారు. ఆయన మాట్లాడుతూ అధికారుల పిల్లలకు 18, ఉద్యోగుల పిల్లలకు 18 సీట్లు వివిధ విభాగాల్లో కేటాయించారని తెలిపారు. అధికారులు, ఉద్యోగుల పిల్లలకు మైనింగ్ ఇంజనీరింగ్‌లో 3,3, సివిల్ ఇంజనీరింగ్‌లో 3,3, మెకానికల్ ఇంజనీరింగ్‌లో 3,3, ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రోనిక్ ఇంజనీరింగ్‌లో 3,3, కంప్యూటర్ సైన్సులో 3,3, కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్‌లో 3,3 సీట్లు ఉన్నాయని దరఖాస్తులు చేసుకునే యువతీ, యువకులు ఈ క్రింది అర్హత కలిగి ఉండాలని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన 2023-24 ఎంసెట్‌లో ఉత్తీర్ణులై ఉండాలి, దరఖాస్తులో హాల్‌టికెట్ నెంబర్, ర్యాంకు స్పష్టంగా నమోదు చేయాలి, ఎంసెట్



మెరిట్ జిరాక్స్ కాఫీ జతపర్చాలి, కుల ధృవీకరణ పత్రం, స్థానికం, నాన్ లోకల్ సమర్పించాలి, కౌన్సిలింగ్ సమయంలో ఉద్యోగి ఐడీ కార్డును సమర్పించాల్సి ఉంటుంది, ఎంపికైన అభ్యర్థులు ప్రవేశ రుసుం చెల్లించాలని తెలిపారు. ఆసక్తి గల అభ్యర్థులు తమ దరఖాస్తులను జూలై 10వ తేదీ వరకు అందజేయాలని తెలిపారు.

## తెలంగాణ ఉద్యమకారులకు అవమానం : పృథ్వీ

ఇల్లెందు, ప్రభాతవార్త : తెలంగాన రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల సందర్భంగా గురువారం ఇల్లెందులో జరిగిన తెలంగాణ అమరవీరుల దినోత్సవ కార్యక్రమానికి కేవలం బీఆర్ఎస్ పార్టీ నాయకులను సత్కరించి నిజమైన తెలంగాణ ఉద్యమకారులను విస్మరించారని పీడీఎస్‌యూ జిల్లా కార్యదర్శి కాంపాటి పృథ్వీ తెలిపారు. తెలంగాణ ఉద్యమ కాలంలో కేసులు, పోలీసు నిర్బంధాలను ఎదుర్కొని తెలంగాణ వచ్చేంత వరకు సబ్బండ వర్గాలు తెలంగాణ ఉద్యమంలో భాగస్వామ్యం అయ్యాయని తెలిపారు. ఇల్లెందు ప్రాంతంలో తెలంగాణ ఉద్యమంలో ముద్దట్టొద్దు పొయ్యి, వెలిగించొద్దు అనే కార్యక్రమం చేపట్టి నియోజకవర్గంలో ప్రతి మహిళ రోడ్డ ఎక్కిన చరిత్రను మరిచారని, ధూమ్‌దాం వేదికల్లో ఆట.. పాట కార్యక్రమాలు నిర్వహించి ఉత్తేజపరిచిన కళాకారులను ముఖ్యంగా ఆంధ్ర బాగోతాన్ని కళాత్మకంగా ప్రదర్శించిన కొమురారంకు చెందిన 40 మంది కళాకారులను సైతం విస్మరించారని తెలంగాణ పొలికేక, రైలు రోకో, రాస్తారోకోలు, జీపు జాతా లాంటి కార్యక్రమాలు నిర్వహించి తెలంగాణ ప్రజలను చైతన్య పరిచి నేటికీ కేసులతో కోర్టుల చుట్టూ తిరుగుతున్న నిజమైన తెలంగాణ ఉద్యమకారులను మరిచిపోయి అవమాన పరిచారని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించే వారోత్సవాలలో ఆనాడు తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్న రాజకీయ పార్టీలు విప్లవ ప్రజా సంఘాలు కమ్యూనిస్టు పార్టీల నాయకులను భాగస్వామ్యం చేయాల్సిన బాధ్యతను మరిచి కేవలం బీఆర్ఎస్ పార్టీకి చెందిన వారిని మాత్రమే ఆహ్వానించడం బాధాకరమని తెలిపారు. వారు ఇచ్చే సత్కరింపులు, సన్మానాలు నిజమైన తెలంగాణ ఉద్యమకారులు కోరుకోవడం లేదని, ఆనాడు ఉద్యమ సమయంలో ఐక్యవేదికగా ఏర్పడి ఏ విధంగా అయితే సభలు, సమావేశాలు జరిగినవో అదే తరహాలో వేదిక ఏర్పాటు చేసి అందరినీ పిలిచి తెలంగాణ అమరవీరులకు నివాళులర్పిస్తే అమరవీరులకు నిజమైన గౌరవం దక్కేదని పృథ్వీ ఆవేదన వ్యక్తం చేశారు.

## 23న చంద్ర కృష్ణమూర్తి 27వ వర్ధంతి

ఇల్లెందు అర్బన్, ప్రభాతవార్త : సీపీఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ రాష్ట్ర నాయకులు గోదావరిలోయ ప్రతిఘటన ఉద్యమ దళపతి చంద్ర కృష్ణమూర్తి (ఎల్లన్న) 27వ వర్ధంతిని జూన్ 23న ఇల్లెందులో జరుపుతున్నట్లు సీపీఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఆవునూరి మధు తెలిపారు. పార్టీ కార్యాలయంలో గురువారం జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ విప్లవోద్యమ విచిన్నకులు, ప్రతిఘటన పోరాట వ్యతిరేకులు ఎల్లన్న వారసులుగా ప్రకటించుకొని సభలు, సమావేశాలు జరపుతున్నంత మాత్రాన అసలైన విప్లవకారులు, ఎల్లన్న వారసులు కాలేరని విమర్శించారు. విప్లవ రాజకీయాల నుంచి వైదొలిగి విప్లవోద్యమ విజయాలకు వీరు తూట్లు పొడిచారని, అటువంటి వారు ఎల్లన్న వారసులు ఎలా అవుతారని ప్రశ్నించారు. ఇకనైనా ప్రజలను మభ్యపెట్టే పద్ధతులను మానుకోవాలని హితవు పలికారు. న్యూడెమోక్రసీ కార్యాలయంలో జరిగే వర్ధంతిని



ప్రజలు, పార్టీ శ్రేణులు, ఎల్లన్న అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. సమావేశంలో డివిజన్ కార్యదర్శి తుపాకుల నాగేశ్వరరావు, ఐఎఫ్‌టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి కె.సారంగపాణి, రాష్ట్ర నాయకులు డి.ప్రసాద్, పివైఎల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఇందూరు సాగర్ పాల్గొన్నారు.

## గిరిజనులపై దాడులను అరికట్టాలి

మరిపెడ, జూన్22, ప్రభాతవార్త

అమాయక గిరిజన యువకులపై దాడి చేసిన తాళ్లపల్లి శ్రీనుపై ఎస్సి,ఎస్టి అట్రాసిటి కేసు నమోదుచేయాలని లేనియెడల ఎస్‌పి కార్యాలయాన్ని ముట్టడి చేస్తామని బిఎస్పి డోర్నకల్ నియోజకవర్గ మహిళ కన్వీనర్ గుగులోతు పార్వతిరమేష్‌నాయక్ హెచ్చరించారు. గురువారం మండలంలోని ఎల్లంపేట గ్రామంలో ఆమె మాట్లాడుతూ.. మండలంలోని ఉమ్మడిఎల్లంపేట గ్రామపరిధిలోని సోమ్లతండా గ్రామంలో ఎమ్మెల్యే రెడ్యానాయక్‌ను అభివృద్ధిపై ప్రశ్నించిన కారణంగా భూక్య వీరన్న, అలాగే భూక్య రమేష్‌పై అధికారపార్టీ నాయకులు తాళ్లపెల్లి శ్రీను దాడి చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. పోలీస్‌ల ఎదుటే దాడిచేసినా వారిపై ఇప్పటి వరకు కేసునమోదు చేయకపోవడం బాధాకరం అన్నారు. బిఎస్పి మహిళ విభాగం మండల కన్వీనర్ జినుక సువార్త మీద అక్రమ కేసు పెట్టడంపై దృష్టిపెట్టిన పోలీసులు సోమ్లతండాలో జరిగిన దాడి గురించి ఇంకా ఎందుకు ఎఫ్ఐఆర్ నమోదు చేయలేదని ప్రశ్నించారు.




## సీఎంపీఎఫ్ చీటీలు ఉద్యోగులకు అందజేసిన జీఎం



ఇల్లెందు, ప్రభాతవార్త : సింగరేణి ఇల్లెందు ఏరియాలోని ఉద్యోగులకు కోల్‌మైన్ ప్రావిడెంట్ ఫండ్ మిగులు జమ లెక్కల చీటీలను గురువారం జీఎం కార్యాలయంలో జీఎం జాన్ ఆనంద్ సిబ్బందికి అందజేశారు. 2022-23 ఆర్థిక సంవత్సరానికి కోల్‌మైన్ ప్రావిడెంట్ ఫండ్ మిగులు జమా లెక్కల చీటీలను గనులు, విభాగాలలో ఉద్యోగులకు అందజేస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో ఎస్వోటూజీఎం మల్లారపు మల్లారెడ్డి, గుర్తింపు సంఘం ఉపాధ్యక్షుడు ఎస్.రంగనాథ్, డీజీఎం పర్సనల్ జీవీ మోహన్‌రావు, క్వాలిటీ అధికారి యూసఫ్, సీనియర్ పర్సనల్ అధికారి సాయిస్వరూప్, ఉద్యోగులు శ్రీదేవి, రాజు, మొయిన్‌పాషా, దరియాసింగ్, అనిల్, జి.రవి పాల్గొన్నారు.

## జేకే ఓసీలో డీడీఎంఎస్ ఎలక్ట్రికల్ పర్యటన

ఇల్లెందు, ప్రభాతవార్త :



సింగరేణి ఇల్లెందు ఏరియాలోని జేకే ఓసీలో గురువారం డీడీఎంఎస్ ఎలక్ట్రికల్ గౌరవ్ లడ్డా పర్యటించారు. ఈ సందర్భంగా జేకే ఓసీలోని సబ్‌స్టేషన్, క్రషర్ ఏరియాను తనిఖీ చేశారు. ఏరియా ఎలక్ట్రికల్ సబ్‌స్టేషన్లో చేపడుతున్న రక్షణ పరమైన ఏరనఆపట్లను పరిశీలించి సంబంధిత ఇంజనీర్లు, ఎలక్ట్రికల్ సూపర్ వైజర్లను, ఉద్యోగులను అభినందించి, తగు సలహాలు, సూచనలు చేశారు. కార్యక్రమంలో ఏరియా ప్రాజెక్టు అధికారి బొల్లం వెంకటేశ్వర్లు, ప్రాజెక్టు మేనేజర్ పూర్ణచందర్, ఇంజనీర్ చిన్నయ్య, సేఫ్టీ అధికారి శివప్రసాద్, ఇంజనీర్ శ్రీనివాస్, వర్క్ ఇన్స్‌స్పెక్టర్లు పాల్గొన్నారు.

## బీజేపీ మహాజన సంపర్క్ అభియాన్

ఇల్లెందు అర్బన్, ప్రభాతవార్త



భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో మహాజన సంపర్క్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా ఇల్లెందు పట్టణంలో గురువారం వివిధ పోలింగ్ కేంద్రాల పరిధిలో ప్రచారం నిర్వహించారు. మోదీ తొమ్మిదేళ్ల పాలనపై దేశ అభివృద్ధి, దేశ పురోగతి ఏవిధంగా సాధించిందో వివరిస్తూ ఇంటింటికి బీజేపీ కార్యక్రమం నిర్వహించారు. పట్టణంలోని 109, 111 పోలింగ్ బూత్‌లలో ఈ కార్యక్రమం చేసి ప్రతి ఇంటికి మోదీ చేసిన అభివృద్ధి పథకాలను వివరించారు. కార్యక్రమంలో నియోజకవర్గ కన్వీనర్ బాలగాని గోపీకృష్ణ, జిల్లా అధికార ప్రతినిధి గుగులోత్ రామచందర్‌నాయక్, బీజేవైఎం మాజీ జిల్లా అధ్యక్షుడు మురళీకృష్ణ, బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి రజత్‌కుమార్ కోరి, బూత్ సభ్యులు సంజయ్, సంతోష్, శివం, ప్రసన్నలు పాల్గొన్నారు.

## అమరుల త్యాగాలను వృధా చేయెద్దు

మరిపెడ, జూన్22, ప్రభాతవార్త

అమరుల త్యాగాలు వృధా కానివ్వొద్దని ఎంపిపి గుగులోతు అరుణరాంబాబు అన్నారు. గురువారం మండలకేంద్రంలోని మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో వైస్ఎంపిపి ఆశోక్‌రెడ్డితో కలిసి అమరవీరుల స్తూపం చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఎంపిపి అధ్యక్షతన మండలపరిషత్ పాలకమండలి ప్రత్యేక సమావేశం నిర్వహించి అమరులకు మౌనం పాటించి అమరుల సంస్మరణ తీర్మాణం చేశారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి సుధాకర్, ఎంపిడివో కెలోతు దన్‌సింగ్, తహశీల్దారు రాంప్రసాద్, సూపరింటెండెంట్ శేషశైలం, ఎంపిటిసి సభ్యులు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## పేటలో ప్రారంభమైన రహదారి విస్తరణ పనులు



**అశ్వారావుపేట రూరల్, జూన్ 22 (ప్రభాతవార్త):** అశ్వారావుపేట ప్రధాన సెంటర్‌లో ప్రభుత్వం రహదారి విస్తరణ, సెంట్రల్ లైటింగ్ పనులకు గ్రీన్ సిగ్నల్ ఇవ్వగా ఇటీవల ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరావు విస్తరణ పనులను లాంచనంగా ప్రారంభించారు. అధికారులు అశ్వారావుపేట నుండి భద్రాచలం రోడ్‌లో రోడ్డుకు ఇరువైపులా ఖమ్మం, జంగారెడ్డిగూడెం వైపులకు కూడా మార్కింగ్ ఇచ్చారు. గురువారం ప్రధాన బస్టాండ్ సెంటర్‌లో విస్తరణ పనుల్లో భాగంగా భారీ వృక్షాలను అధికారులు తొలగించారు. ఎంతో కాలం నుండి బాటసారులకు, చిరు వ్యాపారులకు, స్థానికులకు నీడనిస్తూ ఉపయోగ పడుతున్న చెట్లను తొలగిస్తుండటంతో అయ్యో అనిపిస్తున్నప్పటికి విస్తరణ అభివృద్ధి పనుల నేపధ్యంలో తప్పదు కదా అని చెట్టులాగా ప్రజలు కూడా మౌనం పాటించాల్సిన పరిస్థితి.

## వేదాంతపురంలో ముగింపు గ్రామ సభ



**అశ్వారావుపేట రూరల్, జూన్ 22 (ప్రభాతవార్త):** మండల పరిధిలోని వేదాంతపురం గ్రామ పంచాయతీలో దశాబ్ది ఉత్సవాల ముగింపు గ్రామ సభను నిర్వహించారు. సర్పంచ్ సోమిని శివశంకర్ ప్రసాద్ అధ్యక్షతన జరిగిన ఈ గ్రామ సభలో అమర వీరుల సంస్మరణ సభ నిర్వహించారు. రాష్ట్ర సాధనలో అమరులైన వారిని గుర్తు చేసుకుంటూ రెండు నిమిషాలు మౌనం పాటించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ కాశీ కాశాస్త్రి, పంచాయతీ కార్యదర్శి, వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రాణత్యాగం చేసిన అమరులకు ఘన నివాళి

**దమ్మపేట, జూన్ 22 (ప్రభాతవార్త):** తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ప్రాణ త్యాగం చేసిన అమరులకు మండల పరిషత్ కార్యాలయంలో గురువారం ఘన నివాళి అర్పించారు. అమరులను స్మరించుకుంటూ రెండు నిమిషాలు మౌనం పాటించారు. తెలంగాణ తల్లి చిత్రపటానికి పూలమాల వేసి జై తెలంగాణ నినాదాలు చేశారు. అనంతరం ఎంపిపి సోయం ప్రసాద్ ప్రసాద్ మాట్లాడుతూ తొలి మలిదశ తెలంగాణ ఉద్యమంలో అసువులు బాసిన అమరుల త్యాగాల ఫలితమే రాష్ట్రం ఏర్పాటు అయిందని వారి ఆశయ సాధనకు కృషి చేయాలని అన్నారు. అనంతరం ఉత్తమ పల్లె ప్రకృతి వనం అవార్డు అందుకున్న పెద్ద గొల్లగూడెం సర్పంచ్ నాగమణిని, కార్యదర్శి మహేందర్‌లను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ నాగేశ్వరావు, వైస్ ఎంపిపి దారా మల్లిఖార్జునరావు, కోఆప్షన్ సభ్యులు బుడే, ఎంపిటిసి ఆకుల నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## బిఎస్‌పి గడప గడపకు ఏనుగు గుర్తు

**అశ్వారావుపేట రూరల్, జూన్ 22 (ప్రభాతవార్త):** మండల పరిధిలోని దురదపాడు, గాడ్రాల గ్రామాలలో బహుజన సమాజ్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి మడకం ప్రసాద్ దొర పర్యటించి గడప గడపకు ఏనుగు గుర్తు కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ప్రజా సమస్యలను తెలుసుకుంటూ ఏనుగు గుర్తును పరిచయం చేస్తూ ఇవిఎం ద్వారా ఓటు ఏనుగు గుర్తుపై ఎలా వేయాలో వివరించారు. ఈ కార్యక్రమంలో గొల్లమందల పెంటయ్య, గొంది ప్రసాద్, మడకం వెంకటేష్, చిన్న ప్రసాద్, బాబూరావు తదితరులు పాల్గొన్నారు.

## హైస్కూల్ టీచర్‌కు ఉత్తమ ఆంగ్ల ఉపాధ్యాయునిగా అవార్డు

**దమ్మపేట, జూన్ 22 (ప్రభాతవార్త):** మండల కేంద్రం దమ్మపేటలో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పనిచేస్తున్న ఆంగ్ల ఉపాధ్యాయుడు పి చంద్రశేఖర్‌కు జిల్లా స్థాయి ఉత్తమ ఆంగ్ల ఉపాధ్యాయ అవార్డు లభించింది. తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలను పురస్కరించుకొని జిల్లా కేంద్రం కొత్తగూడెంలో జరిగిన వేడుకల్లో ఇంగ్లీష్ మీడియంలో 100శాతం ఫలితాలు సాధించినందుకు గాను ఆయనకు ఉత్తమ పురస్కారం లభించింది. ఈ అవార్డును ఆయన జిల్లా కలెక్టర్ అనుదీప్, ప్రభుత్వ విప్ రేగ కాంతారావు, ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరావు చేతుల మీదుగా అందుకున్నారు. కాగా దమ్మపేట విద్యాశాఖ తరపున చంద్రశేఖర్‌కు అభినందనలు తెలిపారు.

## పార్కెలగండిలో దశాబ్ది ఉత్సవాల ముగింపు



**దమ్మపేట, జూన్ 22 (ప్రభాతవార్త):** తెలంగాణ ఆవిర్భావ దశాబ్ది ఉత్సవాల ముగింపు కార్యక్రమాన్ని మండల పరిధిలోని పార్కెలగండి గిరిజన గురుకుల ఆశ్రమ పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. ఐటిడిఎ డిడి డేవిడ్ రాజు ముందుగా జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ప్రతిజ్ఞ చేసి రెండు నిమిషాలు మౌనం పాటించి అమరులకు నివాళి అర్పించారు. 2022-23 విద్యా సంవత్సరంలో 10వ తరగతిలో ఉత్తమ జిపిఎ సాధించిన కె శశాంక్‌ను, నేషనల్ అథ్లెటిక్స్‌లో పాల్గొన్న ఎస్ రంజిత్ కుమార్‌లను సాలువాలతో ఘనంగా సత్కరించారు. పాఠశాలలో పది ఫలితాల్లో 100శాతం రిజల్ట్స్ కృషిచేసిన హెచ్ఎం బి ధర్మను, సబ్జెక్ట్ ఉపాధ్యాయులైన ఎస్ పెంటయ్య, బి శంకర్, కె కృష్ణ, రాందాస్, దశరయ్య, పిడి గోపాలరావు, పిఇటి బాబురావులను సత్కరించారు. అనంతరం విద్యార్థులకు ప్రభుత్వం ఉచితంగా ఏర్పాటు చేసిన పుస్తకాలను, యూనిఫామ్‌లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎటి డిఓ చంద్రమోహన్, సర్పంచ్ సాగర్, గ్రామ పెద్దలు, పాల్గొన్నారు.

## బాలుర వసతి గృహంలో మెడికల్ క్యాంప్

**దమ్మపేట, (ప్రభాతవార్త):**



వట్వారిగూడెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో పార్కెలగండి బాలుర వసతి గృహంలో గురువారం మెడికల్ క్యాంప్ నిర్వహించారు. వైద్యాధికారి డాక్టర్ దివాకర్ ఆధ్వర్యంలో విద్యార్థులకు వైద్య పరీక్షలు చేసి చిరు వ్యాధులు జలుబు, దగ్గు ఉన్న వారికి మందులు అందజేశారు. అనంతరం విద్యార్థులకు డాక్టర్ పలు సూచనలు చేశారు. తప్పని సరిగా వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని, ఇతర జాగ్రత్తలను వివరించారు. ఈక ఆర్యక్రమంలో హెచ్ఎస్ బషీరుద్దీన్, ఎఎన్ఎంలు, ఆశా కార్యకర్త తదితరులు పాల్గొన్నారు.

## పేటలో అమర వీరుల సంస్మరణ దినోత్సవం



**అశ్వారావుపేట రూరల్, జూన్ 22 (ప్రభాతవార్త):** తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలను పురస్కరించుకొని స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో అమర వీరుల సంస్మరణ దినోత్సవాన్ని గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర సాధనలో అశువులు బాసిన అమరులకు ఘన నివాళి అర్పించారు. ఈ సందర్భంగా ఎంపిపి జల్లిపల్లి శ్రీరామమూర్తి రాష్ట్ర సాధనలో ఈ ప్రాంతంలో ఉద్యమాల్లో పాల్గొన్న పలువురు ఉద్యమ కారులను శాలువాలతో సత్కరించి జ్ఞాపికలు అందజేశారు. అనంతరం ఎంపిపి మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమం అంటే ప్రజాస్వామిక పోరాటాలకు తలమానికం అని మన అమరుల ఆశయ సాధన దిశగా రాష్ట్రం కెసిఆర్ సుపరిపాలనలో ముందుకు దూసుకుపోతుందని అన్నారు. ప్రత్యేక రాష్ట్ర సాధన అనంతరం తెలంగాణ అభివృద్ధిలో పరుగులు పెడుతుందని, దేశానికే రోల్‌మోడల్‌గా నిలుస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ శ్రీనివాసరావు, ఎంఇఓ పి కృష్ణయ్య, బండి పుల్లారావు, సత్యవరపు సంపూర్ణ, సంకా ప్రసాద్, మోహన్‌రెడ్డి, సుబ్బారావు, ఎంపిడిఓ కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కెసిఆర్ దిష్టిబొమ్మ దహనం

**అశ్వారావుపేట రూరల్, జూన్ 22 (ప్రభాతవార్త):** అశ్వారావుపేటలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కెసిఆర్ దిష్టిబొమ్మను దహనం చేశారు. బిఆర్ఎస్ ప్రభుత్వం నిర్వహిస్తున్న దశాబ్ది ఉత్సవాలు ఏమి సాధించారని నిర్వహిస్తున్నారని, ప్రజాధనాన్ని దుర్వినియోగం చేసే ఈ ఉత్సవాలు దశాబ్ది దగా ఉత్సవాలుగా అభివర్ణిస్తూ పట్టణంలో భారీ ర్యాలీ నిర్వహించి రింగ్‌రోడ్ సెంటర్‌లో దిష్టిబొమ్మను దహనం చేశారు. రెవెన్యూ కార్యాలయంలో తహశీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా ఉత్సవాలు చేయడం విడ్డూరంగా ఉందని నాయకులు అన్నారు. ఈ కార్యక్రమంల్లో మాజీ ఎమ్మెల్యే తాటి వెంకటేశ్వర్లు, జేష్ట సత్యనారాయణ చౌదరి, వగ్గెల పూజ, మొగళ్ళపు చెన్నకేశవరావు, సున్నం నాగమణి, తుమ్మ రాంబాబు, సుంకవల్లి వీరభద్రరావు, అంకత మల్లిఖార్జునరావు, నియోజకవర్గంలోని ఐదు మండలాలకు చెందిన కాంగ్రెస నాయకులు తదితరులు పాల్గొన్నారు.




## బీజేపీ 9 ఏళ్ల పాలనపై ఇంటింటి ప్రచారం



**దమ్మపేట ఏజెన్సీ, జూన్ 22, (ప్రభాతవార్త):** బీజేపీ తొమ్మిదేళ్ల పాలనలో ప్రధాని మోడీ ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలు, అభివృద్ధిపై బీజేపీ మండల అధ్యక్షులు ధార నాగేశ్వరరావు ఆధ్వర్యంలో మండల కేంద్రంలో గురువారం ఇంటింటి ప్రచారాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీజేపీ ప్రభుత్వంలో ప్రధాన మంత్రి మోడీ పేదలకు ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టడంతోపాటు దేశ అభివృద్ధికి కృషి చేశారని కొనియాడారు. ఈ అభివృద్ధిని ప్రజలకు నేరుగా తెలియజేయడం కోసం కరపత్రాలు, బుక్‌లెట్‌లతో ప్రచారం చేస్తూ ప్రజలకు అవగాహన కల్పించారు. రానున్న ఎన్నికల్లో బీజేపీని గెలిపించాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అశ్వారావుపేట నియోజకవర్గ నాయకులు భూక్యా ప్రసాద్, విశ్వేశ్వరరావు, బాలాజీ, బజ్జూరి శ్రీనివాసరావు, రామారావు, గంగ రాజు, పిలకా నర్సింహారావు, రమేష్, కృష్ణవేణి పాల్గొన్నారు.

## ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చలేదు



**దమ్మపేట ఏజెన్సీ, జూన్ 22, (ప్రభాతవార్త):** తెలంగాణలో బీఆర్ఎస్ అధికారంలోకి వచ్చి 9 ఏళ్ల పూర్తయినా సీఎం కేసీఆర్ ప్రజలకు ఇచ్చిన హామీలను తుంగలో తొక్కుతూ ఏం సాధించారని దశాబ్ది ఉత్సవాలు జరుపుకుంటున్నారో ప్రజలకు వివరించాలని దమ్మపేట మండల కాంగ్రెస్ నాయకులు, మాజీ సర్పంచ్ అత్తులూరి వెంకట రామారావు ఘాటిగా ప్రశ్నించారు. తెలంగాణ టీపీసీసీ అధ్యక్షులు రేవంత్ రెడ్డి ఇచ్చిన పిలుపు మేరకు గురువారం దమ్మపేట మండల కేంద్రంలో దశాబ్ది దగా పేరుతో కేసీఆర్ దిష్టిబొమ్మ దగ్ధం చేయాలని నిర్వహిస్తున్న కార్యక్రమంలో భాగంగా అశ్వారావుపేట నియోజకవర్గంలోని అన్ని మండలాల నుంచి కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు భారీ ర్యాలీగా బయలు దేరి అశ్వారావుపేటకు తరలివెళ్లారు. అక్కడ నిర్వహించే కార్యక్రమానికి భారీ ప్రదర్శనగా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మురహరి రాంబాబు, చెన్నంశెట్టి చిట్టిబాబు, శంకర్, పోలయ్య, గట్ల వెంకటేశ్వరరావు, సర్వేశ్వరరావు, ప్రసాద్, చిన్న బాబు, పాల్గొన్నారు.

## ఉత్తమ ఉపాధ్యాయుడిని అభినందించిన ఎంఈవో

**దమ్మపేట ఏజెన్సీ, జూన్ 22, (ప్రభాతవార్త):** ప్రభుత్వ పాఠశాలలో ఆంగ్ల ఉపాధ్యాయుడు పి. చంద్రశేఖర్‌రావు ఆంగ్లంలో విద్యార్థినీ, విద్యార్థులు అత్యుత్తమ ఫలితాలు సాధించేలా కృషిచేసినందుకు గాను జిల్లా ఉత్తమ ఉపాధ్యాయుడి గుర్తించి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ అనుదీప్, ప్రభుత్వ విప్ రేగా కాంతారావు, కొత్తగూడెం ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరావుల చేతుల మీదుగా ఘనంగా సన్మానించారు. తెలంగాణ రాష్ట్రఅవతరణ దశాబ్ది వేడుకలో భాగంగా విద్యా దినోత్సవాన్ని పురస్కరించుకొని ఈ సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. జిల్లా ఉత్తమ ఉపాధ్యాయుడిగా అవార్డు అందుకున్న ఆంగ్ల ఉపాధ్యాయుడు పి. చంద్రశేఖర్‌రావుకు దమ్మపేట మండలం విద్యాశాఖ తరపున ఎంఈఓ కె. లక్ష్మీ అభినందనలు తెలిపారు.

## నేడు శాకాంబరి అవతారంలో అమ్మవారు

**అశ్వారావుపేట రూరల్, జూన్ 22 (ప్రభాతవార్త):** మండల పరిధిలోని గుర్రాలచెరువు గ్రామ సమీపంలో స్వయంభుగా వెలసిన శ్రీశ్రీశ్రీ కనకదుర్గ అమ్మవారి ఆలయంలో 6వ ఆషాడమాస పూజలను ఘనంగా నిర్వహిస్తున్నారు. ఈ నేపధ్యంలో మొదటి శుక్రవారం కావడంతో అమ్మవారు నేడు భక్తులకు శాకాంబరి దేవి అలంకరణలో దర్శనమివ్వనున్నట్లు ఆలయ కమిటీ పేర్కొంది. అదే విధంగా 25వ తేదీ ఆదివారం బోనాల కార్యక్రమం ఉంటుందని భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు.

# పుస్తకపఠనాన్ని అలవర్చుకోవాలి



**కారేపల్లి, ప్రభాతవార్త, జూన్ 22**

గ్రంధాలయాలు దేవాలయాలు వంటివని మన జ్ఞానాన్ని పెంపొందించుకునేందుకు పుస్తక పఠనం ఎంతో అవసరమని ప్రతి ఒక్కరు గ్రంధాలయాలను సద్వినియోగం చేసుకోవాలని సింగరేణి ఎంపిపి మాలోతు శకుంతల,ఎంపిడివో చంద్రశేఖర్, బాగ్యనగర్ తండా సర ్పంచ్ ఇస్లావత్ సుజాత బన్సీలాల్‌లు అన్నారు. సింగరేణి మండలం బాగ్యనగర్ తండాలో గురువారం నూతన గ్రంధాలయాన్ని ప్రారంభించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పువ్వు అందంగా ఉన్నా వాసన లేకపోతే ఎవరూ పట్టించుకోరని, అలాగే మనిషి చదువు రాకపోయినా అదే పరిసి ్తతి ఉంటుందన్నారు. గ్రంధాలయాలలో ప్రతి నిత్యం కొత్త విషయాలను తెలుసుకునేందుకు ఉన్న పుస్తకాలను చదవాలని తెలిపారు. ఈనాడు విద్యార్ధులు, పెద్దలు సెల్‌ఫోన్లు,టివిలకు ప్రాదాన్యత ఇవ్వకుండా సమాజ ఉన్నతి కోసం పుస్తక పఠనం చేయాలన్నారు. ఎంతో మంది మేధావులు తమ మేధోసంపత్తిని పుస్తకాలు చదివి ప్రపంచానికి అందించారన్నారు. ప్రతి పంచాయతీలో విద్యార్ధులకు యువతకు అందుబాటులో ఉండేవిధంగా తెలంగాణ ప్రభుత్వం ఏర్పాటుచేస్తున్న గ్రంధాలయాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్ష కార్యదర్శులు పి ఉమాశంకర్, ఇ బన్సీలాల్, తాహశీల్దార్ శ్రీనివాస్, ఎస్‌ఐ రామారావు, ఎంపిటిసి ఈశ్వరీ నందరాజ్, ఉపసర్పంచ్ జానకి, చీమల పాడు సర్పంచ్ మాలోతు కిషోర్, సొసైటీ డైరక్టర్ మర్సకట్ల రోశయ్య, పంచాయతీ కార్యదర్శి గుగులోతు సురేష్, భూక్యా రాంకిషోర్, యర్రబెల్లి రఘు, రామకోటి,




## అమరుల త్యాగ ఫలితమే తెలంగాణ ఏర్పాటు



**కారేపల్లి, ప్రభాతవార్త, జూన్ 22**

రాష్ట్ర ఏర్పాటులో ప్రాణత్యాగాలు చేసిన అమరుల త్యాగఫలితమే నేటి తెలంగాణ రాష్ట్రమని సింగరేణి ఎంపిపి మాలోతు శకుంతల, ఎంపిడివో చంద్రశేఖర్‌లు అన్నారు. గురువారం అమరవీరులకు నివాళులర్పించారు. అమరుల ఆశయాలకు అనుగుణంగా సిఎం కెసిఆర్ తెలంగాణ రాష్ట్రాన్ని అన్ని రంగాలలో దేశానికే ఆదర్శంగా నిలిపేలా పాలన కొనసాగుతుందన్నారు. నీళ్లు, నిధులు, నియామకాలతో కూడిన ఉద్యమ టాగ్‌లైన్‌ను పరిపూర్ణం చేస్తూ పాలన సాగుతుందన్నారు. తెలంగాణ ఏర్పాటైన తరువాత రాష్ట్రంలో అనేక సంక్షేమ పథకాలు అమలు జరుగుతున్నాయన్నారు. అమరుల కుటుంబసభ్యులలో కొందరికీ చదువు, వయస్సు వంటి నిబంధనలల్లో అనేక సడలింపులు ఇచ్చి ఉద్యోగాలు కల్పించిందన్నారు. నేటికి అనునిత్యం రాష్ట్ర ప్రజల గుండెల్లో పాలకుల మనస్సుల్లో వారి ఆత్మత్యాగాలే ప్రజ్వలిస్తున్నాయన్నారు ఈ కార్యక్రమంలో ఎంపివో శ్రీనివాసరావు, మండల బిఆర్ఎస్ అధ్యక్షులు ఉమాశంకర్ వైస్‌ఎంపిపి రావూరి శ్రీనివాసరావు, బత్తుల శ్రీనివాసరావు, మండల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఎర్రబోడులో అమరవీరులకు నివాళులు

**కారేపల్లి,ప్రభాతవార్త, జూన్ 22**



గురువారం ఎర్రబోడులో సర్పంచ్ కురసం సత్యనారాయణ అధ్యక్షతన అమర వీరులకు నివాళులర్పించారు. ప్రాణత్యాగం చేసిన అమరులకు తెలంగాణ ప్రజలు ఎంతో ఋణపడి ఉంటారన్నారు. అమరుల ఆశయాలకు అనుగుణంగా ప్రతి ఒక్కరు తెలంగాణ సంక్షేమానికి పాటు పడాలన్నారు ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి ప్రవీణ్, వార్డు సభ్యులు కురసం శ్రీను, అంగన్వాడీ టీచర్ కిష్ణకుమారి, వజ్జా రామారావు, నాగేశ్వరరావు, బాబు, భిక్షం, శేఖర్, భద్రయ్య, రంగయ్య,శంకర్, సూర్యనారాయణ, రామకిష్ణ, పంచాయతీ సిబ్బంది రాము, రమేష్, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు

## హైస్కూల్ సిబ్బందిపై ఎంపిపి ఆగ్రహం

**-తరగతి గదుల పరిశీలన-మాస్టారుగా మారిన ఎంపిపి**



**కారేపల్లి, ప్రభాతవార్త, జూన్ 22**

విద్యార్ధులకు బోధన తీరు ఎలా ఉంది అని తెలుసుకునే క్రమంలో గణితానికి సంబందించిన కొన్ని సమస్యలు విద్యార్ధులను అడగటంతోపాటు పాఠశాల మౌలిక సదుపాయాల తీరుపై సింగరేణి ఎంపిపి మాలోతు శకుంతల హైస్కూల్‌సిబ్బందిపై గురువారం ఆగ్రహం వ్యక్తం చేసారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను ఆకస్మికంగా తనికిచేసిన ఎంపిపి పదో తరగతి గదిలోని విద్యార్ధులను లెక ్కలు అడిగి వారి పేర్లను బోర్డుపై రాయించి నైపుణ్యాన్ని వెలికితీసారు పలువురు విద్యార్ధులు పేరు. ఊరు, స క్రమంగా రాయకపోవడంతోపాటు తీసివేసలు కూడా తెలపని క్రమంలో సంబందిత ఉపాధ్యాయులుపై ఆగ్రహం వ్యక్తం చేసారు. తెలంగాణ ప్రభుత్వం విద్యాభివృద్ధి కోసం మౌలిక వసతులను కల్పిస్తుంటే విదుల నిర్వహణలో ఉపాధ్యాయులు విద్యార్ధులపై శ్రద్ధ చూపకపోవడం విచారకరమన్నారు ఇలా కొనసాగితే భవిష్యత్‌లో మీరు మూల్యం చెల్లించక తప్పదన్నారు. ఉపాధ్యాయులతో ప్రత్యేకసమావేశం ఏర్పాటుచేసి విద్యార్ధుల భవిష్యత్‌కు తీసుకోవాల్సి న చర్యలు సూచించారు. మీరు నిర్లక్ష్యం వహిస్తే ఉన్నత అదికారులకు పిర్యాదు చేస్తామని హెచ్చరించారు అనంతరం పాఠశాల గదులను ప్రాంగణాన్ని పరిశీలించారు నీటి కోసం విద్యార్ధులు పడుతున్న ఇబ్బందులు గమనించి తక్షణమే నీటి సౌకర్యం కల్పించాలని ఆర్‌డబ్ల్యుఎస్ ఎఇ నరేందర్, మిషన్‌భగీరథ సిబ్బందిని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఎం పవన్‌కుమార్, పాల్గొన్నారు.

## అమరుల త్యాగం మరువలేనిది

**కురవి, జూన్22, ప్రభాతవార్త**

తెలంగాణ రాష్ట్ర సాధనలో అమరులు చేసిన త్యాగం మరువలేనిదని ఎంపిపి గుగులోతు పద్మావతిరవినాయక్ అన్నారు. గురువారం రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా అమరవీరుల దినోత్సవాన్ని నిర్వహించారు. మండలకేంద్రంలోని గ్రామపంచాయతీ కార్యాలయం నుండి అమరవీరుల స్థూపం వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. స్థూపానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. తెలంగాణ ఉద్యమకారులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడివో సరస్వతి, తహశీల్దారు రఫి, సర్పంచ్ నూతక్కి పద్మానర్సి ంహరావు, గుగులోతు రవినాయక్, చిన్నం భాస్కర్, బాదావత్ రాజునాయక్ పాల్గొన్నారు.

## అమరుల త్యాగం మరువలేనిది: ఎమ్మెల్యే రాములునాయక్



**వైరా,జూన్22,ప్రభాతవార్త:**

తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా అమరుల సంస్మరణ కార్యక్రమం నిర్వహించారు. వైరా మున్సిపాల్ కార్యాలయం నందు జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరైన ఎమ్మెల్యే రాములునాయక్ మాట్లాడుతూ మలివిడత ఉద్యమంలో తెలంగాణ సాధన కొరకై తమ ప్రాణాలను సైతం లెక్కచేయకుండా తెలంగాణ కోసం అమరులైనటువంటి వారి యొక్క త్యాగాలు మనం ఎన్నటికీ మరువలేమని అమరులు ఇచ్చిన స్ఫూర్తితో కెసిఆర్ నాయకత్వంలో తెలంగాణ ఏర్పడిన తర్వాత తెలంగాణ అన్ని రంగాల్లో అభివృద్ధి చెందడమే కాకుండా తెలంగాణ రాష్ట్ర సాధన కొరకై అమరులైన వారిని జ్ఞాపకం చేసుకుంటూ వారి కుటుంబాలకు అండదండలుగా ఈ రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకుంటుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అధికారులు, పార్టీ నాయకులు, వివిధ గ్రామాల సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## శ్రీహర్ష మృతికి ప్రముఖులు నివాళులు



**వైరా,జూన్22,ప్రభాతవార్త:**

సిపిఐ(ఎం) పట్టణ కార్యదర్శి సుంకర సుధాకర్ తనయుడు శ్రీహర్ష(29) జూన్8వ తేదీన గుండెపోటుతో ఆకస్మాత్తుగా మరణించారు. గురువారం కొష్టాల గ్రామంలోని వారి స్వగృహం నందు దశదిన నిర్వహించారు. పార్టీ నాయకులు పోతినేని సుదర్శన్‌రావు, పాలడుగు భాస్కర్, నున్నా నాగేశ్వరరావు, పొన్నం వెంకటేశ్వరరావు, మధు, శ్రీహర్షం చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. బొంతు రాంబాబు, భూక్యా వీరభద్రం, మాచర్ల భారతి, కళ్యాణం వెంకటేశ్వ రరావు, మాదినేని రమేష్, తాళ్ళపల్లి కృష్ణ, మెరుగు సత్యనారాయణ, పిన్నిటి రమ్య, తోట నాగేశ్వరరావు, చెరుకుమల్లి కుటుంబరావు, దొంతెబోయిన నాగేశ్వరరావు, దొంగల తిరుపతిరావు, బానోతు బాలాజి, మల్లెంపాటి వీరభద్రరావు నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మధిర ప్రెస్‌క్లబ్ అధ్యక్షులు పాగి బాలస్వామి, మద్దెల ప్రసాదరావు, హరి వెంకటేశ్వరరావు, పైడిపల్లి సాంబశివరావు, సంక్రాంతి నర్సయ్య, బోడపట్ల రవీందర్, గుమ్మా నర్సింహారావు, బెజవాడ వీరభద్రరావు, మాడపాటి మల్లికార్జున్‌రావు, అనుమోలు రామారావు, శీలం నర్సింహారావు, కురుగుంట్ల శ్రీనివాసరావు,యనమద్ది రామకృష్ణ, కొమ్మిన బాబు, మందడపు రామారావు, సంక్రాంతి పురుషోత్తం, వడ్లమూడి మధు, తోట కృష్ణవేణి, షేక్ నాగుల్‌పాషా, మాడపాటి రామారావు, వడ్డానపు మధు, దేవుళ్ళ కృష్ణ, ఓర్సు సీతారాములు, దేవబత్తిని వెంకటేశ్వరరావు, కుటుంబ సభ్యులు, బంధువుల స్నేహితులు తదితరులు పాల్గొన్నారు.

## పిఇటి కావాలని విద్యార్థుల ధర్నా

**కారేపల్లి, ప్రభాతవార్త,**



కొత్తతండా పంచాయతీ జెడిఎవి పాఠశాల గేటు ముందు గురువారం గతంలో పనిచేసిన పిఇటిని విదుల్లోకి తీసుకోవాలని, ఖాళీ ఉపాదా ్యయ పోస్టులను భర్తీ చేయాలని ధర్నా చేసారు. ఈ పాఠశాలలో గ్రామీణ ప్రాంతాల నుండి గిరిజన విద్యార్ధులు అదికంగా వస్తున్న క్రమంలో ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేయాలని విద్యార్ధుల తల్లిదండ్రులు ఆందోళన చేపట్టారు గతంలో ఈ పాఠశాలలో పనిచేసిన కిష్ణమూర్తి అనే పిఇటి ఉపాధ్యాయుడిని తిరిగి విధుల్లోకి తీసుకోవాలని డిమార్ చేసారు, పాఠశాల ప్రిన్సి పాల్ విద్యార్ధుల తల్లిదండ్రులతో మాట్లాడారు పాఠశాల వారం రోజులలో నూతనంగా పిఇటి అద్యాపకుడు వస్తాడని ప్రైమరి సెక్షన్‌లో మరో గణిత ం టీచర్‌కు అపాయింటెమెంట్ జరిగేలా అధికారుల కు తల్లిదండ్రుల విన్నపాన్ని తెలియజేస్తామని చెప్పారు. దీంతో విద్యార్ధులు, తల్లిదండ్రులు ఆందోళన విరమించి పాఠశాలకు వెళ్లారు.

## మండలంలో మాజీ ఎంఎల్ఏ విస్తృత పర్యటన



**కారేపల్లి, ప్రభాతవార్త, జూన్ 22**

ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను వివరిస్తూ గురువారం మాజీ శాసనసభ్యులు బానోతు మదన్‌లాల్ విస్తృతంగా పర్యటించారు. పాతకమలాపురం, కొత్త కమలాపురం, చిమ్లాతండా, బోటి తండాలలో పర్యటించారు. తెలంగాణ రాష్ట్రం ఏర ్పడిన తరువాత గ్రామాల అభివృద్ధి ఏ విధంగా ఉంది, సంక్షేమ పథకాలు అమలు అయిన తరువాత అభివృద్ధిని తెలుపుతూ స్తానిక ప్రజలను కలసి వారికి వివరిస్తూ పర్యటన కొనసాగింది. ప్రతి ఇంటికి వెళ్లి ప్రజలను పలుకరిస్తూ కెసిఆర్‌ను 3వ సారి ముఖ్యమంత్రిగా చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి వాంకుడోతు జగన్, ఎంపిటిసి పాండ్యానాయక్, మాజీ జడ్పిటిసి ఉన్నం వీరేందర్. హనుమకొండ రమేష్, గౌసుద్దీన్, చాగంటి కోటయ్య, బుడిగ ప్రభాకర్, మండెపూడి కోటి, సామేలు , అప్పారావు,రాజేష్, హరీష్, రామారావు, రామకృష్ణ, సక్కు తదితరులు పాల్గొన్నారు




# అమర వీరుల త్యాగాల ఫలితమే తెలంగాణ ఏర్పాటు

## అమర వీరుల స్థూపం వద్ద నివాళులు అర్పించిన ఎమ్మెల్యే

సత్తుపల్లి, జూన్ 22, (ప్రభాతవార్త): తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల ముగింపు వేడుకలలో భాగంగా గురువారం సత్తుపల్లి మున్సిపల్ చైర్మన్ కూసంపూడి మహేష్ అధ్యక్షతన అమర వీరుల దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య హాజరైనారు. ఈ సందర్భంగా స్థానిక మున్సిపల్ కార్యాలయం నుండి కళాకారుల డప్పు దరువులతో, కళా బృంధాలు నృత్యాలతో, తెలంగాణ సంస్కృతి సాంప్రదాయల వేషధారణలలో చిన్నారులు, ఉద్యమ పాటలతో, ఉద్యమ కారులతో ర్యాలీగా బయలదేరి పట్టణ రింగ్ సెంటర్‌లో ఉన్న అమర వీరుల స్థూపం వద్దకు చేరుకొని ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య పూల మాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. రెండు నిమిషాల పాటు మౌనం పాటించారు. అనంతరం ఎమ్మెల్యే సండ్ర తెలంగాణ ఉద్యమ కారులను శాలువాలతో సత్కరించారు. ఈ సందర్భంగ ఆయన మాట్లాడుతూ దశాబ్ది వేడుకలలో అమరవీరులను స్మరించుకోవడం గొప్ప అవకాశంగా భావిస్తున్నానని తెలిపారు. దశాబ్ది వేడుకల సందర్భంగా ఘన నివాళులు అర్పిస్తుందని, అమరవీరుల స్ఫూర్తితో ఏర్పడిన తెలంగాణ దేశానికే దిక్సూచిగా నిలిచిందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కొత్తూరు ఉమా మహేశ్వరరావు, మున్సిపల్ చైర్మన్ కూసంపూడి మహేష్, ఆత్మ చైర్మన్ వనమా వాసు, పట్టణ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎస్‌కె. రఫీ, కార్యదర్శి మల్లూరు అంకం రాజు, తదితర మున్సిపల్ కౌన్సిలర్లు షేక్. చాంద్‌పాషా, గ్రాండ్ మౌలాలి, ప్రసాద్, అద్దంకి అనీల్, వీరపనేని రాధిక బాబి, రఘు, కో ఆప్షన్ సభ్యులు సేక్. ఆయూబ్ పాషా, ఉద్యమ జేఏసి చైర్మన్ చిత్తులూరి ప్రసాద్, కన్వీనర్ కూకలకుం రవి, సీపిఐ నాయకులు దండు ఆదినారాయణ, యోబు, రామకృష్ణ, ఉపాధ్యాయ సంఘాల నాయకులు మధుసుధన్ రాజు, ముత్యరత్నం, వెంకటేశ్వరరావు, అదిల్ షరీఫ్, నాగచారి సీతారామయ్య శరత్, రియాజుద్దీన్, ఉద్యమ ఉద్యోగ సంఘాల నాయకులు గార్ల రామకృష్ణ, సూర్యనారాయణ, కార్మిక సంఘాల నాయకులు సుధాకర్, నాగరాజు, యుగేందర్, చింత కృష్ణ, తొలిదశ, ఉద్యమ కారులు బొంతు వెంకటేశ్వరరావు, కంచర్ల బాబురావు, కృష్ణారెడ్డి, శ్రీనివాసరెడ్డి, పిల్లి మల్లిఖార్జున, జాగృతి సాగర్, తదితరులు పాల్గొన్నారు.





# శభాష్ తల్లాడ ఈఓ సువర్ణ ఉమ

### ఒంటి చేత్తో ప్రజల నుండి చైతన్య రథం, స్విపింగ్ మిషన్ సేకరించడం అభినందనీయం

తల్లాడ, జూన్ 22, (ప్రభాతవార్త): గ్రామాభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తున్న ప్రముఖులను తల్లాడ మేజర్ పంచాయితీ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. సాధారణంగా ప్రజల చేత ఎన్నుకోబడ్డ ప్రజాప్రతినిధులు గ్రామానికి కావాల్సిన మౌలిక సదుపాయాలు కల్పించడం కోసం ప్రభుత్వంపై పోరాటం చేయాల్సి ఉండగా దీనికి భిన్నంగా తల్లాడ పంచాయితీ ఈఓ వై.సువర్ణ ఉమ మేజర్ పంచాయితీలో జిల్లాలో ఎక్కడా లేని విధంగా వైకుంఠరథం, స్వీపింగ్ మిషన్, ఫ్రీజర్ బాక్స్, ఇన్వర్టర్లను దాతల నుండి సేకరించడంలో సఫలీకృతులయ్యారు. మేజర్ పంచాయితీలో జిల్లాలో ఎక్కడా లేని విధంగా కార్పోరేట్ స్థాయిలో వ్యాపారులు, రాజకీయ నాయకుల నుండి విరాళాలు సేకరించి పంచాయితీ అభివృద్ధితో పాటు సాధారణ, మధ్య తరగతి వర్గాలకు ఉపయోగపడే వైకుంఠరథంను కూడా సమకూర్చడంలో కీలకపాత్ర పోషించటంతో తల్లాడకు గుర్తింపు లభించిందని చెప్పవచ్చు. గతంలో ఎంతో మంది పంచాయితీ కార్యదర్శులు పనిచేయగా ఇలాంటి ఆలోచనతో ముందుకు వచ్చిన సువర్ణ ఉమను అటు ప్రజాప్రతినిధులు, ఇటు ప్రజల నుండి అభినందనలు అందుకుంటున్నారు. పంచాయితీకి కావాల్సిన మౌళిక సదుపాయాలను సమకూర్చుకోవడంలో పాలకవర్గాన్ని కొంత మేరా ఒప్పించి ఈఓనే స్వయంగా వ్యాపారుల నుండి విరాళాలు సేకరించి ముందుకు సాగారు. ఈ సందర్భంగా సర్పంచ్ పొట్టేటి సంధ్యారాణి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో పంచాయితీ అభివృద్ధిలో కీలకంగా మారిన వ్యాపారులను, పంచాయితీ అభివృద్ధిలో కీలక పాత్ర పోషించిన ఈఓ, సిబ్బందిని ఎంపిడిఓ బి. రవీంద్రారెడ్డి, ఎంపిఓ కొండపల్లి శ్రీదేవి ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించి, జ్ఞాపికలు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇలాంటి కార్యక్రమాలను వేరే గ్రామంలో కూడా ఆదర్శంగా తీసుకుని ముందుకు సాగాలని, తద్వారా గ్రామాలు అభివృద్ధి చెందుతాయని అన్నారు. ఈఓ సువర్ణ మాట్లాడుతూ తాను ఏ లక్ష్యం కోసం అయితే విరాళాలకు శ్రీకారం చుట్టారో ఆ లక్ష్యం నెరవేరటం కోసం సహకరించిన వ్యాపారులందరికీ అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల టీఆర్ఎస్ అధ్యక్షులు రెడ్డెం వీరమోహన్‌రెడ్డి, డి. వెంకటలాల్, పొట్టేటి జనార్ధన్‌రెడ్డి, రాయల నరసింహారావు, గుర్రం శేషగిరిరావు, దగ్గుల కాంతారెడ్డి, దగ్గుల రఘుపతిరెడ్డి, నంబూరి మోహన్‌రావు, బొజ్జా వెంకటేశ్వరరావు, జవ్వాజి నగేష్, పసుమర్తి అనంతరాములు, పసుమర్తి సత్యనారాయణ, మిట్టపల్లి కృష్ణ, మునుకూరి అప్పిరెడ్డి, బండారు నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.





## గాయత్రి కోచింగ్ సెంటర్‌కు నాలుగు నవోదయ సీట్లు



కల్లూరు, జూన్ 22, (ప్రభాతవార్త): కల్లూరు పట్టణానికి చెందిన గాయత్రి నవోదయ కోచింగ్ సెంటర్‌కు నాలుగు నవోదయ సీట్లు వచ్చినట్లు కోచింగ్ సెంటర్ నిర్వాహకులు గురుకుల ఈశ్వరరావు పేర్కొన్నారు. బుధవారం రాత్రి వెల్లడైన ఆరవ తరగతి ప్రవేశానికి నవోదయ సీట్లను ఆయన ప్రకటించారు. లింగాల గ్రామానికి చెందిన కత్తి హేమంత్, గోపాలదేవుని బోయినపల్లికి చెందిన వాయపుత్రరెడ్డి, రంగం బంజర్ గ్రామానికి చెందిన కొండపనేని లితిక, ఎర్రగుంటకు చెందిన అగ్గి కుందన సీట్లు సాధించారు. అదే విధంగా ఏకలవ్య మోడల్ స్కూల్‌లో పద్దం మనోహర్, అజ్మీర షర్మిలలు సీట్లు సాధించారు. రాష్ట్ర సైనిక్ స్కూల్‌లో మోదుగు ప్రేమకుమార్ సీటు సాధించాడు. నవోదయ, ఏకలవ్య, సైనిక్ స్కూల్లో సీట్లు సాధించిన విద్యార్థినీ విద్యార్థులను గాయత్రి కోచింగ్ సెంటర్ నిర్వాహకులు గురుకుల ఈశ్వరరావు అభినందించారు.

## ఉత్సాహంగా ముగిసిన దశాబ్ది ఉత్సవాలు



కల్లూరు, జూన్ 22, (ప్రభాతవార్త): జూన్ 2 నుంచి ప్రారంభమైన తెలంగాణ దశాబ్ది ఉత్సవాలు 22తో ముగిశాయి. ఊరూరా చెరువుల పండుగ, రైతు వేదికల వద్ద రైతుల దినోత్సవం, మహిళా దినోత్సవం, విద్యా దినోత్సవం, సాగునీటి దినోత్సవం, అమరుల సంస్మరణదినం, తెలంగాణ దశాబ్ది ఉత్సవాల సందర్భంగా ప్రభుత్వ కార్యాలయాలు రంగు రంగుల విద్యుద్దీపాలతో కాంతులీనాయి. రైతుల దినోత్సవం సందర్భంగా రైతుల రైతు వేదికల వద్ద రైతులకు కల్పిస్తున్న సంక్షేమ పథకాలు గిరిజన ఉత్సవం సందర్భంగా గిరిజనులకు కల్పిస్తున్న సంక్షేమ పథకాలను వివరించారు. అమరవీరుల దినోత్సవం సందర్భంగా ప్రభుత్వ పాఠశాలల్లో, కార్యాలయాల్లో అదే విధంగా ఎంపిపి సర్వసభ్య సమావేశంలో అమరవీరులకు నివాళులర్పిస్తూ శ్రద్ధాంజలి ఘటిస్తూ మౌనం వహించారు. బలిదానాలను స్మరించుకుంటూ వారి ఆశయాలను సాధిస్తామని కొనియాడారు. ఈ కార్యక్రమాలలో ఎంపిపి బీరవల్లి రఘు, జట్పీటిసి కట్టా అజయ్‌కుమార్, తహశీల్దార్ బాబ్జి ప్రసాద్, ఎంపిడిఓ బి. రవికుమార్, పలు శాఖల అధికారులు, సర్పంచ్‌లు, ఎంపిటిసిలు తదితరులు పాల్గొన్నారు.

## శాస్త్రవేత్త చెన్ను నరేష్‌ను సత్కరించిన ఎమ్మెల్యే సండ్ర



పెనుబల్లి, జూన్ 22, (ప్రభాతవార్త): బెంగుళూరు డిఆర్‌డిఓ శాస్త్రవేత్తగా ఎంపికైన రామచంద్రాపురం గ్రామానికి చెందిన చెన్ను నరేష్‌ను ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య శాలువాతో సత్కరించి, శుభాకాంక్షలు తెలిపారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతు కుటుంబంలో జన్మించి కష్టపడి ఉన్నతమైన చదువు అభ్యసించి ఈ రోజు మన సత్తుపల్లికి చెందిన వ్యక్తి భారత రక్షణ పరిశోధన అభివృద్ధి సంస్థ (డిఆర్‌డిఓ)లో శాస్త్రవేత్త అవటం మన నియోజకవర్గానికి ఆదర్శం అని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కొత్తూరు ఉమామహేశ్వరరావు, ఆత్మ కమిటీ చైర్మన్ వనమా వాసు, యలమర్తి శ్రీనివాసరావు, కోమటి వెంకటేశ్వర రావు, యలమర్తి వెంకటేశ్వ రావు, మరకాల రాంబాబు, రొంటి రాము, మరకాల వెంకి, ఇమ్మడి వెంకటేశ్వరరావు, తడికమళ్ళ జయరావు, పరిగ దపు రాములు, మరకాల రాము, గార్లపాటి పిచ్చయ్య, ఇమ్మడి రామకృష్ణ, రామచంద్రరావు బంజర్ గ్రామస్థులు పాల్గొన్నారు.

## సీసీ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన



తల్లాడ, జూన్ 22, (ప్రభాతవార్త): సత్తుపల్లి ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య సహకారంతో ఎస్టిఎఫ్ నిధుల నుంచి సుమారు రూ. 4 లక్షల రూపాయల వ్యయంతో మండల పరిధిలోని బాలపేట గ్రామంలో 70 మీటర్ల పొడవుతో నిర్మిస్తున్న సిసి రోడ్డు నిర్మాణానికి గురువారం ఎంపిపి దొడ్డా శ్రీనివాసరావు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కోసూరి వెంకట నరసింహారావు, ఉప సర్పంచ్ పూర్ణకంటి వెంకటేశ్వరరావు, వార్డు మెంబర్ గొడ్ల వీరబాబు, గ్రామ రైతు సమన్వయ సమితి అధ్యక్షులు పులి కృష్ణయ్య, రైతు సమన్వయ సమితి డైరెక్టర్ పడాల శ్రీనివాసరావు, మాజీ వార్డు మెంబర్ గొడ్ల వెంకటేశ్వర్లు, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు సుంకర రోశయ్య, నంద్యాల పుల్లయ్య, పంచాయితీ కార్యదర్శి మహేష్, నరసింహారావు, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## భట్టి కోలుకోవాలని శ్రీ షిరిడి ఆలయంలో పూజలు



కల్లూరు, జూన్ 22, (ప్రభాతవార్త): సీఎల్పీ నేత మల్లు భట్టి విక్రమార్క చేపట్టిన పీపుల్స్ మార్చ్ పాదయాత్ర నకిరేకల్‌లో జరుగుతున్నప్పటికి వ భట్టి విక్రమార్క తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. ఆయన ఆరోగ్యం వెంటనే కోలుకోవాలని తిరిగి పాదయాత్ర చేపట్టాలని మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు గురువారం శ్రీ షిరిడి సాయిబాబా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ కిసాన్ సెల్ అధ్యక్షులు శీలం బ్రహ్మారెడ్డి, క్ పార్టీ ప్రధాన కార్యదర్శి వణుకూరి నరసింహారెడ్డి, కల్లూరు మండల బిసి సెల్ అధ్యక్షులు గోను వెంకట కృష్ణ, కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు ఎలమరెడ్డి వెంకటరెడ్డి, పశురెడ్డి, పెనుగొండ సుధాకర్, కాంగ్రెస్ కార్యకర్తలు, శ్రేయోభిలాషులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ఆధ్వర్యంలో ధర్నా, రాస్తారోకో

*నేలకొండపల్లి, జూన్ 22 (ప్రభాతవార్త):*

తెలంగాణ దశాబ్ది ఉత్సవాల పేరుతో ముఖ్యమంత్రి కేసిఆర్ ప్రజలను దగా చేస్తున్నడంటూ టిపిసిసి ఇచ్చిన పిలుపు మేరకు కాంగ్రెస్ ఎస్సీసెల్ జిల్లా అధ్యక్షుడు బొడ్డు బొందయ్య ఆధ్వర్యంలో కాంగ్రెస్ శ్రేణులు గురువారం నేలకొండపల్లి లోని పిఎస్ఆర్ సెంటర్ నందు ధర్నా, రాస్తారోకో చేసారు. పది తలల రావణాసురుడుగా ముఖ్యమంత్రి కేసిఆర్ దిష్టిబొమ్మను తయారు చేసి వారు ఖమ్మ-కోదాడ ప్రధాన రహదారి పై దగ్ధం చేసారు. అంతకు ముందు మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నుంచి పిఎస్ఆర్ సెంటర్ మీదుగా మండల తహసీల్దార్ కార్యాలయం వరకు వారు నినాదాలు చేస్తూ నిరసన ర్యాలీ నిర్వహించారు. సిఎం కేసిఆర్ డౌన్ డౌన్ అంటూ వారు నినాదాలు చేసారు. అనంతరం, మండల తహసీల్దార్ దార



ప్రసాదుకు వారు వినతిపత్రం అందచేసారు. ఈ సందర్బంగా టిపిసిసి అధికార ప్రతినిధి బొజ్జ సంధ్యారాణి, యువజన కాంగ్రెస్ జిల్లా మాజీ అధ్యక్షుడు రాంరెడ్డి చరణ్‌రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ దశాబ్ది ఉత్సవాల పేరుతో సిఎం కేసిఆర్ ప్రజాధనంను దుర్వినియోగం చేస్తున్నాడని వారు విమర్శించారు. తెలంగాణ రాష్ట్రాన్ని అప్పుల రాష్ట్రంగా చేస్తూ అమరవీరుల ఆశయాలను తుంగలో తొక్కుతూ కుటుంబపాలన సాగిస్తున్న ముఖ్యమంత్రి కేసిఆర్‌ను గద్దె దించే వరకు కాంగ్రెస్ శ్రేణులు పోరాటం చేయాలని వారు పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ ఎస్సీసెల్ జిల్లా అధ్యక్షుడు బొడ్డు బొందయ్య, జిల్లా మండల కాంగ్రెస్ నాయకులు మామిడి వెంకన్న, లక్కం ఏడుకొండలు, బెల్లంకొండ శరత్, బోడ వెంకన్న, కొండా శ్రీను, దాసరి వెంకన్న, షేక్.ఖాజామియా, రాజశేఖర్, జంగం లక్ష్మీనారాయణ, రెడ్డిమళ్ళ బాబురెడ్డి, ఈవూరి శ్రీనివాసరెడ్డి, గుడిబోయిన వెంకటేశ్వర్లు, గోపి ఉపేందర్, జిల్లపల్లి నాగేశ్వరరావు, జానయ్య, మక్తల రామకృష్ణ, గోళ్ళ శ్రీనివాసరావు, రాయపూడి శ్రీనివాసరావు, తేజావత్ శివాజీ, మీసా నాగేశ్వరరావు, గరిడేపల్లి రామారావు, లక్ష్మీనారాయణ,షేక్.సుబాన్‌మియా, యువజన కాంగ్రెస్ నాయకులు కుక్కల నరేష్, వినోద్, శ్రీకాంత్, మామిడి కృష్ణ, యాకూబ్‌మియా తదితరులు పాల్గొన్నారు.




## వ్యవసాయ కార్మిక సమగ్ర చట్టం కోసం పోరాడాలి



*నేలకొండపల్లి, జూన్ 22 (ప్రభాతవార్త):*

వ్యవసాయ కార్మిక సమగ్ర చట్టం కోసం పోరాడాలని సిపిఐఎంఎల్ ప్రజాపంధా పాలేరు డివిజన్ కార్యదర్శి సివై పుల్లయ్య పిలుపు నిచ్చారు. గురువారం కొరట్లగూడెం గ్రామం నందు కరపత్రాల ఆవిష్కరించారు. వ్యవసాయ కార్మికులకు సమగ్ర చట్టం చేయాలని, యాభై ఏళ్ళు దాటిన వ్యవసాయ కార్మికులకు ఐడి కార్డులు ఇచ్చి పది వేలు జీవనభృతిగా ఇవ్వాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు. వ్యవసాయ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం ఈ నెల 30వ తేదీన మండల తహసీల్దార్ కార్యాలయం ముందు జరిగే ధర్నాను జయప్రదం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో జూలూరి బిక్షం, భారతమ్మ, వెంకటరత్నం, వెంకయ్య, కోటమ్మ పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ పార్టీకి 100కుటుంబాలు రాజీనామా



*కామేపల్లి, జూన్ 22 (ప్రభాతవార్త):*

కామేపల్లి మండలం బండిపాడు, రాయిగూడెం, రుక్కితండా గ్రామాల నుండి బీఆర్ఎస్ పార్టీ చెందిన 100కుటుంబాలు డీసీసీబీ డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్ ఆధ్వర్యంలో గురువారం రాజీనామా చేశారు. పొంగులేటి శ్రీనివాసరెడ్డి, కోరం కనకయ్య బాటలో పయనిస్తామని తిరిగి కోరం కనకయ్యని ఎమ్మెల్యేగా గెలిపించుకొని మా గ్రామాలను అభివృద్ధి పరచుకుంటామని అన్నారు.గతంలో కోరం కనకయ్య చేసిన అభివృద్ధి తప్ప మాకు ఎవ్వరు చేసింది ఏమి లేదని పేర్కొన్నారు.ఎమ్మెల్యే హరిప్రియ హరిసింగ్‌నాయక్ హయాంలో అభివృద్ధి శూన్యం అన్నారు.కాగా మండలంలో మేకల మల్లిబాబు యాదవ్ ఆధ్వర్యంలో రోజు రోజుకు రాజీనామాల పర్వం కొనసాగుతున్న నేపథ్యంలో జరిగిన ఈ రాజీనామాల కార్యక్రమంలో మల్లిబాబు యాదవ్ మాట్లాడుతూ....బంగారు తెలంగాణ లక్ష్యంగా కుల వృత్తులను ప్రోత్సహిస్తున్నామని చెప్పిన కేసీఆర్ ప్రభుత్వం ఈనాటి వరకు బీసీ, ఎస్సీ,ఎస్టీ , మైనార్టీలకు చేసిందేమిలేదని, తండాలకు అభివృద్ధి నిధులు ఇప్పటివరకు ఏమి కేటాయించలేదని, కేసీఆర్ హామీలు మాటలకే తప్ప చేతలు లేవని విమర్శించారు.ఈ కార్యక్రమంలో బానోత్ అశోక్, లకావత్ రాములు, బానోత్ దేవ్‌సింగ్, బాలాజీ, బానోత్ రామ్‌సింగ్, రాజు, తేజావత్ లక్క, కొప్పుల వెంకటేశ్వర్లు, ఉబ్బని రాములు, చిన్నబోయిన సత్యం, ఒరుగంటి యుగంధర్, నాకు వెంకన్న, పరిమిశెట్టి సాంబయ్య, మాలోత్ దేవ్‌సింగ్, బానోత్ భీముడు, జాటోత్ రామా, కానబోయిన బిక్షం, బానోత్ లచ్చిరాం, కుర్సం సతీష్, బానోత్ నర్సింహానాయక్, శీలం పుల్లయ్య, మేకపోతుల మహేష్, తొండల ముత్తయ్య, బండి లచ్చినర్సే పాల్గొన్నారు.

## అయ్యప్పస్వామి గర్భగుడి నిర్మాణ పనులు ప్రారంభం

*కామేపల్లి, జూన్ 22 (ప్రభాతవార్త):*



కామేపల్లి అయ్యప్ప భక్తమండలి ఆధ్వర్యంలో అయ్యప్ప స్వామి నూతన దేవాలయం నిర్మాణంలో భాగంగా గర్భగుడి పునాది కాంక్రీట్ పనులు గురువారం ఉదయం నుండి ఆరంభమైయ్యాయి.ఈ కార్యక్రమంలో అయ్యప్ప భక్త మండలి ప్రతినిధులు, నిర్మాణ కమిటీ బాధ్యులు, భక్తులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.ఇటీవల ఆలయం నిర్మాణం కొరకు లాంఛనంగా పనులకు శ్రీకారం చుట్టడం జరిగింది.ఈ క్రమంలోనే సాంప్రదాయ బద్ధంగా,భక్తి శ్రద్ధలతో గర్భగుడి నిర్మాణ పనులను ఆరంభించడం జరిగింది.

## నేడు తాళ్ళగూడెంలో విద్యుత్ అదాలత్

*కామేపల్లి, జూన్ 22 (ప్రభాతవార్త ):*

కామేపల్లి మండలం తాళ్ళగూడెం గ్రామంలో శుక్రవారం ఉదయం 10గంటలకు విద్యుత్ అదాలత్ నిర్వహిస్తున్నట్లు కొత్త లింగాల ట్రాన్స్‌కో ఏఈ ఎన్.శ్రీనివాసులు తెలిపారు.ఈ అదాలత్‌లో విద్యుత్ బిల్లులు హెచ్చు తగ్గులు సరిచేయుట, అధిక బిల్లులు, మీటరు సమస్యలు అదాలత్ ద్వారా పరిష్కరించడం జరుగుతుందన్నారు.విద్యుత్ వినియోగదారులు ఈ అవకాశంను వినియోగించుకొని సమస్యలు పరిష్కరించుకోవాలని కోరారు.

## మట్టిని తరలిస్తున్న ఇటుక బట్టీల యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలి



*కామేపల్లి, జూన్ 22 (ప్రభాతవార్త):*

కామేపల్లి మండల పరిధిలోని గ్రామాల్లో అక్రమంగా నిర్వహిస్తున్న ఇటుక బట్టీలపై, చెరువులు, కుంటలలో నుండి అక్రమంగా అర్ధరాత్రి మట్టిని రవాణా చేస్తున్న ఇటుక బట్టీల యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని జడ్పిటిసి బానోత్ వెంకట ప్రవీణ్‌కుమార్ నాయక్, పింజరమడుగు ఎంపీటీసీ నల్లమోతు లక్ష్మయ్య, పొన్నెకల్లు ఎంపీటీసీ మాలోత్ శంకర్‌నాయక్‌లు డిమాండ్ చేశారు.సత్వరమే అక్రమ మట్టి రవాణాలను ఆపివేయాలని, ఆ ఇటుక బట్టి భూములపై విచారణ జరిపి మట్టి మాఫియాను అరికట్టాలని కోరారు.ఈ మేరకు గురువారం వారు తహశీల్దార్ కోట రవికుమార్‌కు లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేశారు.

## 27న ఎల్లన్న వర్ధంతి సభ

*కామేపల్లి, జూన్ 22 (ప్రభాతవార్త ):*

ఈనెల 27న ఇల్లందులో జరిగే ఎల్లన్న వర్ధంతి సభను జయప్రదం చేయాలని సీపీఐ ఎంఎల్ ప్రజాపంథా సంయుక్త మండలాల సహాయ కార్యదర్శి ఎన్‌వి రాకేష్ కోరారు.సభను జయప్రదం చేయాలని ముద్రించిన గోడపత్రికను కామేపల్లి మండలం హరిచంద్రపురం గ్రామంలో గురువారం ఆవిష్కరించిన అనంతరం ఆయన మాట్లాడారు.ప్రజల హృదయాల్లో చిరస్మరణీయుడిగా నిలిచాడని ఆ యోధుని స్ఫూర్తితో ప్రజా ఉద్యమాన్ని నిర్మించాలని కోరారు.ఈ కార్యక్రమంలో నాయకులు మంగీలాల్, సొమ్మ, వాక్య, రాములు తదితరులు పాల్గొన్నారు.

## నకిలీ విత్తనాలు అమ్మిన వారిపై చర్యలు తీసుకోవాలి

*కురవి, జూన్22, (ప్రభాతవార్త*

నకిలీ విత్తనాలు విక్రయించిన వారిపై చర్యలు తీసుకోవాలని ఎఐకెఎంఎస్ జిల్లా సహాయ కార్యదర్శి ఎస్‌కె బాబున్న, మండల కార్యదర్శి మాలోతు ఆలా లు డిమాండ్ చేశారు. గురువారం తహశీల్దారు నకిలీ విత్తన కంపెనీలను అరికట్టాలని ధర్నా నిర్వహించి తహశీల్దారుకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఎస్సి, ఎస్టి, బిసిలకు ఉచితంగా విత్తనాలు సరఫరా చేయాలన్నారు. రాష్ట్రంలో నకిలీ విత్తన ఎరువుల వలన రైతాంగం తీవ్రంగా నష్టపోతుందన్నారు. కొత్త కొత్త కంపెనీల పేరుతో రైతులను మోసం చేస్తున్నారని, ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం నకిలీ విత్తనాల ఎరువుల కంపెనీల పేర్లను ప్రకటించి రైతులను ఆదుకోవాలన్నారు.

## సామాన్యుని భద్రత సంక్షేమమే లక్ష్యం



*ఖమ్మం (రూరల్), జూన్ 22, (ప్రభాతవార్త ):*

సామాన్యుని భద్రత సంక్షేమమే లక్ష్యంగా 9సంవత్సరాల నరేంద్రమోడీ పాలన సాగిందని బీజేపీ కిసాన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు కొండపల్లి శ్రీధర్‌రెడ్డి అన్నారు. మహాజన సంపర్క్ అభియాన్ లో భాగంగా చిన్నతండాలో ఇంటింటికి బీజేపీ కార్యక్రమంలో మాట్లాడుతూ. 9 సంవత్సరాల నరేంద్రమోడీ పాలనలో దేశం పురోగమిస్తున్నదని, గత కాంగ్రెస్ పాలనలో కుంభకోణాలతో అవినీతితో ప్రజాధనాన్ని లూటీ చేసిన కాంగ్రెస్ కబంధహస్తాల నుండి దేశాన్ని విముక్తం చేసిన మోడీ దేశాన్ని అన్ని రంగాలలో ముందుకు తీసుకెళుతున్నారని జమ్మూ కాశ్మీర్‌లో ఆర్టికల్ 370 అధికరణను తొలగించడం, మైనార్టీ మహిళలకు గుదిబండగా మారిన త్రిబుల్ తలాక్ విధానానికి స్వస్తి పలకడం, రామ మందిర నిర్మాణానికి పునాదులు వేయడంతో పాటు అట్టడుగు వర్గాల సంక్షేమం కొరకు అనేక పథకాలు తీసుకొచ్చినటువంటి ఘనత నరేంద్రమోడీదే అన్నారు. ఆర్థిక, అంటరానితనం ఉండరాదని దేశవ్యాప్తంగా పేద, మధ్య తరగతి ప్రజలతో జన్ధన్ పేరిట జీరో బ్యాలెన్స్ ఎకౌంట్లను ప్రారంభించి డిబిటి డైరెక్టర్ బెనిఫిట్ ట్రాన్స్‌ఫార్మర్ విధానాన్ని మోడీ తీసుకొచ్చారని ఆయన అన్నారు. మహిళల ఆత్మగౌరవం కోసం స్వచ్ఛభారత్ క్రింద మరుగుదొడ్ల నిర్మాణం రైతుల కోసం కిసాన్ సమ్మాన్ నిధి పథకం కింద ప్రతి రైతుకు మూడు దఫాలుగా రూ. 6వేలు ఇవ్వడం, అసంఘటిత కార్మికుల రక్షణ కోసం ఈశ్రం కార్డు ద్వారా జీవన భద్రత కల్పించడం సంవత్సరానికి రూ. 20లకే రూ. 2లక్షలు జీవిత భీమాతో నిరుపేదలకు అండగా నిలిచారన్నారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అనేక సంక్షేమ పథకాలు రాష్ట్రంలో అమలు కాకుండా కేసీఆర్ ప్రభుత్వం సైంధవుడు పాత్ర పోషిస్తూ అడ్డుకుంటున్నదని శ్రీధర్‌రెడ్డి ఆరోపించారు. తెలంగాణలో భారతీయ జనతా పార్టీ అధికారంలోకి రావడం ద్వారా డబుల్ ఇంజన్ సర్కార్ స్ఫూర్తితో మోడీ సంక్షేమ పథకాలను తెలంగాణలో మరింత సమర్థవంతంగా అమలు చేసుకునే అవకాశం ఉంటుందని తెలంగాణలో భారతీయ జనతా పార్టీని ఆదరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఇంటింటి బీజేపీ కార్యక్రమంలో 9సంవత్సరాల పాలనకు సంబంధించిన కరపత్రాలు పంచడంతో పాటు నరేంద్రమోడీ ముఖచిత్రముతో ఉన్న గోడ స్టిక్కర్లను ఇండ్లకు అంటించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి నూకల రామ్మోహన్‌రెడ్డి, శక్తి కేంద్ర మోర్చా ఇన్‌ఛార్జీ బానియా నాయక్, యువమోర్చా నాయకులు లక్ష్మారెడ్డి, మండల బీజేపీ ప్రధాన కార్యదర్శి కొమరాబత్తిన వెంకన్న, చిన్నతండాకు చెందిన బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి ఆర్థికసాయం

*మహబూబాబాద్, జూన్22, (ప్రభాతవార్త*

మండలంలోని అమనగల్ గ్రామం బలరాంతండాలోని కాంగ్రెస్ కార్యకర్త అనారోగ్యంతో మృతిచెందగా కాంగ్రెస్ నియోజకవర్గ నాయకులు డాక్టర్ మురళీనాయక్ పార్థివదేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి ఆర్థికసాయం చేశారు. పార్టీ ఎల్లప్పుడు అండగా ఉంటుందని ఎవరు కూడా అధైర్యపడొద్దని తెలిపారు.

# కాంగ్రెస్ శ్రేణుల ఆధ్వర్యంలో దశాబ్ది దగా నిరసన కార్యక్రమం

### -రావణ వధగా 10 తలల కేసిఆర్ దిష్టిబొమ్మ దహనం



భద్రాచలం, ప్రభాతవార్త : టీపీసీసీ అధ్యక్షులు రేవంత్‌రెడ్డి పిలుపుమేరకు, టీపీసీసీ ఉపాధ్యక్షులు, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పొదెం వీరయ్య ఆదేశాల మేరకు టీపీసీసీ సభ్యులు బుడగం శ్రీనివాస్ ఆధ్వర్యంలో దశాబ్ది ఉత్సవాల పేరుతో బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రజాధనాన్ని దుర్వినియోగం చేస్తూ చేపట్టినటువంటి కార్యక్రమాలకు నిరసనగా దగా దశాబ్ది రావణవధ కార్యక్రమంలో భాగంగా 10 తలల కేసిఆర్ దిష్టిబొమ్మను స్థానిక కొత్తమార్కెట్ సెంటర్ నందు దహనం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా పీసీసీ రాష్ట్ర అధికార ప్రతినిధి, భద్రాచలం నియోజకవర్గ కో.ఆర్డినేటర్ మద్ది శ్రీనివాసరెడ్డి పాల్గొనగా దిష్టిబొమ్మను దహనం అనంతరం కొత్తమార్కెట్ సెంటర్ నుండి కాంగ్రెస్ నాయకులు పెద్ద ఎత్తున నిరసన ర్యాలీగా సబ్ కలెక్టర్ కార్యాలయానికి బయలుదేరి వెళ్ళి తెలంగాణ ప్రభుత్వ వ్యతిరేక విధానాలపై నిరసన తెలుపుతూ ఆర్డీవో రత్నకళ్యాణికి మెమోరాండం అందజేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు బుడగం శ్రీనివాస్, చింతిరేలా రవికుమార్, మద్ది శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ .. మిగులు బడ్జెట్‌తో తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందని, కానీ ఈనాడు కేసిఆర్ రూ.5లక్షల కోట్లు అప్పు చేసి కూడా కనీసం రైతులకు రుణమాఫీ చేయలేకపోయాడని, కేజీ టూ పీజీ నిర్భంద విద్యను ఆటకెక్కించారని, ఫీజు రియంబర్స్మెంట్ జాడలేదని, నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి ఇచ్చే ఆలోచన కేసిఆర్‌కు లేదని, పేదలకు ఇస్తానన్న డబ్బుల్ బెడ్‌రూం ఇళ్ళు ఏళ్ళు గడుస్తున్నా ఇంకా ఇవ్వలేకపోయాడని, తెలంగాణ రాష్ట్రానికి దళితుడే తొలి ముఖ్యమంత్రి అని, దళిత కుటుంబానికి మూడు ఎకరాల భూమి ఇస్తానని దళితులను పచ్చిగా మోసం చేశాడని, పోడు భూములకు పట్టాలు ఇస్తానని మోసం చేసి పోడు చేసుకుంటున్న గిరిజనులను జైలు పాలు చేసిన ఘనత కేసిఆర్‌కే దక్కిందని, ఇంటికో ఉద్యోగం వస్తుందనే ఆశతో తెలంగాణ నిరుద్యోగ యువత ఎంతో ఆశతో ఉద్యమం చేస్తే ఈ రోజు కేసిఆర్ వారిని ఉద్యోగ నోటిఫికేషన్‌లు ఇవ్వకుండా పచ్చిగా మోసం చేశాడని, ముస్లింలకు 12 శాతం రిజర్వేషన్‌లు కల్పిస్తానని కల్లిబొల్లి మాటలు చెబుతూ కాలం గడుపుతున్నాడని, గిరిజనులకు సైతం 12 శాతం రిజర్వేషన్‌లు కల్పిస్తానని మాయమాటలతో మోసం చేసి, దశాబ్ది ఉత్సవాల పేరుతో ప్రజాధనాన్ని దుర్వినియోగం చేయడం పత్ప తెలంగాణ రాష్ట్రంలో ఈ బీఆర్ఎస్ ప్రభుత్వం సాధించింది ఏమీ లేదని, ప్రజలకు ఇచ్చిన మాట తప్పితే నా తలను నరుక్కుంటానన్న కేసిఆర్ .. ఈ రోజు తెలంగాణ ప్రజలను తన మాయమాటలతో అబద్ధపు హామీలతో ఎన్నో రకాలుగా మోసం చేసిందని మండిపడ్డారు. తెలంగాణ ఉద్యమంలో అల్లుడు హరీష్‌కు అగ్గిపెట్ట దొరకలే .. ఇప్పుడు కేసిఆర్‌కు తలనరుక్కునేందుకు కత్తి దొరకట్లేదని వారు ఎద్దేవా చేశారు. ఈ కార్యక్రమంలోఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు చింతిరేలా రవికుమార్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అడబాల వెంకటేశ్వరరావు, బోగాల శ్రీనివాస్‌రెడ్డి, బంధం శ్రీనివాస్‌గౌడ్, దుమ్ముగూడెం మండల కాంగ్రెస్ అధ్యక్షులు లంకా శ్రీనివాసరావు, బైరెడ్డి సీతారామారావు, తోటమళ్ల సంగీతరావు, చర్ల మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఆవుల విజయభాస్కర్‌రెడ్డి, సరెళ్ల వెంకటేష్, యువజన కాంగ్రెస్ డివిజన్ అధ్యక్షులు చింతిరేళ్ళ సుదీర్, యూత్ కాంగ్రెస్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ఎడారి ప్రదీప్, రాసమళ్ల రాము, రిట్ట రాజు, కోడి చంటి, లంక శివ, నాగరాజు, కొత్త నిఖిల్, పులిదిండి సాగర్, కారు మంచి సతీష్, శ్యాం, అల్లాడి పాల్‌రాజ్, తోకల ప్రసాద్, కోట రవికుమార్, అరవింద్, మహిళా కాంగ్రెస్ పట్టణ అధ్యక్షురాలు వసంతాల రాజేశ్వరి, తుమ్మలరాణి, కళ్యాణి, ఒంపోలు దేవకి, మద్దేటి జయమ్మ, దుర్గ, మైనార్టీ సెల్ మహిళా నాయకులు హసీనా, వసీమా, తదితరులు పాల్గొన్నారు.

# అమరుల కుటుంబాలకు అండగా ప్రభుత్వం

### -మణుగూరు అమరుల స్మసరణ దినోత్సవంలో ప్రభుత్వవిప్. పినపాక ఎమ్మెల్యే రేగా కాంతారావు



మణుగూరు, ప్రభాతవార్త, జూన్ 22ః అమరుల ఆకాంక్షలను ముఖ్యమంత్రి కేసీఆర్ నెరవేరుస్తున్నారని, అమరుల కుటుంబాలకు అండగా రాష్ట్ర ప్రభుత్వ ఉంటుందని ప్రభుత్వ విప్, పినపాక ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు అన్నారు. ఆయన గురువారం మణుగూరు మండలం పీవీకాలనీ క్రాస్ రోడ్డు హనుమాన్ టెంపుల్ వద్ద నిర్వహించిన తెలంగాణ రాష్ట్ర అవతర దశాబ్ధి ఉత్సవాల్లో భాగంగా అమరుల సంస్మరణ దినోత్సవం కార్యక్రమంలో పాల్గొని తెలంగాణ మరువీరుల స్థూపం వద్ద నివాళిలలు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఆత్మత్యాగలతో సాధించుకున్న తెలంగాణ స్వరాష్ట్రంలో పాలన పగ్గాలు అందుకున్న ఉద్యమనేత సీఎం కేసీఆర్ అమరవీరుల కుటుంబాలకు అడుగడుగునా అండగా నిలుస్తున్నారని అన్నారు. ముఖ్యంగా కాళేశ్వరం వంటి ప్రాజెక్టు నిర్మించి పంటలకు సాంగునీరు అందిస్తున్నారని, రాష్ట్రం వచ్చిన కొద్ది నెలల్లోనే విద్యుత్ సమస్యలకు పరిష్కారం చూపించారని అన్నారు. తొలుత ఆయన కొమరం భీం, చాకలి ఐలమ్మ విగ్రహాలకు పూలమాలవేసి నివాళిలు ఆర్పించారు. ఈ కార్యక్రమంలో మణుగూరు జడ్పీటీసీ పోశం నర్సింహారావు, ఎంపీడీవో చంద్రమౌళి, ఎంపీవో వెంకటేశ్వర్లు, టీబీజీకేఎస్ బ్రాంచి ఉపాధ్యక్షులు వి. ప్రభాకర్‌రావు, మండల, పట్టణ బీఆర్ఎస్ నాయకులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

వార్త
విలేకరులు కావలెను
ప్రముఖ తెలుగు జాతీయ దిన పత్రిక వార్త లో పనిచేయుటకు ఈ కింది సెంటర్‌లో అనుభవం కలిగిన విలేకరులు కావలెను.
అనుభవం కలిగిన వారికి మొదటి ప్రాధాన్యత
ఖమ్మం జిల్లా :
కొణిజర్ల, ఇల్లందు టౌన్
కూసుమంచి, ఏన్కూర్
సంప్రదించాల్సిన చిరునామా
జె.వెంకటరత్నం
రీజినల్ మేనేజర్
సెల్ : 8008003364

# సాగులో ఉన్న రైతులందరికి పోడు పట్టాలు పంపిణీ చేయాలి

### -ఇండ్ల నిర్మాణానికి రూ.5లక్షలు ఇవ్వాలి

### - సీపీయం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పోతినేని సుదర్శన్




భద్రాచలంటౌన్, ప్రభాతవార్త : సాగులో ఉన్న పోడు రైతులందరికి ఇండ్ల పట్టాలు పంపిణీ చేయాలని సీపీయం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని సుదర్శన్ అన్నారు. సీపీయం భద్రాచలం భద్రాచలం నియోజకవర్గ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. సాగులో ఉన్న రైతులందరికి హక్కు పత్రాలు ఇవ్వకుండా ప్రభుత్వం ఆటంకాలు కల్పిస్తుందని విమర్శించారు. అనేక గ్రామాల్లో సర్వేలు సక్రమంగా చేయలదేని, సర్వేలు చేసిన చోట కూడా అందరికి హక్కు పత్రాలు మంజూరు చేయలేదని అర్హుల జాబితాను రూపొందించడంలో గ్రామసభలను ప్రభుత్వం అధికారులు విస్మరించారని సీపీయం విమర్శించింది. ఇప్పటికైనా ప్రభుత్వం గ్రామసభలను ఏర్పాటు చేసి హక్కుల దారులను గుర్తించాలని సాగులో ఉన్న ప్రతి రైతుకు హక్కు పత్రాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. లేనియెడల సీపీయం ఆధ్వర్యంలో పోడు భూములకు హక్కు పత్రాలు కోసం పోరాడుతామని అన్నారు. రాఊష ప్రభుత్వం ఇంటి స్థలాలు కలిగిన పేదలు ఇల్లు నిర్మించుకోవడం కోసం ప్రవేశపెట్టిన పథకానికి ఒక్కో ఇంటికి రూ.5లక్షలు చొప్పున ఇవ్వాలని డిమాండ్ చేశారు. లబ్ధిదారుల ఎంపికలు అధికార పార్టీ మంత్రులు, ఎమ్మెల్యేలు, ఇతర ప్రజాప్రతినిధులు జోక్యాన్ని నివారించాలని గ్రామసభలను నిర్వహించి గ్రామసభల ద్వారానే లబ్ధిదారుల ఎంపిక చేపట్టాలని డిమాండ్ చేశారు. రాజకీయ జోక్యం వల్ల అర్హులైన పేదలకు అన్యాయం జరుగుతుందని, లబ్ధిదారుల ఎంపిక ప్రభుత్వం విడుదల చేసిన నిబంధనలో జిల్లా ఇంచార్జ మంత్రులు యొక్క ప్రమేయాన్ని చేర్చారని ఇంచార్జ్ మంత్రులు ఎమ్మెల్యేల యొక్క ప్రభావాన్ని లబ్ధిదారుల ఎంపికలో నుండి తొలగించాలని సీపీయం డిమాండ్ చేశారు. ఇంటి స్థలం లేని పేదలకు ఇంటి స్థలాన్ని చూపించి ఇంటి నిర్మాణం కోసం రాష్ట్ర ప్రభుత్వం రూ.5లక్షలు ఇవ్వాలని, అలాగే కేంద్ర ప్రభుత్వం రూ.10లక్షలు ఇవ్వాలని, మొత్తం రూ.15లక్షలు కేంద్ర, రాఊష ప్రభుత్వాల భాగస్వామ్యంతోటి పేదల ఇండ్లు నిర్మాణానికి కేటాయించాలని డిమాండ్ చేశారు. భద్రాచలంలో గోదావరి వరదల యొక్క తీవ్రత ప్రమాదాన్ని దృష్టిలో ఉంచుకుని ఇప్పటి నుండే నియోజకవర్గ వ్యాప్తంగా వరదల సమయంలో తీసుకోవాల్సిన సహాయ చర్యలు గురించి ముందు జాగ్రత్తగా ప్రభుత్వ వ్యహరించాలని, గత వరదల సమయంలో ఇచ్చిన హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేశారు. నియోజకవర్గం యొక్క అభివృద్ధి పట్ల టీఆర్ఎస్ ప్రభుత్వం వివక్ష చూపుతోందని, ఈ వివక్షతకు వ్యతిరేకంగా భద్రాచలం నియోజకవర్గ వ్యాప్తంగా ప్రజాసంఘాలను కలుపుకుని సీపీయం దశల వారీగా పోరాడుతుందని పేర్కొన్నారు. నియోజకవర్గంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై గ్రామ స్థాయి నుండి పోరాటాలు రూపొందించాలని సీపీయం నిర్ణయించింది. సీపీయం భద్రాచలం నియోజకవర్గ కో.కన్వీనర్ కారం పుల్లయ్య అధ్యక్షతన జరిగిన సమావేశంలో పార్టీ సీనియర్ నాయకులు మాజీ పార్లమెంట్ సభ్యులు మీడియం బాబురావు, వ్యవసాయ కార్మిక సంఘం అఖిల భారత కార్యదర్శి బీ.వెంకట్, సీపీయం రాష్ట్ర కమిటీ సభ్యులు బండారు రవికుమార్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో పార్టీ నియోజకవర్గ కన్వీనర్ రాఊష కమిటీ సభ్యులు మచ్చా వెంకటేశ్వర్లు సూడి కృష్ణారెడ్డి, ఇజల్లా కార్యదర్శి అన్నవరపు కనకయ్య, సిఐటీయూ రాష్ట్ర నాయకులు బీ.మధు, పార్టీ జిల్లా నాయకులు యలమంచి రవికుమార్, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బ్రహ్మాచారి, ఎం.బీ.నర్సా రెడ్డి, ములుగు జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు దబ్బకట్ల లక్ష్మయ్య, దావూద్, పార్టీ సోషల్ మీడియా నాయకులు పిట్టల రవి, పార్టీ జిల్లా కమిటీ సభ్యులు మర్లపాటి రేణుక, యలమంచి వంశీ, గడ్డం స్వామి, మరణం చంద్రయ్య, శ్రీనివాస్, పార్టీ మండల కార్యదర్శి కారం నరేష్, కొప్పుల రఘుపతి, కుమ్మరి శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

